ఈ పేపర్ కోసం
www.visionandhra.in
చూడండి

# విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
VISION ANDHRA TELUGU DAILY

అక్రిడేషన్ లు కలవు
విజన్ ఆంధ్ర
తెలుగు దినపత్రిక
తెలుగుదిన పత్రికలో రిపోర్టర్లు కావలెను
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించవలసిన ఫోన్ నంబర్స్ :
9440897445, 8074636674

మంగళవారం 4-8 -2026 | సంపుటి: 28 సంచిక: 118
Tuesday 4 August 2026 | Vol.No 28 Issue No .118
హైదరాబాద్ | Hyderabad
పేజీలు: 12+12
వెల: రూ.1.00
PUBLISHED FROM: HYDERABAD,NALGONDA, VIJAYAWADA
www.visionandhra.in

## లాల్ దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

### జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
### మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్3: లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో మిగతా2లో..

## ఈయేడు కుంభవృష్టి వర్షాలు తప్పవు

### - వర్షాలతో ప్రాణనష్టం కూడా ఎక్కువే
### - రంగం భవిష్యవాణిలో మాతంగి వెల్లడి

హైదరాబాద్,ఆగస్ట్3 : సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి(రంగం) వినిపించారు. మీరెవరూ నేను చెప్పింది ఏదీ ఆచరించడం లేదంటూ మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు నేను సంతోషంగా రాలేదు.. క్రోధంతో వచ్చానని అన్నారు. మీ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. నా విగ్రహం ప్రతిష్ట చేస్తానని మాట ఇచ్చి జరిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆపద వచ్చినా.. ప్రమాదం వచ్చినా కాపాడుతున్నానని మాతంగి స్వర్ణలత తెలిపారు. కానీ మీరు చేసే చర్యలే నాకు ఆగ్రహం తెప్పిస్తుందని అన్నారు. మిగతా2లో..



## రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు

### నిమ్స్ వైద్య బృందానికి సిఎం రేవంత్ రెడ్డి అభినందనలు



మిగతా2లో..

హైదరాబాద్,ఆగస్ట్3: నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రొబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై

## మరింత పటిష్టంగా మీ సేవ కేంద్రాలు

### అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించాలి
### ప్రపంచ బ్యాంక్ ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్‌తో సిఎస్ భేటీ



హైదరాబాద్,ఆగస్ట్3 : రాష్ట్రంలో మీ సేవ కేంద్రాలను మరింత పటిష్టపరిచి ప్రజలకు అత్యుత్తమ డిజిటల్ సేవలు అందించేందుకు సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ప్రపంచ బ్యాంక్ గ్రూప్‌కు చెందిన డిజిటల్ ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ నేతృత్వంలోని ప్రతినిధుల బృందంతో ప్రధాన కార్యదర్శి సమావేశమయ్యారు. సమావేశంలో డిజిటల్ ఇండియా వికసిత్ భారత్?2047 లక్ష్యాల సాధనలో భాగంగా రాష్ట్రంలో మీ సేవ కేంద్రాల ఆధునీకరణ, భారత్ ఫ్యూచర్ సిటీలో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు కోసం మౌలిక సదుపాయాల కల్పన, కృత్రిమ మేధస్సు, సైబర్ భద్రత, డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, యువతకు ఐటీ ఆధారిత ఉపాధి అవకాశాల విస్తరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్ రంగంలో అమలు చేస్తున్న సంస్కరణలను ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు అభినందించారు. రాష్ట్రంలో డిజిటల్ సామర్థ్యాల పెంపు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాల వినియోగం, ప్రజా సేవల నాణ్యత మెరుగుదల, డేటా గవర్నెన్స్ వంటి మిగతా2లో..

## నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

- వైద్యరంగం బలోపేతం చేసే విధంగా చర్యలు
- అధికారులతో సమీక్షించిన మంత్రి దామోదర రాజనర్సింహ



హైదరాబాద్,ఆగస్ట్3 : నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఆస్పత్రుల మౌలిక వసతుల అభివృద్ధి, కొత్త భవనాల నిర్మాణం, వైద్య పరికరాల అందుబాటు, అవసరమైన సిబ్బంది నియామకం, పెండింగ్ అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన, అందుబాటులో ఉండే వైద్య సేవలు అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నిజామాబాద్ ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిజామాబాద్ జిల్లాలో ఆరోగ్య సేవల పనితీరుపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సచివాలయంలో మిగతా2లో..

## సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత
- రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి
- పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం
- సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో పక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల ప్రక్రియ పూర్తి
- గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి
- తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్ రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి



మిగతా2లో..

హైదరాబాద్,ఆగస్ట్3 : రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే పక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల పక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి

## మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల కేసు

### బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట
### ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన ఢిల్లీ కోర్టు




న్యూఢిల్లీ,ఆగస్ట్3 : మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్‌ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట దక్కింది. ఈ కేసులో ఆయనను నిర్దోషిగా ప్రకటిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి అశ్విని పన్వార్ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో మరో నిందితుడైన డబ్ల్యూఎఫ్‌ఐ మాజీ సహాయ మిగతా2లో..

## డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

### డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష
### అధికారులకు దిశానిర్దేశం చేసిన సిఎం చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్3 : అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీజీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఇకపోతే కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై మిగతా2లో..

## కర్నాటక కాంగ్రెస్‌లో విస్తరణ చిచ్చు




- -20 మంది కొత్త మంత్రుల ప్రమాణం
- -చోటు దక్కని పలువురు ఎమ్మెల్యేల ఆగ్రహం
- -అసమ్మతి నేతల ఆందోళనలు..ధర్నాలు
- - ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ రాజీనామా

బెంగళూరు,ఆగస్టు 3ద:కర్ణాటక ముఖ్యమంత్రి డీ.కే. శివకుమార్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణ రాష్ట్ర కాంగ్రెస్‌లో చిచ్చు రేపింది. ఆగ్రహావేశాలు, ఆనందోత్సాహాలను చవిచూడాల్సి వచ్చింది. కొందరిలో విపరీతమైన ఆనందోత్సాహానికి, మరికొందరిలో తీవ్ర ఆగ్రహావేశాలకు కారణమైంది. ఏకంగా 20 మంది కొత్త మంత్రుల ప్రమాణస్వీకారంతో ఒకవైపు పండుగ వాతావరణం సంతరించుకోగా, మరోవైపు తీవ్ర అసమ్మతి, ధర్నాలు, ఆందోళనలకు దారి తీసింది. కేబినెట్‌లో చోటు దక్కకపోవడంతో అసమ్మతి నేతలు బహిరంగంగానే తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మంత్రి పదవి దక్కకపోవడంపై తీవ్ర మనస్థాపానికి గురైన ఎమ్మెల్యే యశ్వంతరాయ గౌడ పాటిల్ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. 'పార్టీ నాయకత్వం నన్ను తీవ్రంగా గాయపరిచింది. అందుకే ఈ నిర్ణయం తీసుకున్నాను' అని ఆయన పేర్కొన్నారు. అలాగే బేలూరు ఎమ్మెల్యే గోపాలకృష్ణ కూడా రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు, మైసూర్ నాయకుడు తన్వీర్ సేట్‌కు మంత్రివర్గంలో చోటు నిరాకరించడంతో, ఆయన మద్దతుదారుడొకరు మైసూరులో విషం తాగి ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డారు. అతన్ని ప్రస్తుతం ఆసుపత్రికి తరలించగా, తన్వీర్ సేట్ నేరుగా మిగతా2లో..

## సింగరేణికి డీప్‌సైడ్ కోల్ బ్యాక్ దక్కడం సంతోషకరం

### కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి



న్యూఢిల్లీ,ఆగస్ట్3 : డిప్‌సైడ్ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కడం సంతోషకరమని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా సింగరేణి కార్మికులకు, కార్మికుల కుటుంబ సభ్యులకు, కార్మిక సంఘాల ప్రతినిధులకు, సింగరేణి అధికారులకు. తెలంగాణ ప్రజలకు అభినందనలు తెలిపారు. ఈ మేరకు కిషన్‌రెడ్డి ఓ ప్రకటన మిగతా2లో..

## సహజీవనం కూడా చట్టబద్ధమైన జీవితమే

### భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే చట్టప్రకారం శిక్ష
### సుప్రీం ధర్మాసనం సంచలన తీర్పు



న్యూఢిల్లీ,ఆగస్ట్3 : సహజీవనం అంశంపై భారత అత్యున్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. సహజీవనంలో భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్ 498-ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు మిగతా2లో..

# ఈయేడు కుంభవృష్టి వర్షాలు తప్పవు

వావివరసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని.. అలాంటి వారిని వదిలిపెట్టనని అన్నారు. వారిని పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ఈ ఏడాది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాతంగి భవిష్యవాణిలో చెప్పారు. ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ప్రాణనష్టం భారీగా జరుగుతుందని అన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొంతమంది కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని మాతంగి స్వర్ణలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని తెలిపారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా రంగం భవిష్యవాణిని మాతంగి స్వర్ణలత వినిపించారు. తాను సంతోషంగా లేనని.. క్రోధంతో వచ్చానని భవిష్యవాణిలో చెప్పారు. ఈ ఏడాది కుంభవృష్టి ఉంది. వర్షాల్లో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. రంగం భవిష్యవాణితో ఈ బోనాల జాతర ముగియనుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రంగం అనంతరం అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు.

# మరింత పటిష్టంగా మీ సేవ కేంద్రాలు

రంగాల్లో ప్రపంచ బ్యాంక్ అందించగల సాంకేతిక సహకారం, జ్ఞాన భాగస్వామ్యం, అంతర్జాతీయ ఉత్తమ విధానాలపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. దేశంలో డిజిటల్ రంగంలో పెట్టుబడులకు హర్యానా, తెలంగాణ రాష్ట్రాలు అనుకూలంగా ఉన్నాయని పేర్కొన్న ప్రపంచ బ్యాంక్ ప్రతినిధులు, సుమారు రూ. 2,000 కోట్ల పెట్టుబడుల కోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. అనంతరం టి-÷బైర్ ప్రాజెక్టు పురోగతిపై ప్రధాన కార్యదర్శి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బ్రాడ్‌బ్యాండ్ కనెక్టివిటీ విస్తరణ, మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవల విస్తరణ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. టి-ఫైబర్ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు నాణ్యమైన డిజిటల్ సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ప్రాజెక్టు అమలులో ఎదురయ్యే సమస్యలను వెంటనే పరిష్కరించి, పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దూరిశెట్టి, ప్రపంచ బ్యాంక్ డిజిటల్?ఆసియా పసిఫిక్ ప్రాంతీయ డైరెక్టర్ మహేష్ ఉత్తమ్‌చందానీ, టి-ఫైబర్ ఎం.డి., సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ. 4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు. రాష్ట్ర పన్నుల వాటాను కేందప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతున్నాయని ఉద్ఘాటించారు. కేందప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రస్తావించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీలించి, సాంకేతిక, విధానపరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై సుదూర ప్రభావం చూపగల ఈ తీర్పు వెలువడటం వెనుక తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించేందుకు నిరంతరంగా సాగించిన న్యాయపోరాటం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ తీర్పులోని న్యాయసూత్రాలను లోతుగా అధ్యయనం చేసి, రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు అవి ఏ విధంగా వర్తిస్తాయో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్?ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ÷-రతి ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అసలు పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధనలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు?ఇలా ప్రతి అంశాన్ని ఒకే సమగ్ర దస్త్రంలో పొందుపరచాలని ఆదేశించారు. పర్యావరణ అనుమతుల సాధనకు మంత్రి దశలవారీ కార్యాచరణను నిర్దేశించారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, అందుబాటులో ఉన్న పత్రాలు, రికార్డులన్నింటినీ ఏడు రోజుల్లో సమీకరించాలని ఆదేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన దస్త్రాలను 30 రోజుల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా ప్రక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. చట్టబద్ధ విధానాలు, సంబంధిత సంస్థల పరిశీలనకు లోబడి సాధ్యమైన ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల్లో పర్యావరణ అనుమతులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి నెలా ఉన్నతస్థాయిలో సమీక్ష నిర్వహిస్తామని తెలిపారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని స్పష్టం చేశారు. ర్యావరణ ప్రభావ అధ్యయనాలు, పునరావాస?పునర్నిర్మాణ ప్రణాళికలు, అటవీ అనుమతుల దస్త్రాలు, భూసేకరణ రికార్డులు, న్యాయస్థానాల్లో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ల తయారీలో ఏ చిన్న లోపం ఉన్నా మొత్తం అనుమతుల ప్రక్రియ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి పత్రం సాంకేతికంగా, న్యాయపరంగా లోపరహితంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూములు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం?ఈ మూడింటి మధ్య సమతుల్యత ఉండేలా ప్రాజెక్టుల కార్యాచరణ కొనసాగాలని సూచించారు. గౌరవెల్లి ప్రాజెక్టును ప్రత్యేకంగా సమీక్షించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో నిర్వహణకు సిద్ధంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. పంపులను వినియోగంలోకి తీసుకొచ్చే సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే తనిఖీలు, పరీక్షలు, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను?ఎస్‌ఓపీలను?కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువ వ్యవస్థలను ఇంజినీరింగ్ బృందాలు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి స్వేచ్ఛాయుత ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాలను గుర్తించి, అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కాలువ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కోత అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్‌లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన ప్రాధాన్యం అత్యంత కీలకమైన అవరోధాలను తొలగించి, సాధ్యమైనంత త్వరగా నీటిని తరలించగల సామర్థ్యంతో ప్రధాన కాలువల వ్యవస్థను సిద్ధం చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అనుమతి లేదా న్యాయపరమైన ఆమోదం లభించిన వెంటనే పనులను పునఃప్రారంభించేందుకు వీలుగా చేపట్టాల్సిన ప్యాకేజీలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రణాళికలు, అంచనాలు, టెండర్ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అనుమతులు వచ్చిన తర్వాత మళ్లీ సన్నాహాల పేరుతో సమయం వృథా కాకూడదని స్పష్టం చేశారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల విషయంలోనూ ఇదే స్థాయి అత్యవసరతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారుల బృందం ఉండాలని, ఆ బృందం పత్రాల తయారీ, కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం, దరఖాస్తుల పురోగతి, పెండింగ్ న్యాయ వ్యవహారాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు కేసుల విషయంలో రాష్ట్ర న్యాయ సలహాదారులు, అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో శాఖాధికారులు సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి పర్యావరణ కేసును విడివిడిగా సమీక్షించి, నిబంధనల అమలు నివేదికలు, సాంకేతిక రికార్డులు, పర్యావరణ అధ్యయనాలు, కౌంటర్ అఫిడవిట్లను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. న్యాయస్థానంలో కేసు విచారణకు వచ్చిన తర్వాత హడావుడిగా సమాచారం సేకరించే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం రాష్ట్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న న్యాయవాది శ్రవణ్‌కుమార్ ఈ సందర్భంగా వివిధ కేసుల ప్రస్తుత స్థితి, సుప్రీంకోర్టు తాజా తీర్పు వల్ల ఏర్పడనున్న న్యాయపరమైన పరిణామాలను సమావేశానికి వివరించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలు, అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టులవారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయబృందం, శాఖాధికారులను ఆదేశించారు.

# రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందు బాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్‌లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవటం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే మున్సిపల్ ఎన్నికల్లో వారిని కో-ఆప్షన్ సభ్యులుగా తీసుకునే దిశగా కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. అమ్మవారికి సేవ చేసే వారికి మూడు శాఖల సమన్వయంతో లాల్‌దర్వాజా బోనాల సందర్భంగా మరింత మెరుగైన ఏర్పాట్లు చేస్తామని, జోగినిలకు అధికారిక గుర్తింపు కల్పించే అంశంపై సంబంధిత మంత్రితో చర్చించి తుది నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

# మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల కేసు

కార్యదర్శి వినోద్ తోమర్ ను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటిం చింది. సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల్లో వ్యత్యాసం కారణంగా కోర్టు ఈ కేసును కొట్టేసింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదుల ఆధారంగా బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం 2023 జూన్ 15న మహిళల గౌరవానికి భంగం కలిగించడం, లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడినట్లు పలు సెక్షన్ల కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. 2024 మే 10న ట్రయల్ కోర్టు ఐదుగురు మహిళా రెజ్లర్లకు సంబంధించిన ఆరోపణలపై బ్రిజ్‌భూషణ్‌పై అభియోగాలు నమోదు చేసింది. ఇద్దరు రెజ్లర్లను బెదిరించిన ఆరోపణలపైనా విచారణ కొనసాగింది. అలాగే ఒక మైనర్ రెజ్లర్ కూడా ఆరోపణలు చేసినప్పటికీ, అనంతరం ఆమె ఫిర్యాదును ఉపసంహరించుకోవడంతో పోక్సో చట్టం కింద నమోదైన కేసును పోలీసులు రద్దు చేశారు. తాజా తీర్పుతో బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్, వినోద్ తోమర్ ఇద్దరూ ఈ కేసులో నిర్దోషులుగా విడుదలయ్యారు. సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల్లో వ్యత్యాసం కారణంగా కోర్టు ఈ కేసును కొట్టివేసింది. 2016-2019 మధ్యకాలంలో తాము లైంగిక వేధింపులు ఎదుర్కొన్నామంటూ 2023లో మహిళా రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేపట్టడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నాటి సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ , ఇతర సభ్యులపై వారు ఈ ఆరోపణలు చేశారు. ఈ నిరసనల్లో స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా తదితరులు పాల్గొన్నారు. కేంద్రం జోక్యంతో వారు మధ్యలో నిరసనలు విరమించారు. అయితే తగిన చర్యలు తీసుకోవట్లేదని ఆరోపిస్తూ ఆరుగురు రెజ్లర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. మరోసారి నిరసనలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా పార్లమెంట్ కొత్త భవనంవైపు మార్చ్ చేపట్టగా.. వారిని పోలీసులు అడ్డుకోవడం, వారిని ఈడ్చుకెళ్లిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కూడా తీవ్రంగా స్పందించింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదు ఆధారంగా బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదైంది. పోలీసులు అభియోగాలు దాఖలు చేశారు. ఆ ఆరుగురిలో వినేశ్ ఫొగాట్ కూడా ఉన్నారు. ఆ విషయాన్ని మూడు నెలల క్రితం ఆమె వెల్లడించారు. లైంగిక వేధింపుల బాధితుల గుర్తింపును పరిరక్షించేలా సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంతకాలం తన గుర్తింపును బయటపెట్టలేదని వెల్లడించారు. అంతకుముందు మైనర్ రెజ్లర్ ఒకరు తాను చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవడంతో పోక్సో కేసులో సింగ్ ఇప్పటికే నిర్దోషిగా తేలారు. ఇక నేటి తీర్పుతో ఆయనపై క్రిమినల్ విచారణ ముగిసినట్లయింది.

# సహజీవనం కూడా చట్టబద్ధమైన జీవితమే

చేయవచ్చని స్పష్టం చేసింది. పెళ్లి కాలేదనే కారణంతో భర్త స్థానంలో ఉన్న వ్యక్తి వేధింపుల ఆరోపణల నుంచి తప్పించుకోలేరని పేర్కొంది. వివాహం జరగలేదన్న కారణాన్ని చూపి బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా భర్త అనే పదానికి ధర్మాసనం విస్తృత వివరణను ఇచ్చింది. సహజీవన చేస్తున్న వ్యక్తిని భర్తతో సమానంగా పరిగణించవచ్చని తెలిపింది. ఇలాంటి వ్యక్తులు భాగస్వామిని వేధించి తప్పించుకోలేరని ధర్మాసనం పేర్కొంది. అయితే, అన్ని రకాల సహజీవనాలకు ఈ తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేస్తూ హింసకు పాల్పడిన వారికే సెక్షన్ 498-ఏ వర్తిస్తుందని వెల్లడించింది. అలాగే, ప్రాథమిక విచారణ నిర్వహించకుండా తక్షణ అరెస్టులు చేయవద్దని పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సెక్షన్ 498-ఏ ఉద్దేశాన్ని ధర్మాసనం వివరించింది

# నిజామబాద్ జిల్లాలో ఆస్పత్రుల అభివృద్ధి

సమగ్ర సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో పాటు జిల్లా ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జిల్లా ప్రభుత్వ మెడికల్ కాలేజీ, జనరల్ ఆస్పత్రి పనితీరు, రోగులకు అందుతున్న వైద్య సేవలు సహా సిబ్బంది అందుబాటు, అత్యవసర సేవల నిర్వహణ వంటి అంశాలపై మంత్రి విస్తృతంగా చర్చించారు. అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (పీహెచ్‌సీలు), కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు(సీహెచ్‌సీలు), సబ్ సెంటర్ల ద్వారా ప్రజలకు అందుతున్న సేవల నాణ్యత, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవల విస్తరణపై అధికారులను ప్రశ్నించి అవసరమైన సూచనలు చేశారు. ఆరోగ్య సేవల్లో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా అధికారులు కృషి చేయాలని ఆయన స్పష్టం చేశారు.

# సింగరేణికి డీప్‌సైడ్ కోల్ బ్యాక్ దక్కదడం సంతోషకరం

విడుదల చేశారు. ఇటీవల.. ఒడిశాలోని నైని కోల్ బ్లాక్, తాడిచర్ల -2 బ్లాక్ సింగరేణి సిగలో చేరిన సందర్భంలో.. ఖఐక్షఅ-2 డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే దక్కేలా చొరవ తీసుకోవాలని కార్మికులు, యూనియన్ లీడర్ల నుంచి డిమాండ్లు వచ్చాయని ప్రస్తావించారు. ఖఐక్షఅ-2 డిప్‌సైడ్ బ్లాక్ సింగరేణికి వచ్చే విధంగా అన్నిరకాలుగా బాధ్యత వహించానని తెలిపారు. తాను కేంద్ర మంత్రిగానే కాకుండా తెలంగాణ బిడ్డగా.. సింగరేణి శ్రేయస్సు, అభివృద్ధి, సింగరేణి కార్మికులను ప్రేమించే వ్యక్తిగా ప్రత్యేక కృషి చేశానని చెప్పుకొచ్చారు. తన సహకారం ఫలితంగా సింగరేణి విజయం సాధించడం చాలా సంతోషకరమైన విషయమని కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో సోమవారం వేలం ప్రక్రియ పూర్తయిపోయిందని వెల్లడించారు. ఈ విధానంలో సింగరేణి సంస్థకు మణుగూరు ఖఐక్షఅ-2 డిప్‌సైడ్ బ్లాక్‌ను కేటాయిస్తున్నట్లు తెలిపారు. దక్షిణ భారతదేశంలో ఉన్న ఏకైక బొగ్గు ఉత్పత్తి సంస్థ అయిన సింగరేణి సంస్థ.. ఈ డిప్ సైడ్ బ్లాక్ వల్ల సుమారు 180 మిలియన్ టన్నుల బొగ్గు రిజర్వ్ ఉన్నాయని వెల్లడించారు. ఈ సంవత్సరానికి 6 మిలియన్ టన్నుల చొప్పున 25 ఏళ్లపాటు ఈ మైన్ నడుస్తుందని స్పష్టం చేశారు. దాదాపు 2వేల మందికి ఉద్యోగాలు వస్తాయని కిషన్‌రెడ్డి వెల్లడించారు. ఇక్కడ దొరికే ఉ-8 బొగ్గు కారణంగా.. మొత్తం రూ. 43వేల కోట్లకు పైగా రెవెన్యూ జనరేట్ అవుతుందని చెప్పుకొచ్చారు. అలాగే, రాష్ట్ర ప్రభుత్వానికి రూ. 10,500 కోట్లకు మించి ఆదాయం కూడా వస్తుందని వివరించారు. తెలంగాణ ఇంధన భద్రతకు భరోసా దక్కడంతోపాటుగా.. సింగరేణి భవిష్యత్తు అభివృద్ధికి అవసరమైన వనరులు లభిస్తాయని వెల్లడించారు. ప్రభుత్వానికి, సింగరేణికి, విద్యుత్ రంగానికి, ఉద్యోగులకు మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వానికి దాదాపుగా రూ. 48వేల కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుందని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు.

# కర్నాటక కాంగ్రెస్‌లో విస్తరణ చిచ్చు

వెల్లి పరామర్శించారు. ధార్వాడ్‌లో ప్రసాద్ అబ్బయ్య మద్దతుదారులు రహదారిపై టైర్లు కాల్చి, ప్రభుత్వ బస్సుపై రాళ్ళు రువ్వి ఆందోళన చేపట్టారు. అసమ్మతి నేతల రహస్య భేటీ: హెచ్‌కే పాటిల్, దినేష్ గుండూరావుతో సహా పదవులు దక్కని సీనియర్ నాయకులు బెంగళూరులోని పీ.వీ. జయచంద్ర నివాసంలో అత్యవసర రహస్య సమావేశం ఏర్పాటు చేసి తదుపరి కార్యాచరణపై చర్చిస్తున్నారు. మంత్రి మునియప్ప అసంతృప్తి: మరోవైపు సీనియర్ నేత, కేబినెట్ మంత్రి కె.హెచ్. మునియప్ప కూడా తన శాఖ కేటాయింపుపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, శాఖను మార్చాలని కోరుతున్నట్లు సమాచారం. ప్రమాణస్వీకారానికి కొన్ని గంటల ముందు కేబినెట్ జాబితాలో నాటకీయ మార్పులు చోటుచేసుకున్నాయి. తొలుత ప్రకటించిన ముసాయిదా నుంచి మంకాల్ వైద్య, గాయత్రి చంద్రశేఖర్‌లను తొలగించి, ఆఖరి నిమిషంలో సీనియర్ నేత ఎస్.ఎస్. మల్లికార్జున్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించారు. కర్ణాటక కాంగ్రెస్ విస్తరణపై బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయా తీవ్ర విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ చెబుతున్న సామాజిక న్యాయం, మహిళా సాధికారత మాటలకే పరిమితమని ఎద్దేవా చేశారు. కేబినెట్‌లో ఏకైక మహిళకే చోటు ఇవ్వడం, బ్రాహ్మణ సామాజిక వర్గానికి ప్రాతినిధ్యం లేకపోవడం, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న బి. నాగేంద్ర, జమీర్ అహ్మద్ ఖాన్‌లను తిరిగి కేబినెట్‌లోకి తీసుకోవడం కాంగ్రెస్ డొల్లతనాన్ని బయటపెడుతోందని ఆరోపించారు.

# అపూర్వ సమ్మేళనాన్ని జయప్రదం చేయుటకు ఇన్చార్జిల నియామకం

## తొలుత ఉమ్మడి పది జిల్లాల ఇన్చార్జిల్లా నియామకం: డాక్టర్ పిడమర్తి రవి





సెప్టెంబర్ 16న రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయుట కొరకు ఈరోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో తెలంగాణ ఉద్యమకారుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పది ఉమ్మడి జిల్లాలకి ఇన్చార్జిలను నియమించిన ఉద్యమకారుల సంఘం వ్యవస్థాపకులు డాక్టర్ విడమర్తి రవి. జిల్లా ఇన్చార్జులు ఆ జిల్లాలలో సన్నహాక సభలు సమావేశాలు నిర్వహించి సెప్టెంబర్ 16న ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో చేపట్టిన రెండు తరాల ఉద్యమకారుల అపూర్వ సమ్మేళనాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. వరంగల్ జిల్లా ఇంచార్జ్ డాక్టర్ మద్దెల సంతోష్ ముదిరాజ్ ,ఖమ్మం-గడ్డం శ్రీరామ్ ,కరీంనగర్-డాక్టర్ కావేటి సతీష్ యాదవ్ ,మెదక్-అల్లుడు జగన్ ముదిరాజ్ ,రంగారెడ్డి-సంజయ్ గౌడ్ ,హైదరాబాద్- ముప్పూరి కుమార్ ,నిజామాబాద్-ఎండల ప్రదీప్ ,మహబూబ్నగర్-ఎండి రహీం ,ఆదిలాబాద్-ఇండోల్ రాథోడ్ ,నల్లగొండ-నరేందర్ గౌడ్ ,నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గద్దల అంజిబాబు, ఉద్యమకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ చందర్ నాయక్, ఉద్యమకారులు కందుల శ్రీను, డాక్టర్ అందే కృష్ణ, దర్శనం జాన్, దుదపాక సురేష్, బొరెల్లి సురేష్, జోగు గణేష్, నక్క మహేష్, మొగిలిగిద్ద ప్రసాద్ కల్వకుర్తి శ్రీశైలం ఆరెకంటి శ్రీకాంత్ సత్తి గాని సతీష్ మీసాల మహేష్ నాము నాయక్ పాల్గొన్నారు.

# వేదవిద్యకు, ధర్మానికి నిలువెత్తు నిదర్శనం...

## ములుగు బిడ్డ శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర సిద్ధాంతికి తెలంగాణ విద్వత్సభలో ఘన సన్మానం



ములుగు ఆగస్ట్ 03(విజన్ ఆంధ్ర ప్రతినిధి): తెలుగు జాతి ఔన్నత్యాన్ని, సనాతన ధర్మ వైభవాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన తెలంగాణ విద్వత్సభ దశాబ్ది మహోత్సవాలు భాగ్యనగర్ (హైదరాబాద్) రవీంద్రభారతి హరిహర కళాభవనంలో చరిత్రాత్మకంగా ముగిశాయి. స్వస్తిశ్రీ పరాభవ నామ సంవత్సర ఆషాడ బహుళ చవితి, 02.08.2026 ఆదివారం జరిగిన ముగింపు సభకు జగద్గురువులు, పీఠాధిపతులు, మహాత్ములు దివ్యాశీస్సులు అందించారు. తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ, పర్యాటక శాఖ, దేవాదాయ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ మహాయజ్ఞంలో వేద పండితులు 200 మంది, సిద్ధాంతులు 200 మంది, ధర్మశాస్త్ర, సంస్కృత పండితులు పెద్ద ఎత్తున పాల్గొని సభను కిటకిటలాడించారు. ఈ అరుదైన మహాసభలో ములుగు జిల్లా, మల్లంపల్లి గ్రామానికి చెందిన జ్యోతిష శాస్త్ర దిగ్గజం, 401 సంవత్సరాల పంచాంగ కర్త, శ్రీ లక్ష్మీ నారాయణ పీఠం, శ్రీ మహావిష్ణు జ్యోతిష వాస్తు ప్రశ్నాలయం వ్యవస్థాపకులు పూజ్య శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర స్వామి సిద్ధాంతి పాల్గొని అందరి దృష్టిని ఆకర్షించారు. సిద్ధాంతి అపారమైన జ్యోతిష పాండిత్యం, వేదజ్ఞానం, ధర్మ ప్రచారానికి గుర్తింపుగా సభా వేదికపై విద్వత్సభ పెద్దలు ఘనంగా సన్మానించారు. అదే వేదికపై లలిత కళా సమాఖ్య సేవా సామాజిక సాంస్కృతిక సంస్థ వారు సిద్ధాంతి సేవలను కొనియాడుతూ సువర్ణ ఘంటా కంకణం, స్వర్ణ పతకం, ప్రశంసా పత్రం, పూల కిరీటం, శాలువాతో సత్కరించి గౌరవించారు. 9 రాష్ట్రాల నుండి విచ్చేసిన 500 మంది పండితులు, 800 మంది సాహితీవేత్తలు, కళాకారులు, సినీ ప్రముఖులు, 1000 మంది భక్తుల సమక్షంలో జరిగిన ఈ సన్మానం ములుగు జిల్లాకే గర్వకారణంగా నిలిచింది. సూర్య నమస్కారాలు, వేద పారాయణాలతో ప్రారంభమైన ఈ ఉత్సవాల్లో రాబోవు ప్లవంగ నామ సంవత్సర పండుగలు, పర్వదినాలపై సిద్ధాంతులందరూ ఏకగ్రీవ నిర్ణయం తీసుకున్నారు. శాంతి మంత్రంతో సభ ముగిసింది. ములుగు జిల్లా ప్రజల తరపున శ్రీశ్రీశ్రీ నిత్య నిర్మలానంద యాత్ర యోగేశ్వర సిద్ధాంతి కి హృదయపూర్వక అభినందనలు.

# సంపాదకీయం

## హామీలను మోసగిస్తున్న పాలకులు!

తెలంగాణలో రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ఏర్పడి మూడేళ్లు కావస్తోంది. ప్రధాన సమస్యలపై ఇప్పటికీ స్పష్టత లేకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ముఖ్యంగా ధరణి విషయంలో ఎన్నో చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పటికీ దీనిపై స్పష్టత లేదు. ఎన్ని భూములు అన్యాకాంత్రం అయ్యాయో తెలియదు. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్య తీసుకోలేదు. దేవాదాయ భూములు తెలంగాణలో వేల ఎకరాలు అన్యాక్రాంతం అయ్యాయి. కొందరు దౌర్జన్యంగా అవి పట్టాలు చేయించుకుని, రైతుభరోసా కూడా పొందుతున్నారు. ఈ భూములను స్వాధీనం చేసుకోవడంలో గత కెసిఆర్ ప్రభుత్వం, రేవంత్ ప్రభుత్వం కూడా విఫలమయ్యింది. మంత్రి కొండా సురేఖ ఉత్సవ విగ్రహంలా తయారయ్యారన్న విమర్శలు ఉన్నాయి. ఎపిలో కూడా ఇలాంటి భూములపై చంద్రబాబు ఒక్కమాటా మాట్లాడడం లేదు. ఇకపోతే కాళేశ్వరంపై విమర్శలు తప్ప ఉన్న ప్రాజెక్టును ఉపయోగించుకునే ఆలోచన చేయడంలేదు. జర్నలిస్టుల అక్రిడిటేషన్లపై గందరగోళం జరుగు తోంది. దీనిని సజావుగా పరిష్కరించడం లేదు. కోర్టుల్లో కేసులు కూడా దాఖలు అయ్యాయి. జర్నలిస్టులు ఇంటిస్థలాలు, ఆరోగ్య కార్డులు ఊసే లేదు. ఇప్పటికే ఉమ్మడి ఎపిలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేటాయించిన 70 ఎకరాల భూమిని కాజేసే కుట్రలు మొదలయ్యాయి. సుప్రీంకోర్టు తీర్పును బూచిగా చూపి, వేలకోట్ల విలువ చేసే భూమిని లాగేసుకుని, జర్నలిస్టులకు మొడిచేయి చూపేందుకు రంగం సిద్దం చేశారు. ఇందులో కొందరు జర్నలిస్టుల పాత్రకూడా ఉంది. జర్నలిస్టులకు అన్యాయం చేయడంలో టిడిపి ప్రభుత్వం, జగన్ ప్రభుత్వం కూడా ఎపిలో ఇదే తరహా పోకడలు సాగించింది. ఇక అన్నింటికన్నా పెద్ద సమస్య నిరుద్యోగ సమస్య. మొన్నటికి మొన్న ఢిల్లీలో కాక్రోచ్ జనతాపార్టీ ఆందోళనలకు మద్దతు తెలిపిన రాహుల్, రేవంత్ రెడ్డిలు తెలంగాణ నిరుద్యోగుల ఆందోళనలకు మాత్రం సమాధానం చెప్పడం లేదు. ఇక్కడా అలాంటి ఉద్యమం వస్తే తప్ప వీరు స్పందించేలా లేరు. క్యాలెండర్లు మారాయి కానీ కొలువులు మాత్రం రావడలేదని ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నిరుద్యోగులు ఆందోళన చెందుతున్నారు. తెలంగాణలో ఏడాదికి రెండు లక్షల ఉద్యోగాలిస్తానన్న కాంగ్రెస్.. అధికారంలోకి వచ్చి రెండున్నరేండ్లు దాటినా నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదు. ఇటీవలే సిఎం రేవంత్ 70 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని చెప్పారు. అంటే ఆయన ఇచ్చిన హామీని ఆయనే నెరవేర్చలేదని చెబుతున్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు రెండేండ్లు పూర్తయినా.. నోటిఫికేషన్లు విడుదల చేయలేదు. నోటిఫికేషన్లపై మాట తప్పిన సర్కార్ మీద నిరుద్యోగులు ఆగ్రహంగా ఉన్నారు. ఏటా జాబ్ క్యాలెండర్.. రెండు లక్షల ఉద్యోగాల భర్తీ.. నాలుగువేల రూపాయల చొప్పున నిరుద్యోగ భృతి.. ఇదీ కాంగ్రెస్ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ. కానీ, అధికారంలోకి వచ్చిన తరువాత నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను విస్మరించింది. జాబ్ క్యాలెండర్ జాడ లేదు. నిరుద్యోగ భృతి ఊసులేదు. 'ఇదిగో మా నిబద్ధత..' అంటూ 2024 ఆగస్టు 2న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అసెంబ్లీలో జాబ్ క్యాలెండర్‌ను ప్రవేశపెట్టారు. 15 రకాల నోటిఫికేషన్లు ఇస్తామని చెప్పారు. ఈ క్యాలెండర్ గడువు కూడా ముగిసింది. కానీ, అందులో పేర్కొన్న ఒక్క నోటిఫికేషన్ కూడా విడుదల కాలేదు. 2025 ఆగస్టు 2,శనివారంతో 2026 ఆగస్టు 2 కూడా గడిచిపోయింది.రెండేండ్ల గడువు పూర్తయ్యింది. అసెంబ్లీలో ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు విలువ లేకుండా పోయింది. నిరుద్యోగ యువతను తమవైపు తిప్పుకొనేం దుకు కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల ముందు యూత్ డిక్లరేషన్ ప్రకటించింది. దీనిని ఎన్నికల మ్యానిఫెస్టోలో సైతం పొందుపరిచింది. కానీ, డిక్లరేషన్‌లో ప్రకటించిన ఒక్క హామీని కూడా నెరవేర్చలేదు. ఉద్యోగాలొచ్చే వరకు యువతకు నెలకు రూ. 4వేల చొప్పున నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని కూడా కాంగ్రెస్ నేతలు మరచిపోయారు. అమ్మాయిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు ఇస్తామన్న హామీని కూడా నెరవేర్చలేదు. రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు, రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామన్న హామీని పట్టించుకోలేదు. రాష్ట్రవ్యాప్తంగా ఏటా దాదాపు 9వేల మంది ప్రభుత్వ ఉద్యోగులు రిటైర్ అవుతున్నట్లు అంచనాలు ఉన్నాయి. వీరితోపాటు విద్యుత్తు సంస్థలు, పలు బోర్డులు, విభాగాల్లోనూ పెద్దఎత్తున ఉద్యోగ విరమణ పొందుతున్నారు. తాజా గణాంకాల ప్రకారం పాఠశాల విద్యాశాఖలో 14వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని అంటున్నారు. యూనివర్సిటీల్లో 2వేలకుపైగా బోధన, మరో 2,800 బోధనేతర పోస్టులు ఖాళీగా ఉన్నాయి. గురుకులాల్లో ఆరువేలు, ఆర్టీసీలో మూడువేలకుపైగా, పోలీసుశాఖలో 17వేలకుపైగా ఖాళీలున్నాయి. ఎక్సైజ్ శాఖలో వెయ్యి, అంగన్‌వాడీల్లో 15వేలకుపైగా, మైనారిటీ సంక్షేమ శాఖలో మూడువేలకుపైగా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇలా పలు శాఖల్లో పెద్దఎత్తున ఖాళీలున్నా సర్కార్ నోటిఫికేషన్లు విడుదల చేయడంలేదన్న ఆందోళన నిరుద్యోగుల్లో ఉంది. మరోవైపు రాష్ట్రంలో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉండటం గమనార్హం. మూడు లక్షల మంది రెగ్యులర్ ఉద్యోగులుంటే అంతే స్థాయిలో కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నారు. దీనికి గత కెసిఆర్ ప్రభుత్వం ప్రధాన దోషిగా ప్రకటించాలి. ఇంటికో ఉద్యోగం అంటూ మోసం చేసి, అలా అనలేదని బుకాయించారు. లక్షల ఉద్యోగాలు ఇచ్చామని చెట్టుమీద ఆకులతో ఇస్తార్లు కుట్టినట్లు లెక్కలు చెప్పారు. ఏతావాతా ఎవరు అధికారంలోకి వచ్చినా తమ స్వప్రయోజనాలు తప్ప ప్రజల సమస్యలు పట్టించుకోవడం లేదని తేల్చారు. అలు కెసిఆర్, రేవంత్, చంద్రబాబు, జగన్ ఎవరైనా ప్రజలు మాటలతో బురిడీ కొట్టించడంలో ఆరితేరారు.

## రైతులకు నాణ్యమైన విద్యుత్ ని అందించాలి

### విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జిల్లా విద్యుత్ శాఖ అధికారులతో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూసబ్ స్టేషన్లను వినియోగించుకొని విద్యుత్ అంతరాయం లేకుండా రైతులకు నాణ్యమైన విద్యుత్ ని అందించాలని సూచించారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో రైతులకు పొలాలకు విద్యుత్ ఎంతో ఉపయోగకరమైనది. గద్వాల నియోజకవర్గంలో రైతులకు విద్యుత్ అంతరాయం లేకుండా నిర్నీత కాల వ్యవదిలో రైతులకు సకాలంలో విద్యుత్ అందిస్తూ సబ్ స్టేషన్ దగ్గర ఇలాంటి సమస్యను ఓవర్, లో వోల్టేజ్ వంటి సమస్యలను లేకుండా రైతులకు పంటలు పండించుకోవడానికి నాణ్యమైన విద్యుత్ అందించాలని కోరారు.సంబంధిత విద్యుత్ సబ్టేషన్ దగ్గర లైన్మెన్లు గ్రామాలలో రైతులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు.సబ్ స్టేషన్ వద్ద 33/11 కేవి. ట్రాన్స్ఫారమర్ల తో విద్యుత్ సరఫరా చేయాలని,అదేవిధంగా కొన్ని గ్రామాలలో ఉన్న విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. వీధి దీపాలు స్తంభాలను ఏర్పాటు చేయాలని, వైర్లు కిందకు రాకుండా గ్రామాలలో వెంటనే సపోర్ట్ వైర్లను స్తంభాలలను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా వాటిని ఏర్పాటు చేయాలని సూచించారు.భవిష్యత్తులో విద్యుత్ సమస్య అంటూ ఏ రైతుకు కూడా నిరాశ పడకుండా రైతులకు నాణ్యతమైన ృత్తు ని అదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యుత్ శాఖ అధికారి(ఎస్ఈ). అబ్దుల్ కరీం, విద్యుత్ శాఖ డిఈ.రవి ప్రసాద్, అన్ని మండల విద్యుత్ శాఖ ఏఈ.లు, ఏడి.లు అధికారులు, నాయకులు నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా డెంగు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలి జిల్లా కలెక్టర్ సూచన




సిద్దిపేట జిల్లా ప్రతినిధి03 ఆగస్టు (విజన్ ఆంధ్ర) సిద్దిపేట జిల్లాలోమలేరియా, డెంగ్యూ లాంటి సీజనల్ వ్యాధులు రాకుండా అన్ని గ్రామాలలో ముందస్తుగా పారిశుధ్య కార్యక్రమాలుపగడ్బందీ గానిర్వహించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి మండల ప్రత్యేక అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లాకలెక్టర్అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడుతూ జిల్లాలో ఐదు డెంగ్యూ వ్యాధులునమోదయ్యాయని వాటి సంఖ్య పెరగకుండా వాటిని నిరోధించేందుకు అన్ని గ్రామాలుమున్సిపాలిటీలలో పారిశుధ్య కార్యక్రమాలుపగడ్బందీగానిర్వహించాలని అన్నారు.ముఖ్యంగా మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి గ్రామాలలో పారిశుద్ధ్య కార్యక్రమాలు పగడ్బందీగానిర్వహించేలా చూడాలన్నారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం రెండు రోజులు కచ్చితంగా డ్రై డే కార్యక్రమాలు నిర్వహించి వర్షం నీరు నిలువ లేకుండా చూడాలన్నారు. పంచాయతీ శాఖ సహకారంతో ఈనెల 4వ తేదీ మంగళవారం రోజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక పారిశుద్ధ్య డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహించి నిలువ నీరు లేకుండా చూసుకోవాలని చెత్తాచెదారం తొలగించాలని అన్నారు. డెంగ్యూ వ్యాధి నమోదైన జిల్లాలోని గ్రామాలలో వెంటనే డోర్ టు డోర్ ఫీవర్ సర్వే నిర్వహించి, ప్రత్యేక పరిశుద్ధ కార్యక్రమాలునిర్వహించల నిసంబంధితఅధికారులనుఆదేశించారఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మీాన్లూలకు పెండింగులో ఉన్న వేతనాలు చెల్లించాలి

### ఏ ఐ టి యు సి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)ఎన్ హెచ్ ఎం స్కీంలో పనిచేస్తున్న ఎం ఎల్ హెచ్ పి(మల్టీ లెవల్ హెల్త్ ప్రోవైడర్)కు పెండింగులో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.సోమవారం రోజున జిల్లా కలెక్టర్ హరిత కు ఏ ఐ టి యు సి ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న వేతనాలు చెల్లించాలని వినపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ మాట్లాడుతూ... జిల్లాలోని 5 గురు మీానూలకు గత 9నెలల నుండి వేతనాలు చెల్లించాలని అధికారులను అనేకసార్లు కలిసినప్పటికీ రేపు,మాపు అంటూ కాలయాపన చేస్తున్నారే తప్ప,వేతనాలు చెల్లించడం లేదని అన్నారు.వేతనాలు రాకపోవడంతో ఎం ఎల్ హెచ్ పి లు కుటుంబాన్ని పోషించుకోలేక అనేక ఆర్థికమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.జీతాలు రాకపోవడంతో మీానూలు రోడ్డు మీద పడే అవకాశం ఉంద ని ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గత తొమ్మిది నెలల నుంచి వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు వేతనాలు చెల్లించుకుంటే నిరవధిక సమ్మెలోకి వెళ్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో ాౠఖజ జిల్లా ఉపాధ్యక్షుడు ఖ. రాజగౌడ్, మీానూ అనూష,స్నేహ,రవీనా, ప్రత్యూష లు పాల్గొన్నారు

## 2వ విడత గృహ నిర్మాణం, లబ్ధిదారుల సమాచార పరిశీలనను వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ కె.హరిత




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3,( విజన్ ఆంధ్ర)నిరుపేదల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడత గృహ నిర్మాణ పనులు, లబ్ధిదారుల డెస్క్ పరిశీలన, ఫీల్డ్ పరిశీలన ప్రక్రియలను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్, గ్రామీణ అభివృద్ధి సంస్థ జిల్లా ప్రాజెక్టు అధికారి ప్రకాష్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణు లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకం 2వ విడతలో లబ్ధిదారుల డెస్క్ పరిశీలన ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేయాలని తెలిపారు. కాగజ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో 10లోపు, కెరమెరి మండలంలో 13 మాత్రమే పెండింగ్‌లో ఉన్నందున మంగళవారం నాటికి డెస్క్ పరిశీలన పూర్తి చేయాలని ఆదేశించారు. సిర్పూర్-టి, కౌటాల, బెజ్జూర్, పెంచికల్‌పేట్, వాంకిడి, లింగాపూర్, రెబ్బెన తదితర మండలాలలో 100 కంటే తక్కువ దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నందున శనివారం సాయంత్రంలోగా తప్పనిసరిగా పరిశీలన పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో లేని అర్హులైన హట్ డ్వెల్లర్స్ ఎవరైనా ఉన్నట్లయితే, వారి వివరాలను క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా సేకరించి, ఫోటోలతో సహా నిర్దేశిత ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయాలని తెలిపారు. ఎల్-1, ఎల్-2, ఎల్-3 జాబితాలలో లబ్ధిదారుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజావాణిలో అందిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ పరిశీలించాలని తెలిపారు. ప్రతి నియోజకవర్గానికి కేటాయించిన 500 రూఫ్ రీప్లేస్‌మెంట్ ఇళ్ల పనులను వేగవంతం చేయాలని, గోడలు బాగుండి, కేవలం పైకప్పు మార్పిడి అవసరమున్న ఇళ్లను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ప్రస్తుతం ఆర్.సి. లెవల్‌లో ఉన్న 2 వేల 712 గృహాల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని, జైనూర్ మండలంలో 369 ఇళ్లు, కాగజ్‌నగర్, కెరమెరి ప్రాంతాలలో అధిక సంఖ్యలో నిర్మాణాలు కొనసాగుతున్నందున ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. బిల్లుల చెల్లింపుల విషయంలో ఎలాంటి సందేహాలకు తావులేదని, ప్రభుత్వం నుంచి నిధులు సకాలంలో విడుదలవుతాయని, ఈ విషయంపై గుత్తేదారులు, లబ్ధిదారులకు అవగాహన కల్పించి నిర్మాణ పనులను వేగవంతంగా పూ ర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. డెస్క్ పరిశీలన, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, తప్పుడు వివరాలకు అవకాశం లేకుండా ప్రతి దరఖాస్తును నిశితంగా పరిశీలించి నివేదికలను సమర్పించాలని తెలిపారు.

## అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి మండలాల ప్రత్యేకాధికారులు విద్యాసంస్థలను తనిఖీ చేయాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలోసోమవారం ఐడిఓసి సమావేశపు మందిరంలో జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూమండలాల్లోనూ సదరం క్యాంపుల నిర్వహణకై సంబంధిత ప్రత్యేక అధికారులు ప్రతిపాదనలు చేస్తే అక్కడ ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.సదరం శిబిరాల్లో పాల్గొనేందుకు దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు సంబంధిత వైద్యులు నిబంధనల ప్రకారం పరీక్షలు నిర్వహించి దృవపత్రాలను జారీ చేయాలన్నారు. ప్రభుత్వం ఆగస్టు 15 నుంచి కొత్త పెన్షన్లు ఇచ్చేందుకు కసరత్తు చేస్తున్నందున సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక టీమ్లను ఏర్పాటు చేసి అర్హులైన వారందరికీ పెన్షన్ మంజూరు అయ్యేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల విద్యార్థులకు ఏకరూప దుస్తులను సాధ్యమైనంత తొందరగా ఇచ్చేందుకు మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు త్వరితగతిన కుట్టేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలోని గురుకులాలు, వసతి గృహాలు, పాఠశాలలను సంబంధిత విద్యాశాఖ, ప్రత్యేక అధికారులు ఆకస్మికంగా సందర్శిస్తూ తనిఖీలు చేయాలన్నారు. ముఖ్యంగా ఎక్కడ కూడా ఫుడ్ పాయిజన్ కేసులు కాకుండా విద్యార్థులకు రుచి, శుచితో కూడిన పౌష్టికాహారం అందేలా కృషి చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో త్వరలోనే విద్యా వలంటీర్లను నియమిస్తుండడంతో టీచర్ల కొరత ఉన్న పాఠశాలల్లో సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువగా కురుస్తున్నందున రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా ప్రోత్సహించాలని, పంటల వైవిధ్యంతోనే అన్నదాతలు నష్టపోకుండా శ్రమకు తగిన ఫలితాన్ని పొందవచ్చన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు రైతులకు అందుబాటులో ఉంటూ అవసరమైన సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులకు క్రీడా సామాగ్రి పంపిణీ పంపిణీ చేసిన ఇన్చార్జి సూర్యనారాయణ రెడ్డి

అట్లూరు, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర) నియోజకవర్గం లోని అట్లూరు మండలం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (ఖ+దీఎ)లో జాతీయ స్థాయిలో క్రీడలకు ఎంపికైన విద్యార్థినులకు బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి శ్రీ మంచూరు సూర్యనారాయణ రెడ్డి సోమవారం ఉదయం తన స్వంత నిధులతో క్రీడా సామాగ్రిని పంపిణీ చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలోనూ ప్రతిభ కనబరచడం అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు.జిల్లా,రాష్ట్ర, జాతీయ స్థాయిలలో 23 రకాల క్రీడల్లో రాణించడం పాఠశాల, ఉపాధ్యాయుల కృషికి నిదర్శనమని ఆయన కొనియాడారుకూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ విద్యాసంస్థలను ఎంతగానో అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. "షైన్ స్టార్ అవార్డ్స్",తల్లి కి వందనం"వంటి పథకాల ద్వారా విద్యార్థులకు ప్రోత్సాహం అందుతోందని పేర్కొన్నారు,అలాగే ఖ+దీఎ అట్లూరులో ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు రూ. 10,000 చొప్పున ఆర్థిక సహాయం అందించగా, జాతీయ స్థాయికి ఎంపికైన విద్యార్థినులకు 10000/- ప్రత్యేక ప్రోత్సాహం అందించారు,ఈ కార్యక్రమంలో సర్వ శిక్షా అభియాన్ జిల్లా అధికారి, ఎంపీడీవో,ఎంఈఓలు,బద్వేలు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు రెడ్డయ్య రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జహంగీర్ భాష,స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణలో"సేవ్ ఎర్త్ ఫౌండేషన్ కు మదర్ ఇండియా అవార్డ్"

### -సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ టి సురేందర్ కు అయోధ్య నుండి ఆహ్వానం

రంగారెడ్డి జిల్లా బ్యూరో ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర): పర్యావరణ పరిరక్షణలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ సేవలను గుర్తించిన "స్వదేశ్ సంస్థాన్ ఇండియా" అవార్డును ప్రకటించినట్లు సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ టీ. సురేందర్ వెల్లడించారు. సోమవారం మీడియా విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.... పర్యావరణ పరిరక్షణలో సేవ్ ఎర్త్ ఫౌండేషన్ చేసినటువంటి విశిష్ట సేవలు గాను అవార్డు దక్కడం తమకు మరింత బాధ్యతను పెంచిందన్నారు. ఉత్తర ప్రదేశ్ అయోధ్యలో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సాగర్ కళా భవన్ లో జరిగే అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ప్రముఖుల కారకమలచే అంద చేయనున్నట్లు తెలియజేస్తూ అంతర్జాలం ద్వారా సేవ్ ఎర్త్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు పర్యావరణ మిత్ర, స్వదేశీ భూషణ్ అవార్డ్ గ్రహీత డాక్టర్ టి సురేందర్ కు ఆహ్వానం పంపించడం జరిగిందన్నారు. జల సంరక్షణ, పర్యావరణ పరిరక్షణ, సహజ వనరుల సంరక్షణ కోసం సంస్థ చేస్తున్న కృషిని గుర్తించి మదర్ ఇండియా 2026 అవార్డుకు తమ (సంస్థ)ను ఎంపిక చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. స్వదేశ్ సంస్థాన్ ఇండియా జ్యూరీ కమిటీకి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేశారు. తమ సంస్థ నిస్వార్థ సేవలకు నిదర్శనం ఈ అవార్డు తమపై మరింత బాధ్యతను పెంచిందని, ఈ సందర్భంగా తమను ప్రోత్సహిస్తూ కార్యక్రమంలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలియజేశారు. సమయాభావం, రవాణా ఆర్థిక భారం వల్ల అంత దూరం వెళ్ళి అవార్డును అందుకునే అవకాశం లేదన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్లో ఉంచొద్దని అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి 3 ఆగస్టు ముఖ్యమంత్రి ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్లో ఉంచొద్దని ఎవ్వటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి అధికారుల ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమం నిర్వహించి ప్రజల నుండి వివిధ సమస్యలపై ఆర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై 118 ఆర్జీలను జిల్లా ప్రజలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలపరిష్కరించేందుకు రాష్ట్రస్థాయి నుండి డివిజన్ స్థాయి వరకు ప్రజావాణి కార్యక్రమాన్ని ప్రభుత్వంవిజయవంతంగా నిర్వహిస్తుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో నిర్వహించే ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాకు సంబంధించి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి జిల్లాలోని వివిధ శాఖలకు ప్రభుత్వం పంపించిందని ఆయా దరఖాస్తులను పరిశీలించి సత్వరమే పరిష్కరించి నివేదికలను ప్రభుత్వానికిఅందజేయాలనిఅన్నారు. ముఖ్యమంత్రి ప్రజావాణి కార్యక్రమం దరఖాస్తులను పెండింగ్లో ఉంచే శాఖలకు ఫైన్ విదిస్తామని అన్నారు. అలాగే జిల్లా స్థాయిలో స్వీకరించిన ప్రజావాణి దరఖాస్తులను కూడా ఎప్పటికప్పుడు పరిష్కరించి ప్రజలకు సత్వర న్యాయం అందజేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాదకద్రవ్యాల నిర్మూలనపై బ్రహ్మ కుమారీలు రూపొందించిన నషా ముక్తి భారత్ అభియాన్ పోస్టర్ ను ఆవిష్కరించి, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మి కిరణ్, డిఆర్ఓ నాగరాజమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ద్విచక్రవాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

### ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు
### జిల్లా ఎస్.పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్



కడప, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర) జిల్లా వ్యాప్తంగా ద్విచక్రవా హనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ హెచ్చరించారు. ఆదివారం జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన వాహన తనిఖీల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై 195 కేసులు నమోదు చేసి, రూ. 45,580 జరిమానా విధించడం జరిగిందని జిల్లా ఎస్.పి తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, కార్లలో వెళ్లే వారు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించాలని జిల్లాఎస్.పి సూచించారు. రాంగ్ రూట్ డ్రైవింగ్ ప్రమాదకరమని , రాంగ్ రూట్ లో డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు

దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
ద.మ.రైల్వే యొక్క టెండరు ప్రకటన వివరాలను మా వెబ్సైట్ : www.scr.indianrailways.gov.in పై పొందవచ్చును
టెండర్ నోటీసు నం. 2x25kV-OHE- MBNR-DHNE-01 తేదీ: 03.08.2026
PUB/522
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్ ఈ క్రింది పనుల కోసం ఆన్లైన్ ఇ-టెండర్లను కోరుతున్నారు.
క్రమ సంఖ్య: 1, టెండర్ నెం.: 2x25kV-OHE-MBNR-DHNE-01 తేదీ: 01.08.2026., పని వివరాలు: "దక్షిణ మధ్య రైల్వే పరిధిలోని హైదరాబాద్ డివిజన్లో మహబూబ్నగర్ (MBNR) (మినహాయింపు) - ధోన్ (DHNE) (మినహాయింపు) విభాగంలో, ప్రస్తుతం ఉన్న 1x25kV వ్యవస్థను 2x25kV AT ఫీడింగ్ వ్యవస్థకు (ఫీడర్ మరియు ఎర్తింగ్ పనులతో సహా) OHE అప్గ్రేడ్ చేయడం కోసం డిజైన్, సరఫరా, నిర్మాణం, పరీక్ష మరియు కమిషనింగ్. మొత్తం 184RKM/184TKM, అంచనా విలువ: రూ. 88,43,76,788.65, ఆన్లైన్ ద్వారా చెల్లించాల్సిన బయానా సొమ్ము ధరావత్తు: రూ. 1,76,87,500.00, టెండర్ ఫారం ధర: లేదు, పూర్తి చేయు కాలం: 18 నెలలు, టెండర్ తెరుచు ప్రదేశం: సికింద్రాబాద్.
ఇ-టెండర్ (ఆన్లైన్) ముగింపు సమయం: 15.00 గంటలు, తేదీ: 17.09.2026, ఇ-టెండర్ (ఆన్లైన్) తెరుచు సమయం: 15.30 గంటలు, తేదీ: 17.09.2026.
ఒకవేళ టెండర్ తెరుచు రోజున సెలవు దినం ప్రకటించబడితే, నిర్ణీత సమయంలో తదుపరి పని దినం నాడు టెండర్లు తెరవబడతాయి.
మరిన్ని టెండర్ షరతులు/వివరాలు మరియు టెండర్ల సమర్పణ కోసం, దయచేసి మా వెబ్సైట్ www.ireps.gov.in ను సందర్శించండి.
గమనిక:టెండర్ పత్రాలలో ఏవైనా మార్పులు/సవరణలు అవసరమైతే, అవి పైన పేర్కొన్న వెబ్సైట్లో పొందుపరచబడతాయి.
చీఫ్ ఎలక్ట్రికల్ ఇంజనీర్ (ప్రాజెక్ట్స్), సికింద్రాబాద్
టెండర్ నెం. Y/SG/36/2026-27/15 తేదీ: 03.08.2026 కు సవరణ
PUB/523
భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్, హైదరాబాద్ డివిజన్, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు ఈ క్రింది పనుల కోసం ఇ-ప్రొక్యూర్మెంట్ ద్వారా 18.08.2026న ఉదయం 11:30 గంటల వరకు బహిరంగ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
టెండర్ తేదీ: 03.08.2026
క్రమ సంఖ్య: 1, టెండర్ నెం. Y/SG/36/2026-27/15, పని పేరు: హైదరాబాద్ డివిజన్: SC-MUE సెక్షన్: (1) మల్కాజ్‌గిరి - మౌలాలి గేట్ క్యాబిన్ మధ్య డబ్లింగ్ పనులకు సంబంధించి మల్కాజ్‌గిరి వద్ద సిగ్నలింగ్ మరియు టెలికమ్యూనికేషన్ ఏర్పాట్లు & (2) మల్కాజ్‌గిరి యార్డ్ రీమోడలింగ్‌కు సంబంధించి మల్కాజ్‌గిరి వద్ద సిగ్నలింగ్ ఏర్పాట్లు (డౌన్ లూప్ లైన్ మరియు 02 అదనపు లైన్ల ఏర్పాటు), టెండర్ విలువ (రూ.): 19,54,25,308.03, EMD (రూ.): 39,08,500.00
బిడ్ పత్రం మరియు ఇతర వివరాల కోసం https://ireps.gov.in లో లాగిన్ అవ్వండి. ఏదైనా సవరణ ఉంటే అది ఆన్లైన్లో మాత్రమే జారీ చేయబడుతుంది.
సీనియర్ డివిజనల్ సిగ్నల్ & టెలికాం ఇంజనీర్ / హైదరాబాద్
A611
తదుపరి టెండరు నిబంధనలు/ వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం వెబ్‌సైట్ https://www.ireps. gov.in లేదా www.scr.indianrailways.gov.in దర్శించండి

### జిల్లా కలెక్టర్ కె. హరితను మర్యాదపూర్వకంగా కలిసిన ఆసిఫాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత ను ఆసిఫాబాద్ ఎలక్ట్రానిక్ మీడియా నూతన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులను జిల్లా కలెక్టర్ అభినందించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఎం. రాజు, కార్యదర్శి సదాశివ్‌తో పాటు కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి పలు విషయాలపై చర్చించారు. జిల్లాలో ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా పాత్ర, అధికార యంత్రాంగంమీడియా మధ్య సమన్వయంతో తదితర అంశాలపై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులకు కలెక్టర్ కె. హరిత శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రాన్ మీడియా సభ్యులు రాందాస్,అశోక్ గౌడ్, అవినాష్, సంతోష్, మీనేశ్, ఖాలీల్,రాజు వెంకటేష్, ఇర్ఫాన్,శ్రీకాంత్,ముభాషిర్, తదితరులు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా ఎన్నికైన జాదవ్ రమేష్

#### కు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు శాలువాతో సన్మానం

లింగాపూర్ ఆగస్టు 3(విజన్ ఆంధ్ర )ఇటీవల కాంగ్రెస్ పార్టీ లింగాపూర్ మండల్ అధ్యక్షుడిగా ఎన్నికైన జాదవ్ రమేష్ కు లింగాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపిటిసి రాథోడ్ బలి రామ్ మాడవి శేషారావుకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సోమవారం ఆయనకు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా జాదవ్ రమేష్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ నాకు మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం సంతోషకరంగా భావిస్తున్నాను.

# ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతం చేయాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)జిల్లాలో పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతంగా, నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవనంలో మీ -సేవా కేంద్రాల ఆధార్ ఆపరేటర్లతో సమీక్షసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారుల ఈ-కేవైసీ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడం అత్యంత కీలకమని తెలిపారు. ఈ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా, ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ నమోదు చేయాలని సూచించారు. ఈ-కేవైసీ కోసం మీ-సేవా కేంద్రాలకు వచ్చే ప్రజలకు సకాలంలో, పారదర్శకంగా, మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని, అవసరమైన మార్గదర్శకాలను తెలియజేస్తూ వారి సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలందించడం ప్రతి ఆధార్ ఆపరేటర్ బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి చేరేలా ఈ-కేవైసీ ప్రక్రియ కీలక పాత్ర పోషిస్తుందని, అధికారులు, మీ-సేవా కేంద్రాల నిర్వాహకులు పరస్పర సమన్వయంతో పని చేసి లక్ష్యాలను త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఈ - డిస్ట్రిక్ట్ మేనేజర్ గౌతమ్ రాజ్, డి.ఎం. జి.ప్రశాంత్, పౌర సరఫరాల శాఖ అధికారులు, మీ-సేవా కేంద్రాల ఆధార్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువు లోగా ఎస్ఐఆర్ కార్యక్రమం పూర్తి చేయాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి



సూర్యాపేట ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర)ఎస్ఐఆర్ స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమంలో అందుబాటులో ఉన్న సమయాన్ని పూర్తిస్థాయిలో వినియోగించి ఓటర్ల వివరాల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, ఎన్యూమరేషన్ ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ ఐడీఓసీ నుంచి జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్లు క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టి, నిర్ణిత గడువు లోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డూప్లికేట్ ఎంట్రీలు, అనామలీస్, మ్యాపింగ్ సమస్యలు, డీఎస్ఈ,ఏఎస్డీ సంబంధిత అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. కుటుంబ సభ్యుల వివరాలను సమగ్రంగా పరిశీలించి ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు ఉండేలా చూడాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను తప్పనిసరిగా పరిశీలించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశించారు. 18 సంవత్సరాలు పూర్తి చేసిన అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయడానికి ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని తెలిపారు., సమావేశాల ఫోటోగ్రాఫ్, సంతకాలు మరియు ఇతర వివరాలను నమోదు చేయాలని ఆదేశించారు. ప్రత్యేక సవరణ కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను కచ్చితంగా పాటిస్తూ నిర్ణీత గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. అధికారులందరూ తమ మొబైల్ నంబర్లను సంబంధిత వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నవీకరించుకోవాలని సూచించారు. పెండింగ్ డిజిటలైజేషన్ పురోగతి ఉన్న పోలింగ్ స్టేషన్లను ప్రత్యేకంగా గుర్తించి అక్కడ పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సూర్యాపేట, కోదాడ, హుజుర్నగర్ ఆర్డిఓ లు వేణు మాధవ రావు, సూర్యనారాయణ, శ్రీనివాసులు, రాజేందర్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)ప్రీ ప్రైమరీ పాఠశాలలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో జిల్లాలోని 118 ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ పాఠశాలలలో పని చేస్తున్న ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లకు ఏర్పాటు చేసిన 4 రోజుల జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారుల జీవితంలో తొలి 5 సంవత్సరాల కాలం అత్యంత కీలకమైనవని, ఈ దశలో అందించే విద్య వారి భవిష్యత్తుకు బలమైన పునాదిగా నిలుస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో ప్రీ-ప్రైమరీ విద్యను మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని తెలిపారు. ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు పిల్లలతో ప్రేమ, ఆప్యాయత, ఓర్పుతో వ్యవహరిస్తూ ఆటల ద్వారా నేర్పించడం, పాటలు, కథలు, సంభాషణలు, సృజనాత్మక కార్యకలాపాల ద్వారా అభ్యాసనాన్ని ఆనందదాయకంగా మార్చాలని సూచించారు. ప్రతి చిన్నారిలోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, వారి సమగ్ర వికాసానికి కృషి చేయాలని తెలిపారు. శిక్షణలో బాలల మనోవిజ్ఞానం, ఆటల ఆధారిత బోధన, భాషా వికాసం, సంఖ్యా అవగాహన, తరగతి గది నిర్వహణ, బోధన-అభ్యసన సామగ్రి వినియోగం, తల్లిదండ్రులతో సమన్వయం వంటి అంశాలపై సమగ్ర అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి పాఠశాలలో సమర్థవంతంగా అమలు చేసి, ప్రభుత్వ ప్రీ-ప్రైమరీ విద్యను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని, జిల్లాలో ప్రీ-ప్రైమరీ విద్యను మరింత నాణ్యంగా తీర్చిదిద్దేందుకు విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఇన్స్ట్రక్టర్లు సమిష్టిగా పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సచ్చిదానంద చారి, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, కేంద్ర ఇంచార్జ్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మహేశ్వర్, రిసోర్స్ పర్సన్ శంకర్, చౌదరి వెంకటేష్, ఝాన్సీ రాణి, వెంకటేష్ జిల్లాలోని ప్రీ-ప్రైమరీ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

# ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి

### ఎస్ఐఅర్ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
### కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్షా



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో)తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సోమవారం హైదరాబాదు నుంచి సంబంధిత ఉన్నతాధికారుల తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పై వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, బీఎల్‌వో యాప్‌లో ప్రతి ఓటరు వివరాన్ని తప్పులు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఆదేశించారు. యాప్‌లో నమోదైన వివరాలే ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతిబింబిస్తాయని, ప్రతి నమోదును సూపర్వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించి, లోపాలు ఉంటే వెంటనే సరిదిద్దాలని సూచించారు. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలను ధృవీకరించి, సరైన మ్యాపింగ్ పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఓటరికి సంబంధించిన ఫొటోను సరిచూసి, ఫొటో మిస్‌మ్యాచ్‌లు లేకుండా ఖచ్చితత్వంతో నమోదు చేయాలని ఆదేశించారు. గైర్హాజరు,వలస వెళ్లిన,మృతి చెందిన ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా ధృవీకరించాలని ఆదేశించారు. బీఎల్‌వో,ఈఆర్‌వో స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలకు సంబంధించిన వివరాలను పోర్టల్‌లో తప్పనిసరిగా అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఓటర్ల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ చేపట్టాలన్నారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణలో ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు ఒకే పోలింగ్ స్టేషన్‌లో ఉండేలా చూడాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని తన ఛాంబర్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లొ పాల్గొన్న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వీసీ అనంతరం మండలాల తహసిల్దార్లు, సంబంధిత అధికారులతో మాట్లాడుతూ,ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా, నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో డిజిటలైజేషన్‌ను నిర్దేశిత గడువులోగా 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బీఎల్‌వో యాప్‌లో ప్రతి ఓటరు వివరాలను, ఫొటోలను ఖచ్చితత్వంతో నమోదు చేయాలని సూచించారు. 2002 ఓటరు జాబితాతో మ్యాపింగ్ కాని వివరాలు,గైర్హాజరు, వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలను పూర్తిస్థాయిలో ధృవీకరించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మధు మోహన్, ఆర్డీవో శ్రీనివాసరావు,ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి,రాజ్ కుమార్,ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చికుక్క దాడిలో విద్యార్థులకు తీవ్ర గాయాలు

లింగాపూర్ ఆగస్టు 3(విజన్ ఆంధ్ర )లింగాపూర్ మండలంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థి నేత్రోలా మనీష్ 7వ,తరగతి,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలయందు 4వ తరగతి,సాయి పల్లవి చదువుతున్నారు. మూత్ర విసర్జన కోసం పిల్లలు వెళ్లడంతో ఆ ఇద్దరి పిల్లలపై సోమవారం పిచ్చికుక్క దాడి చేసి కరవడంతో ఇద్దరు విద్యార్థులు తీవ్ర గాయాలయ్యాయి గమనించిన ఉపాధ్యాయులు హుటా హుటిన లింగాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రి సిబ్బంది ప్రథమ చికిత్స చేయగా గాయాలు తీవ్రతం ఉండడంతో ప్రథమ చికిత్స అనంతరం ఆదిలాబాద్ రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ గ్రామపంచాయతీ సిబ్బంది ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా చొరవ చూపి పిచ్చి కుక్క బెరడ నుండి కాపాడాలని గ్రామస్తులు పేర్కొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని పారదర్శకంగా చేపట్టాలని, ఎటువంటి తప్పులు లేకుండా స్పష్టంగా పూర్తిచేయాలని తెలిపారు. ఎస్ఐఆర్ డిజిటలైజేషన్, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఒకే కుటుంబానికి చెందిన కుటుంబ సభ్యులు ఒకే పోలింగ్ కేంద్రం కిందకు వచ్చేలా హేతుబద్ధీకరణ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఇతర అధికారులుతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత్ ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యాచరణ ప్రకారం ఎలాంటి జాప్యం లేకుండా నిర్ణీత గడువులోగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## ఎంపీ ల్యాండ్స్ కింద పనుల పురోగతి పై సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ హైమావతి




సిద్దిపేట జిల్లా ప్రతినిధి 03 ఆగస్టు( విజన్ ఆంధ్ర)సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి గత కొంత కాలంగా ఏంపి ల్యాండ్స్ కింద చేపట్టిన పనుల పురోగతి గూర్చి జిల్లా కలెక్టర్ కె. హైమావతి సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూజిల్లాలో ఎంపీ ల్యాండ్స్ పార్లమెంట్ సభ్యులు తమ నియోజకవర్గంలో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులు రహదారులు, తాగునీటి సౌకర్యాలు, పాఠశాల భవనాలు, కమ్యూనిటీ హాళ్లు, ఇతర ప్రజా మౌలిక సదుపాయాలు గత కొంత కాలంగా మంజూరు అయినవి ఎన్ని, పనులు మొదలు పెట్టినవి, మొదలు కానివి ఎన్ని పూర్తి సమాచారాన్ని సేకరించాలని పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మొదలవ్వని వాటిలో అవసరం ఉన్న మాత్రమే చేపట్టాలని, అవసరం లేనివపనుల నుతొలగించాలనిఆదేశించారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ద ప్రతిపాదకన పూర్తి చేసి ఆన్లైన్ ఎంట్రీ చెయ్యాలని ఇంజనీరింగ్అధికారులను ఆదేశించారు. ఎంపీ ల్యాండ్స్ నిధులు సక్రమంగావినియోగించుకోవాలని ప్రతి నెల సమావేశం నిర్వహించి పనుల పురోగతిపైనన సమీక్ష నిర్వహిస్తామని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ దశరథం, జెడ్పిసిఈఓ రమేష్, డిపిఓ రవీందర్, మిషన్ భగీరథ ఈఈ, పంచాయతీ రాజ్ ఈఈ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## భద్రతే తొలి ప్రాధాన్యం.. ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలి

### జీఎం వెంకటరమణ

కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర)సింగరేణి కొత్తగూడెం ఏరియా నూతన జనరల్ మేనేజర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సి. హెచ్. వెంకటరమణ సోమవారం పీవీకే5 ఇంక్లైన్ గనిని సందర్శించి ఉద్యోగులతో తొలి పరిచయ సమావేశం నిర్వహించారు. ఫస్ట్ షిఫ్ట్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గని నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, ఉత్పత్తి లక్ష్యాలు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలపై అధికారులతో, కార్మిక సంఘాల ప్రతినిధులతో చర్చించారు. అంతకుముందు పీవీకేలోని అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన జీఎం, అనంతరం ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి ఉద్యోగి సురక్షితంగా విధులు నిర్వహిస్తూ ఉత్పత్తి లక్ష్యాల సాధనకు సమష్టిగా కృషి చేయాలని సూచించారు. గనుల్లో ప్రమాద రహిత వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అన్నారు. సింగరేణి సంస్థ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అధికారులు, ఉద్యోగులు ఒక జట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల సంక్షేమం, పని పరిస్థితుల మెరుగుదల, పరస్పర సహకారంతో సమస్యల పరిష్కారానికి యాజమాన్యం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. ఉద్యోగుల సూచనలు, సలహాలకు ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో ముందుకు సాగుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో టు జీఎం ఎం. గోవిందరావు, పీవీకే ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, ఏరియా ఇంజనీర్ వి. రామకృష్ణ, గ్రూప్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాస్, మేనేజర్ పి. రవికిరణ్, సేఫ్టీ ఆఫీసర్ ఆర్. అనిల్ సాగర్, పిట్ ఇంజనీర్ శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ భూక్య రమేష్, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ చిలక రాజయ్యతో పాటు అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మేషన్ కాలనీకి రోడ్డు నిర్మాణం చేయించాలని విజ్ఞప్తి



సిర్పూర్(టి), ఆగస్టు 3:( విజన్ ఆంధ్ర) కొమరం భీం జిల్లా సిర్పూర్(టి) మండలంలోని మేషన్ కాలనీ ప్రజలు రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాలనీలో ప్రధాన రహదారి పూర్తిగా దెబ్బతిని గుంతలు, బురదతో నిండిపోవడంతో రోజువారీ రాకపోకలు కష్టసాధ్యంగా మారాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాకాలం కావడంతో పరిస్థితి మరింత దారుణంగా మారిందని వారు తెలిపారు. చిన్నపాటి వర్షం కురిసినా రహదారి మొత్తం బురదమయంగా మారి నడవలేని పరిస్థితి నెలకొంటోందన్నారు. ద్విచక్ర వాహనదారులు తరచూ జారి పడుతున్నారని, చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికి కూడా భయపడుతున్నారని పేర్కొన్నారు.ఆటోలు, అంబులెన్సులు కాలనీలోకి సులభంగా ప్రవేశించలేకపోతున్నాయని, అత్యవసర పరిస్థితుల్లో రోగులను ఆసుపత్రికి తరలించేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని నివాసులు వాపోయారు. గర్భిణీలు, వృద్ధులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఈ రహదారి పెద్ద సమస్యగా మారిందన్నారు.విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు వెళ్లేందుకు బురదలో నడవాల్సి వస్తోందని, ఉద్యోగులు, కూలీలు సమయానికి తమ పనులకు చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. వర్షపు నీరు నిల్వ ఉండటంతో దోమలు పెరిగి ప్రజారోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.కాలనీకి అవసరమైన వెడల్పు, ప్రమాణాలతో నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మించాలని ఎన్నోసార్లు గ్రామ పంచాయతీ అధికారులకు, సంబంధిత శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపించారు.ప్రజల సమస్యలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించి తక్షణమే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. రహదారి నిర్మాణం పూర్తయితే కాలనీవాసుల కష్టాలు చాలావరకు తీరుతాయని పేర్కొన్నారు.ప్రతి ఎన్నికల సమయంలో ప్రజా ప్రతినిధులు రోడ్డు నిర్మాణం చేస్తామని హామీలు ఇస్తున్నప్పటికీ, ఎన్నికలు ముగిసిన తర్వాత ఆ హామీలు అమలు కావడం లేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేశారు.ప్రజలకు కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని, మేషన్ కాలనీ ప్రజల సమస్యను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేశారు.కాలనీలోని ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధికారులు గుర్తించి, అవసరమైన వెడల్పు, పొడవుతో నాణ్యమైన సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి పనులు ప్రారంభించాలని, స్పందించకపోవడానికి గల కారణాలను ప్రజలకు వెల్లడించాలని కాలనీవాసులు కోరారు.

## తాత్కాలికంగా తలమడ్ల

### రైల్వే అండర్ బ్రిడ్జి మూసివేతకు అనుమతి – కలెక్టర్



కామారెడ్డి బ్యూరో ఆగస్టు 3(విజన్ఆంధ్ర)కామారెడ్డి జిల్లా తల్మడ్ల యార్డు వద్ద ఉన్న రైల్వే అండర్ బ్రిడ్జి (=ఖదీ) నెం. 569గాను తాత్కాలికంగా మూసివేయడానికి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అనుమతి మంజూరు చేశారు. ఈ మేరకు జూలై 31, 2026న ఉత్తర్వులు జారీ చేశారు.ముద్ఖేడ్ - మేడ్చల్ రైల్వే డబ్లింగ్ ప్రాజెక్టులో భాగంగా అండర్ బ్రిడ్జి విస్తరణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో, రెండు నెలల పాటు =ఖదీ నెం. 569గాను మూసివేసి, వాహనాలను =ఖదీ నెం. 570గా ద్వారా మళ్లించాలని నిర్ణయించారు.ఈ ప్రతిపాదనపై పోలీసు శాఖ, ఆర్ అండ్ బీ, రెవెన్యూ, జిల్లా పంచాయతీ అధికారుల నుంచి నివేదికలు తీసుకున్నారు. ప్రత్యామ్నాయ మార్గం ద్వారా ట్రాఫిక్ సజావుగా సాగుతుందని, శాంతిభద్రతల సమస్యలు తలెత్తవని పోలీసు శాఖ నివేదించింది. అలాగే ఆర్ అండ్ బీ, రెవెన్యూ శాఖలు కూడా ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపాయి.అయితే, గ్రామస్థులకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ అండర్పాస్ మార్గంలో అవసరమైన మరమ్మతులు చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి సూచించారు.రైల్వే అధికారులు మూసివేత సమయంలో బ్యారికేడ్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు, డైవర్షన్ సూచికలు ఏర్పాటు చేయడం, ప్రత్యామ్నాయ మార్గంలో ట్రాఫిక్‌ను సక్రమంగా నిర్వహించడం వంటి నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

### ప్రజావాణికి 142 పిర్యాదుల స్వీకరణ



మహబూబ్ నగర్ జిల్లా ప్రతినిధి ఆగస్ట్ 3(విజన్ ఆంధ్ర) ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.ఎల్.బి హరిప్రియ తో కలిసి అర్జిదారుల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జిదారుల సమస్యలను సావధానంగా విన్నారు. ప్రతి సమస్యను జాగ్రత్తగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ వారికి భరోసా ఇచ్చారు.అధికారులు ప్రజావాణి దరఖాస్తులను క్షుణ్ణంగా చదివి అర్థంచేసుకుని క్షేత్ర స్థాయిలో పరిశీలించి సత్వరం పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణిలో పంచాయతీరాజ్, మున్సిపల్, నీటిపారుదల, జిల్లా సంక్షేమం, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, భూ సర్వే రికార్డులు, గృహ నిర్మాణం, రోడ్డు రవాణా, పోలీస్, గిరిజన అభివృద్ధి శాఖ, విద్యుత్ శాఖ, విద్య, వైద్య ఆరోగ్యం , మైనింగ్, అటవీ, గ్రామీణ అభివృద్ధి, తదితర శాఖలకు సంబంధించిన మొత్తం 142 వినతులను అధికారులు స్వీకరించారు.ప్రజావాణి కార్యక్రమం అనంతరం జిల్లా సంక్షేమ శాఖ రూపొందించిన పౌష్టిక ఆహార అవగాహన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని, భూ సేకరణ ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్ రామ్ రెడ్డి, జెడ్. పి. సి. ఈ.ఓ, ఇంచార్జి డి. పి. ఓ వెంకట రెడ్డి, డి. ఆర్. డి.ఓ నరసింహులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

లిషాద్‌నగర్‌లో బీరప్ప దేవాలయాల ధ్వంసం ఘటనను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందె బాబయ్యలి రంగారెడ్డి బ్యూరో, ఆగష్టు03(విజన్ ఆంధ్ర):షాద్‌నగర్ పట్టణ శివారులోని ఫరూఖ్‌నగర్ సీఎస్‌కే విల్లా వద్ద ఉన్న బీరప్ప, యెల్లమ్మ, మహంకాళి దేవాలయాలు ధ్వంసమైన ఘటనను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందె బాబయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. బాధితులు, స్థానిక ప్రజలను కలిసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరాధ్య దైవాల ఆలయాలను ధ్వంసం చేయడం అత్యంత దురదృష్టకరమైన మరియు బాధాకరమైన ఘటన అని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు.దోషులు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకొని దేవాలయ భూములను ప్రహరీ గోడ ను నిర్మించాలని అన్నారు. బీజేపీ నాయకులు అందె బాబయ్య మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఫరూఖ్‌నగర్ ప్రాంతంలో దేవాలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించేందుకు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు.అంతేకాకుండా ధ్వంసమైన దేవాలయాలను యథాస్థితికి తీసుకువచ్చి పునర్నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టి, మత సామరస్యాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల ధ్వంసం ఘటనలో నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు పిల్లి శేఖర్, ఎస్పీ శివ, కిషోర్, లక్ష్మణ్ నాయక్, చిపిరి రవి, నక్కల వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ కార్మికుల పెండింగ్లో ఉన్న ఐదు నెలల జీతాలను విడుదల చేయకుంటే మిషన్ మిషన్ భగీరథ కార్యాలయం ముట్టడికి పిలుపునిచ్చిన కార్మికులు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)మిషన్ భగీరథ ఎవరెస్ట్ ఏజెన్సీ కార్మికులకు గత ఐదు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం తీవ్ర అన్యాయమని,వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు. అనంతరం లిమిషన్ భగీరథ కాంటాక్ట్ కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు, ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఆత్మకూరి చిరంజీవిలి మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు అందించే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న కార్మికులను ఇలా నిర్లక్ష్యం చేయడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.రోజువారీ జీవితాన్ని గడపడానికి కష్టపడుతున్న కార్మికులు వేతనాల కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడం అమానుషం అని తెలిపారు. కార్మిక కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాయని,తక్షణమే పెండింగ్‌లో ఉన్న ఐదు నెలల వేతనాలను విడుదల చేసి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నామని పేర్కొన్నారు. లేకపోతే మిషన్ భగీరథ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడం జరుగుతుందని హెచ్చరించారు. ముట్టడికి కొనసాగించడానికి కార్మికులు సిద్ధంగా ఉన్నారని,ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎవరెస్ట్ ఏజెన్సీ కార్మికులు శ్రీకాంత్, జయ కృష్ణ, విజయ్ కుమార్, జితేందర్, తిరుపతి, మారుతి, ప్రతాప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 3(విజన్ఆంధ్ర)సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష: నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ.ఎల్‌వోలు వెబ్‌సైట్‌లో ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగిపోతున్నాయనే ఫిర్యాదులు పెద్ద ఎత్తున అందుతున్నాయని తెలిపారు.అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని, యాదృచ్ఛికంగా ఓటర్ల వివరాలను పరిశీలించి అన్ని లోపాలను సరిదిద్దాలని ఆదేశించారు. అనంతరం తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు, సూపర్‌వైజర్లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు.అలాగే అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించిన మీటింగ్ మినిట్స్ ను పంపించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ కార్యాలయశీ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్. అదన కలెక్టర్ విక్టర్. అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. ట్రైనింగ్ కలెక్టర్ రవితేజ.తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

### అధికారులకు కలెక్టర్ అంకిత్ దిశానిర్దేశం దేశభక్తి గీతాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, శాఖల స్టాల్స్‌తో ఆకట్టుకునేలా వేడుకలు



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర)కొత్తగూడెం ప్రగతి మైదానంలో నిర్వహించనున్న 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను దేశభక్తి, జాతీయ గౌరవాన్ని ప్రతిబింబించేలా అట్టహాసంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు.సోమవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో నిర్వహించిన స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల సన్నాహక సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం జిల్లాకు అత్యంత ప్రతిష్ఠాత్మకమైన కార్యక్రమమని, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను నిర్ణీత గడువులో పూర్తి చేసి వేడుకలను విజయవంతం చేయాలని సూచించారు.ప్రగతి మైదానంలో ప్రధాన వేదికను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడంతో పాటు ప్రోటోకాల్‌కు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, స్వాతంత్య్ర సమరయోధులు, అధికారులు, విశిష్ట అతిథులు, మీడియా ప్రతినిధులు, విద్యార్థులు, ప్రజలకు ప్రత్యేక సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ప్రవేశ, నిష్క్రమణ మార్గాలను సక్రమంగా ఏర్పాటు చేసి బ్యారికేడ్లు, పార్కింగ్, సూచిక బోర్డులు, తాగునీటి సౌకర్యం, పారిశుద్ధ్యం, మొబైల్ టాయిలెట్లు వంటి అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని వాటర్‌ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. సౌండ్ సిస్టమ్, మైకులు, లైటింగ్, ఎల్ఈడీ స్క్రీన్లను ముందస్తుగా పరీక్షించి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.వేడుకల సందర్భంగా ఆరోగ్య శాఖ 108 అంబులెన్స్, వైద్య బృందాలు, ప్రథమ చికిత్స కేంద్రం, అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని, అగ్నిమాపక శాఖ అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఫైర్ టెండర్లను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ సూచించారు. పోలీసు శాఖ ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, భద్రతా ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించాలని, జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమాన్ని భారత ప్రభుత్వ ప్రోటోకాల్‌కు అనుగుణంగా అత్యంత గౌరవప్రదంగా నిర్వహించాలని స్పష్టం చేశారు.ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరువ చేసేలా జిల్లా ప్రగతి నివేదికను సిద్ధం చేయాలని తెలిపారు. వ్యవసాయం, ఉద్యానవనం, పశు సంవర్ధక, అటవీ, వైద్యం, విద్య, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం, ఆర్టీసీ తదితర శాఖలు తమ కార్యక్రమాలను ప్రతిబింబించేలా ఆకర్షణీయమైన ప్రదర్శన స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు.విద్యార్థులతో దేశభక్తి గీతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు, నాటికలు నిర్వహించి జాతీయ భావనను పెంపొందించేలా కార్యక్రమాలు రూపొందించాలని చెప్పారు. స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను గుర్తు చేసే అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.ప్రశంసా పత్రాల ప్రదానం కోసం శాఖల వారీగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, ఉద్యోగుల వివరాలను నిర్ణీత గడువులోగా సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖలు తమకు కేటాయించిన బాధ్యతలను సమయానికి పూర్తి చేసి సమన్వయంతో పనిచేసి జిల్లా ప్రజల్లో దేశభక్తి భావాన్ని మరింత పెంపొందించేలా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి, జిల్లా స్థాయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.అవసరమైతే దీనికి పవర్‌ఫుల్ ఫ్రంట్‌పేజ్ హెడ్‌లైన్స్ కూడా సిద్ధం చేయగలను.

## ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్‌లో ఉంచొద్దు

### సత్వర పరిష్కారమే అధికారుల లక్ష్యం కావాలి అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే



కరీంనగర్, విజన్ ఆంధ్ర ఆగస్టు 03 ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి,ఆర్డీవో షర్మిల, డీఆర్ఓ స్వామితో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారుఈ సందర్భంగా మొత్తం 212 దరఖాస్తులు అందగా, అత్యధికంగా కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 66, గృహ నిర్మాణ శాఖకు 44 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు.ప్రజావాణి దరఖాస్తులు, కోర్టు కేసులు అనవసరంగా పెండింగ్‌లో ఉండకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజలకు త్వరితగతిన న్యాయం జరిగేలా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

## సింగరేణిలో స్కౌట్స్ గైడ్స్ యూనిట్ లీడర్లకు రెండ్రోజుల శిక్షణా శిబిరం ప్రారంభం



కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర)సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్కౌట్స్ & గైడ్స్ యూనిట్ లీడర్లకు నిర్వహిస్తున్న రెండ్రోజుల శిక్షణా శిబిరం సోమవారం సింగరేణి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లోని చిల్డ్రన్స్ పార్క్‌లో ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జీఎం (పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ మరియు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ సెక్రటరీ కే. అజయ్ కుమార్ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పతాకాన్ని ఆవిష్కరించి శిబిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్స్ & గైడ్స్ ఉద్యమం విద్యార్థుల్లో దేశభక్తి, సేవాభావం, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణతో పాటు విపత్తుల సమయంలో ధైర్యంగా సేవలందించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని తెలిపారు. యువతను ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశంతో సింగరేణి యాజమాన్యం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రోత్సహిస్తోందని పేర్కొన్నారు.శిక్షణలో నేర్చుకున్న అంశాలను యూనిట్ లీడర్లు తమ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అందించి రాష్ట్రపతి, గవర్నర్ అవార్డులు సాధించేలా కృషి చేయాలని సూచించారు. మారుతున్న సామాజిక పరిస్థితుల్లో స్కౌట్స్ & గైడ్స్ శిక్షణ ఎంతో ఉపయోగకరమని, సింగరేణి పరిధిలోని అన్ని పాఠశాలల్లో స్కౌట్స్ & గైడ్స్ యూనిట్లను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్ మరియు సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ బి. శివకేశవరావు, అసిస్టెంట్ కమిషనర్ మండల శ్రీనివాస్, డీవైపీఎం కే. సునీల్ కుమార్, బీఎస్‌జీ కోఆర్డినేటర్ పి. సాయి నిరంజన్, వివిధ సింగరేణి పాఠశాలల స్కౌట్ మాస్టర్లు, రోవర్ స్కౌట్ లీడర్లు, సీనియర్ రోవర్ స్కౌట్లు తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల విద్యార్థుల గేటు ఆవరణలో నిరసన



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటూ, పాఠశాల సిబ్బంది తీరు పై నిరసనకు దిగారు.. పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఒక వాచ్‌మెన్, వంటగదికి చెందిన ఓ మహిళా సిబ్బంది తమను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆరోపించారు. అంతేకాకుండా, వారి నుండి తమ ప్రాణాలకు కూడా ముప్పు ఉందని విద్యార్థులు భయాందోళన వ్యక్తం చేశారు. సిబ్బంది తీరుతో విసిగిపోయిన విద్యార్థులు తరగతులు బహిష్కరించి పాఠశాల వెలుపలికి వచ్చి ఆందోళన చేపట్టారు. పాఠశాల ప్రధాన గేటు బయట నిరసన తెలిపిన విద్యార్థులు, అనంతరం హాస్టల్ ఆవరణలో బైఠాయించారు.నిరసన సమయంలో పాఠశాల సిబ్బంది అందించిన త్రాగునీటిని తీసుకోవడానికి విద్యార్థులు పూర్తిగా నిరాకరించారు.విద్యార్థుల ఆందోళన తీవ్రం కావడంతో విద్యార్థులను ఇబ్బంది పెడుతున్న ఆ వాచ్‌మెన్ మరియు వంటగది మహిళా సిబ్బందిని తక్షణమే విధుల నుండి తొలగిస్తామని సంబంధిత ప్రిన్సిపాల్ హామీ ఇచ్చారు. అధికారుల హామీతో విద్యార్థులు తమ ఆందోళనను విరమించారు విదార్థులు.

## తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలి

### అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్, ఆగస్టు 03 విజన్ ఆంధ్ర తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించాలని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ అన్నారు. ఈనెల 7 వరకు నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలకు సంబంధించిన పోస్టర్ ను అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గ్రామస్థాయిలో గర్భిణీలు బాలింతలు, కుటుంబ సభ్యులకు తల్లిపాల ఆవశ్యకతను వివరించాలని తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని ప్రతి ఒక్కరికి తెలియజేయాలని, ముర్రుపాలలోని రోగనిరోధక శక్తి వల్ల బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతాడని తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ సిబ్బంది ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులను సందర్శించి అక్కడి గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యంపై కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. పుట్టినప్పటి నుండి ఆరు నెలలు తప్పనిసరిగా తల్లిపాలు ఇవ్వాలని, రెండు సంవత్సరాల వరకు కొనసాగించాలనే విషయాన్ని తెలియజేయాలన్నారు. ముఖ్యంగా స్వయం సహాయక సభ్యులు, గ్రామ ప్రజాప్రతినిధుల సహకారంతో అవగాహన సమావేశ ఏర్పాటు చేసి తల్లిపాల ప్రాముఖ్యం వివరించాలని తెలిపారు.

## అసిఫాబాద్‌లో నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర)కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ ఆధ్వర్యంలోని నెహ్రూ యువ కేంద్రం, ఖ.దీ. అసిఫాబాద్ మరియు తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల (మహిళలు) సంయుక్తంగా "నషా ముక్త్ యువ ఫర్ వికసిత్ భారత్" కార్యక్రమంలో పాల్గొన్న ఆసిఫాబాద్ శాసన సభ్యురాలు శ్రీమతి కోవ లక్ష్మీ . ఈ సందర్భంగా మాట్లాడుతూ "వికసిత్ భారత్ కావాలంటే ముందు నషా ముక్త్ యువ ఉండాలి. మద్యం, డ్రగ్స్, తంబాకు లాంటి వ్యసనాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. చదువునే మీ నిజమైన నషాగా చేసుకోవాలి. క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలి"బి అని విద్యార్థినులకు పిలుపునిచ్చారు. ట్రైబల్ బాలికల విద్యకు తన వంతు సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిఫాబాద్ ఖుశ్రా శ్రీ అశోక్ ,ఐచ్రా రాథోడ్ నరేష్ , కళాశాల ప్రిన్సిపాల్ ఖ. శారద , దీ.జుఎ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ రవికుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.

# ప్రజావాణి వినతుల పరిష్కారంలో జాప్యానికి తావివ్వొద్దు

### జిల్లా కలెక్టర్ అంకిత్
### ప్రతి దరఖాస్తును గడువులోగా పరిష్కరించాలి
### అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర)ప్రజావాణి కార్యక్రమానికి వచ్చే ప్రతి వినతిని అత్యంత ప్రాధాన్యంతో పరిగణించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి ఏమాత్రం తావు ఉండకూడదని స్పష్టం చేశారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతితో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల ంుంచి వచ్చిన ప్రజల వినతులు, ఫిర్యాదులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజలు భూ వివాదాలు, రెవెన్యూ సమస్యలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి, పెన్షన్లు, గృహాల మంజూరు, తాగునీరు, విద్యుత్, మౌలిక వసతులు,



సామాజిక భద్రత తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి కార్యక్రమం ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు ప్రభుత్వం కల్పించిన అత్యంత కీలక వేదిక అని పేర్కొన్నారు. ప్రజల నుంచి అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, సమస్య స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, నిర్దేశిత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని, క్లిష్టమైన సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం ద్వారా సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని తెలిపారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి వినతిపై ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహించాలని, పరిష్కార స్థితిని పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి శాఖ బాధ్యతాయుతంగా స్పందించి ప్రభుత్వ సేవలను అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో అందించాలని అన్నారు. ప్రజలు వినతులతో పాటు అవసరమైన ఆధార పత్రాలను సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించేందుకు ప్రతి అధికారి కృషి చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు

## ఆయిల్ పామ్ రైతుల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం: జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఆగస్ట్ 3 (విజన్ ఆంధ్ర)జిల్లాలో ఆయిల్ పామ్ రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా హామీ ఇచ్చారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సంబంధిత శాఖల అధికారులు, ఆయిల్ పామ్ రైతులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తూ, జిల్లాలోని ఆయిల్ పామ్ తోటల మీదుగా వెళ్తున్న హైటెన్షన్, లోటెన్షన్ విద్యుత్ లైన్ల వల్ల షార్ట్ సర్క్యూట్‌ల కారణంగా అగ్నిప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉందని తెలిపారు. అలాగే ఆయిల్ పామ్ గెలలను కోసే కూలీల భద్రతకూ ముప్పు ఏర్పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు విద్యుత్ శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు సమన్వయంతో కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. జిల్లాలో ప్రస్తుతం 249 మంది రైతులకు చెందిన 1,090 ఎకరాల ఆయిల్ పామ్ తోటల్లో విద్యుత్ లైన్ల సమస్య ఉన్నట్లు అధికారులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. సమావేశంలో రైతులు యూరియా ఎరువులను ఏడాది పొడవునా అందుబాటులో ఉంచాలని, స్లాషర్లు, మల్చర్లు వంటి వ్యవసాయ యంత్రాలను పెద్ద ఎత్తున అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అడవి పందుల నుంచి లేత ఆయిల్ పామ్ తోటలను రక్షించేందుకు సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా అండర్‌గ్రౌండ్ డ్రిప్ ఇరిగేషన్‌కు ప్రస్తుతం అమలులో ఉన్న 12.5 ఎకరాల సీలింగ్ పరిమితిని తొలగించాలని, కస్టమ్ హైరింగ్ సెంటర్లను ఏర్పాటు



చేయాలని, రైతు క్షేత్రాల్లో ఉపాధి హామీ పథకం కింద కూలీలను అందుబాటులో ఉంచాలని కోరారు. తక్కువ నీరు ఇస్తున్న బోరుబావులు ఉన్నవారికి నీటిని నిల్వ చేసుకునేందుకు లైనింగ్‌తో కూడిన ఫార్మ్ పాండ్లను అధిక సంఖ్యలో మంజూరు చేయాలని కూడా అభ్యర్థించారు. రైతుల సమస్యలను ఓర్పుగా విన్న కలెక్టర్, జిల్లా స్థాయిలో పరిష్కరించగల అంశాలపై వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. విధానపరమైన, పాలనాపరమైన అంశాలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం ప్రత్యేకంగా కృషి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె. వేణుగోపాల్, విద్యుత్ శాఖ అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ చక్రవర్తి, ఫ్రీ యూనిక్ ఆయిల్ పామ్ కంపెనీ డైరెక్టర్ డాక్టర్ ప్రసాద్‌రావు, ఉద్యానవన శాఖ అధికారులు, ఆయిల్ పామ్ రైతులు పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్‌పై ప్రజల్లో నమ్మకాన్ని పెంచాలి

### జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి
### ఎల్‌నినో ప్రభావం, ప్రత్యామ్నాయ చర్యలపై ప్రజల్లో అవగాహన పెంచాలి

కడప,ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర)ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత, పారదర్శకతతో పాటు ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలని. "ఎల్‌నినో" వాతావరణ మార్పులు,ప్రత్యామ్నాయ చర్యలపై.రైతులు, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులనుఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సభాభవన్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి.. జేసీ డా. నిధి మీనా తోకలిసి ప్రజల నుంచి నేరుగా వినతిపత్రాలుస్వీకరించారు. అనంతరం అధికారులతో జిలా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజల నుంచి అందిన ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో పరిశీలించి వాస్తవ పరిస్థితులను తెలుసుకున్న తర్వాతే తగిన పరిష్కారం చూపాలని సూచించారు. అర్జీల పరిష్కారంలో జాప్యానికి తావులేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు. పిజిఆర్ఎస్ వ్యవస్థపై అధికారులు పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు. ప్రజల్లో పీజీఆర్ఎస్ ద్వారా పరిష్కరించిన ఫిర్యాదులపై ప్రజల అభిప్రాయం ప్రభుత్వానికి ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో పీజీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్ క్యూఆర్ కోడ్‌లను తప్పనిసరిగా ప్రదర్శించాలనిఆదేశించారుఅలాగే ప్రజలు తమ ఫిర్యాదుల స్థితిగతులను టోల్‌ఫ్రీ నంబర్ 1100కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చని తెలిపారు. తహసీల్దార్లు, శాఖాధిపతులు, పీజీఆర్ఎస్ సిబ్బంది ప్రజలకు



ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంపై ప్రజల్లో అవగాహన పెంచాలి. ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ చర్యలు, ఈ ఖరీఫ్ సీజన్‌లో ప్రత్యామ్నాయ సాగు విధానాలపై జిల్లా ప్రజలు, రైతుల్లో అవగాహన పెంచాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. వాతావరణ మార్పులు అనుగుణంగా పంటల సాగు, ప్రకృతి వ్యవసాయ విధానాలు, సేంద్రియ ఎరువుల వినియోగం, భూగర్భ జలాల సంరక్షణ, భూతాపాన్ని తగ్గించే చర్యలు, సాగు మరియు తాగునీటి పొదుపు వంటి అంశాలపై గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని రైతులు, ప్రజలకు విస్తృత స్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఇందుకోసం నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో మల్లికార్జునుడు, జెడ్పీ సీఈవో సుబ్రహ్మణ్యం, ఎస్డీసీ వెంకటపతి, డిప్యూటీ కలెక్టర్లు జాన్ ఇర్విన్, రంగస్వామి, శివ రామిరెడ్డి, డీఆర్డీఏ పీడీ రాజ్యలక్ష్మి, సమగ్ర శిక్ష ఏపీసీ అనురాధ, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి

రంగారెడ్డి బ్యూరో, ఆగష్టు03(విజన్ ఆంధ్ర ):షాద్‌నగర్ పట్టణ శివారులోని ఫరూఖ్‌నగర్ సీఎస్‌కే విల్లా వద్ద ఉన్న బీరప్ప, యెల్లమ్మ, మహంకాళి దేవాలయాలు ధ్వంసమైన ఘటనను మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, బీజేపీ నాయకులు అందె బాబయ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. బాధితులు, స్థానిక ప్రజలను కలిసి ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలుసుకొని సంఘటన స్థలాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ, ప్రజల ఆరాధ్య దైవాల ఆలయాలను ధ్వంసం చేయడం అత్యంత దురదృష్టకరమైన మరియు బాధాకరమైన ఘటన అని అన్నారు. భక్తుల మనోభావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని స్పష్టం చేశారు. దోషులు ఎవరైనా సరే వారిపై కఠిన చర్యలు తీసుకొని దేవాలయ భూములను ప్రహరీ గోడ ను నిర్మించాలని అన్నారు. బీజేపీ నాయకులు అందె బాబయ్య మాట్లాడుతూ గత కొన్ని రోజులుగా ఫరూఖ్‌నగర్ ప్రాంతంలో దేవాలయాలపై వరుసగా జరుగుతున్న దాడులు ప్రజల్లో తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ఘటనల వెనుక ఉన్న అసలు నిందితులను గుర్తించేందుకు సమగ్ర దర్యాప్తు నిర్వహించి, చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. అంతేకాకుండా ధ్వంసమైన దేవాలయాలను




థాస్థితికి తీసుకువచ్చి పునర్నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం, పోలీసులు పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టి, మత సామరస్యాన్ని కాపాడే విధంగా వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. దేవాలయాల ధ్వంసం ఘటనలో నిందితులపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సెలర్లు పిల్లి శేఖర్, ఎస్పీ శివ, కిషోర్, లక్ష్మణ్ నాయక్, చిపిరి రవి, నక్కల వెంకటేష్, బి ఆర్ ఎస్ నాయకులు, బీజేపీ నాయకులు,గ్రామ పెద్దలు, భక్తులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

# బాధితులకు సత్వర న్యాయమే లక్ష్యం.. గ్రీవెన్స్ డేలో 38 ఫిర్యాదులు స్వీకరణ

### ప్రతి ఫిర్యాదుపై చట్టపరంగా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎస్పీ ఆదేశం
### ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే గ్రీవెన్స్ డే ప్రధాన ఉద్దేశం

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర బ్యూరో):ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి వేగంగా పరిష్కరించాలనే లక్ష్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహిస్తున్న గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఈ సోమవారం మొత్తం 38 ఫిర్యాదులను స్వీకరించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల వినతులను స్వీకరించిన ఎస్పీ, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే తమ లక్ష్యమని తెలిపారు.



పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారునితో మర్యాదపూర్వకంగా వ్యవహరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి చట్టప్రకారం న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రీవెన్స్ డేలో అందిన ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ బాధితులకు సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని ఎస్పీ పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా వీలైనంత త్వరగా పరిష్కారం అందించేలా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ వేగవంతం చేయాలి

### ఓటరు జాబితా హేతుబద్ధీకరణ పకడ్బందీగా చేపట్టాలి
### జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్
### సమీక్షలో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

రాజన్న సిరిసిల్ల,ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర బ్యూరో):ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ ప్రక్రియను తక్షణమే పూర్తి చేయడంతో పాటు, ఓటరు జాబితా హేతుబద్ధీకరణను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి పాల్గొన్నారు. సమీక్ష సందర్భంగా సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, డిజిటలైజేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రతి జిల్లాలో ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ పురోగతితో పాటు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పనులను సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన ఓటర్లు వేర్వేరు పోలింగ్ కేంద్రాల్లో నమోదై ఉంటే, వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే ఓటరు జాబితాలోని డూప్లికేట్ నమోదులు, అనామలీలు, మ్యాపింగ్ సమస్యలు, ఏఎస్‌డీ అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఫోటో మిస్‌మ్యాచ్ ఉన్న ఓటర్ల వివరాలను ధృవీకరించి సరిచేయాలని బీఎల్‌వోలకు ఆదేశాలు జారీ చేశారు. బీఎల్‌వోలు, బీఎల్ఏలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని ఎన్నికల నిబంధనల మేరకు నిష్పాక్షికంగా పరిశీలించాలని పేర్కొన్నారు. అలాగే రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ ప్రక్రియపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్లు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్, ఎన్నికల విభాగం అధికారి రెహమాన్‌తో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన తల్లి ఆరోగ్యవంతమైన బిడ్డ

### తల్లిపాలే బంగారు భవిష్యత్తుకు బాట

అసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03.(విజన్ ఆంధ్ర)ఈరోజు తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రాజంపేట గ్రామపంచాయతీ అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట గ్రామపంచాయతీ సర్పంచ్ , తెలంగాణ వార్డు సభ్యుల ఫోరం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కన్వీనర్ గులాం జావిద్ , ×జణూ జణూా రేణుకా , సూపర్‌వైజర్ పెంటుబాయి , డా. కీర్తి , అంగన్‌వాడీ టీచర్లు వనిత, సునీత, సువర్ణ, రాజిని, శోభా మరియు సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల



ప్రాముఖ్యత, శిశువుల ఆరోగ్యంలో వాటి పాత్ర, మొదటి ఆరు నెలలు కేవలం తల్లిపాలే ఇవ్వాల్సిన అవసరం గురించి అవగాహన కల్పించారు. తల్లిపాలే శిశువుకు మొదటి టీకా, సంపూర్ణ పోషకాహారం అని వివరించారు.

## చదువుపై పూర్తి దృష్టి పెట్టాలి.. ప్రతి పాఠ్యాంశంపై పట్టు సాధించాలి: కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
### నాణ్యమైన భోజనం, నిల్వ సామగ్రి, విద్యార్థుల విద్యాభ్యాసంపై సమీక్ష

రాజన్న సిరిసిల్ల, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర బ్యూరో):సిరిసిల్ల పట్టణంలోని అర్బన్ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టోర్‌రూమ్‌లో బియ్యం, పప్పులు, గుడ్లు తదితర నిల్వ సామగ్రిని పరిశీలించి, ఉపాధ్యాయులు, సిబ్బంది హాజరుపై ఆరా తీశారు. తరగతి గదులను సందర్శించిన కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడి, మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నదా అని అడిగి తెలుసుకున్నారు. సైన్స్ పాఠ్యాంశానికి సంబంధించిన ప్రశ్నలు అడిగి విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులు చదువుపై ప్రత్యేక



శ్రద్ధ పెట్టాలని సూచించారు. ప్రతి సబ్జెక్టులోని అన్ని పాఠ్యాంశాలపై పూర్తి పట్టు సాధించాలని, ప్రణాళికాబద్ధంగా చదివితే భవిష్యత్తులో మంచి ఫలితాలు సాధించవచ్చని చెప్పారు. అలాగే విరామ సమయంలో ఆటలు ఆడి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని విద్యార్థులకు సూచించారు.

## ఎంఎస్ఎంఈ రుణాల విస్తరణకు సారథి ఫైనాన్స్ 11 కొత్త శాఖలు




హైదరాబాద్, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర): ఎంఎస్ఎంఈలకు రుణ సేవలు అందిస్తున్న ఎన్‌బీఎఫ్‌సీ సారథి ఫైనాన్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో 11 కొత్త శాఖలను ప్రారంభించినట్లు ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ ఏపీలో మచిలీపట్నం, మదనపల్లె, అమలాపురం, తాడేపల్లిగూడెం, నందిగామ, అనంతపురం, తుని, తెలంగాణలో ఆదిలాబాద్, నాగర్‌కర్నూల్, కొత్తగూడెం, సిద్ధిపేటలో శాఖలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వీటి ద్వారా సెక్యూర్డ్ బిజినెస్ లోన్స్, లోన్ అగైనెస్ట్ ప్రాపర్టీ సేవలను సూక్ష్మ, చిన్న వ్యాపారులు, స్వయం ఉపాధి వృత్తి నిపుణులకు అందించనున్నట్లు తెలిపారు. దేశ వ్యాప్తంగా మరో 50-60 శాఖలు ప్రారంభించడమే లక్ష్యమని వెల్లడించారు. భారత ఎంఎస్ఎంఈ రంగంలో సుమారు రూ. 44 లక్షల కోట్ల రుణాల కొరత ఉందని, స్థానిక అవసరాలకు అనుగుణంగా సేవలను విస్తరిస్తున్నామని తెలిపారు.

# వన మహోత్సవంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్

మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 03,(విజన్ ఆంధ్ర)మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 52 వ డివిజన్ లోని రాముని చెరువు వద్ద మున్సిపల్ కమిషనర్ అన్వేష్ ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో సోమవారం మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తో కలిసి ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతిఒక్కరు మొక్కలు నాటి ప్రకృతిని కాపాడాలని అన్నారు. వృక్షాలు



లేకపోవడం మూలంగానే వర్షాలు కురవడం లేదని తెలిపారు. ఎల్ నీనో ప్రభావం వల్ల రైతులు సైతం ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, డిప్యూటీ మేయర్ సల్ల రమ్య-మహేష్, కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, కార్పొరేటర్ తూముల నరేష్,మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, కార్పొరేటర్లు, మహిళా సంఘాల సభ్యులు , నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల హక్కుల సాధనకు కార్యాచరణ

## జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తే అభివృద్ధి సాధ్యం

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ కలెక్టర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అధికారులు



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో)సంక్షేమ పథకాలను అర్హులందరికీ వర్తింపజేస్తూ, జిల్లా అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తూ ప్రతి అధికారి సహకరించాలని కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. ఈ నెల ఆగస్టు 2న జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జన్మదినాన్ని పురస్కరించుకొని సోమవారం పలువురు జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది కలెక్టర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ కేక్ కట్ చేశారు. అధికారులు కలెక్టర్ కు పుష్పగుచ్చాలు అందజేసి శాలువాలతో సన్మానించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ అన్ని రంగాల్లో జిల్లా సమగ్ర అభివృద్ధి సాధించడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు చెప్పారు. తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ కృషిని ప్రశంసించారు. ముఖ్యంగా అక్షరాస్యతలో మెరుగైన ర్యాంకుతో జిల్లాను ముందుకు తీసుకెళ్లేందుకు నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలు ఆదర్శనీయమన్నారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాలను, వైద్య, విద్యాసంస్థలను ఆకస్మికంగా సందర్శిస్తూ అక్కడి సిబ్బంది పనితీరు మెరుగుపడేందుకు కలెక్టర్ చేస్తున్న ప్రయత్నం ఆశించిన ఫలితాలను ఇస్తోందన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా పలు రంగాల్లో రాష్ట్రంలో మెరుగైన స్థానంలో ఉండేందుకు తన వంతుగా కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు తామంతా సహకరించి అభివృద్ధిలో భాగస్వాములు అవుతామని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు తహసిల్దార్ లు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండపాకలో ఘనంగా పోచమ్మ బోనాల ఉత్సవం

### అమ్మవారికి బోనం సమర్పించిన తాజా మాజీ జడ్పీటీసీ అనంతుల అశ్విని ప్రశాంత్



కొండపాక, 03 ఆగస్టు 2026 (విజన్ ఆంధ్ర):సిద్దిపేట జిల్లా కొండపాక మండల కేంద్రంలో ముదిరాజ్ కులస్తుల ఆధ్వర్యంలో శ్రీ పోచమ్మ తల్లి బోనాల మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో కొండపాక మండల తాజా మాజీ జడ్పీటీసీ శ్రీమతి అనంతుల అశ్విని ప్రశాంత్ పాల్గొని, అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు. తమ ఆహ్వానాన్ని మన్నించి ఉత్సవానికి విచ్చేసిన తాజా మాజీ జడ్పీటీసీ అనంతుల అశ్విని ప్రశాంత్‌ను ముదిరాజ్ కుల పెద్దలు, సంఘ సభ్యులు ఘనంగా శాలువాతో సత్కరించి, గౌరవించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులసంఘం నాయకులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ ఐ ఆర్ డేటా నమోదు కార్యక్రమం సక్రమంగా నిర్వహించాలి ఎన్నికల అధికారి సుదర్శన్




సిద్దిపేట జిల్లా ప్రతినిధి03 ఆగస్టు సోమవారం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారాసమీక్షనర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ..బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో ఓటర్ల వివరాలు నమోదు చేసే సమయంలో అనేక పొరపాట్లు జరిగినట్లు గుర్తించామని, వాటి కారణంగా అర్హులైన ఓటర్ల పేర్లు జాబితా నుంచితొలగిపోతున్నాయనే ఫిర్యాదులు పెద్ద ఎత్తునఅందుతున్నాయని తెలిపారు. అందువల్ల బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా క్రాస్ వెరిఫై చేయాలని,యాదృచ్ఛికంగా ఓటర్ల వివరాలను పరిశీలించి అన్ని లోపాలనుసరిదిద్దాలనిఆదేశించారు. అనంతరం తప్పిదాలు గుర్తిస్తే సంబంధిత బీఎల్‌వోలు,సూపర్‌వైజర్లపైచర్యలుతీసుకుంటామని హెచ్చరించారు. పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియ ఇంకా పెండింగ్‌లో ఉందని, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకొని పనులను వేగవంతం చేయాలని సూచించారు. అలాగే అన్ని స్థాయిల్లో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించి ఎస్ఐఆర్ పురోగతిని వివరించిన మీటింగ్ మినిట్స్ ను పంపించాలనిఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం నుండి జిల్లా కలెక్టర్ కె. హైమావతి తదితరులు పాల్గొన్నారు.

**-అర్హులందరికీ ఇంటి స్థలం, హెల్త్ కార్డులు**
**-అధికారులకు, ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు**
**-త్వరలో అన్ని నియోజకవర్గాల్లో కమిటీలు**
**- టీయూడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా కార్యవర్గంలో తీర్మానాలు**



సంగారెడ్డి బ్యూరో :ఆగస్టు :03(విజన్ ఆంధ్ర)అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు వచ్చేవరకు నిరంతరం పోరాటం కొనసాగించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (టీ యూడబ్ల్యూజే-ఐజేయు) సంగారెడ్డి జిల్లా శాఖ తీర్మానించింది. జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన సదాశివపేట లో సోమవారం జిల్లా కార్యవర్గ తొలి సమావేశం జరిగింది. రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఏ కే పైసల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు నిత్యం ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చించారు. అంతేకాకుండా వాటి పరిష్కారానికి కార్యాచరణ రూపొందించారు. ఇంటి స్థలం, హెల్త్ కార్డు, యూనియన్ భవనం గురించి అధికారులను ప్రజా ప్రతినిధులను కలిసి వినతి పత్రాలను సమర్పించాలని తీర్మానించినట్టు జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ప్రకటించారు. సంగారెడ్డి తో పాటు , జహీరాబాద్, సదాశివపేట నారాయణఖేడ్ జోగిపేట పటాన్చెరు నియోజకవర్గాల్లో కమిటీలను ఏర్పాటు చేయాలని తీర్మానించారు. హత్నూర లో కూడా త్వరలో కమిటీ వేయనున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డు కోసం రాష్ట్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలని సమావేశం నిర్ణయించింది. మిగిలిన జర్నలిస్టులకు కూడా అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. కేబుల్ టీవీ జర్నలిస్టులకు తక్షణమే ఒక యూనిట్ అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్ మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు. క్రమశిక్షణ రాహిత్యాన్ని సహించేది లేదని అన్నారు. ప్రతి ఒక్కరు తమ వంతుగా ఇతరులను కలుపుకొని పోవాలని సూచించారు. మన ఐక్యతే మన విజయానికి సూత్రం అని చెప్పారు. జర్నలిస్టుల హక్కులను సాధించడానికిరాజీ లేని పోరాటం శరణ్యమని జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి ఈ సందర్భంగా అన్నారు. ఈ విషయంలో జర్నలిస్టులు సంఘటితంగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఐక్య ఉద్యమాల ద్వారానే జర్నలిస్టుల సంక్షేమం, అభివృద్ధి, వికాసం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. నాటి నుంచి నేటి వరకు జర్నలిస్టుల పక్షాన నికార్సుగా నిలబడి కొట్లాడుతున్న సంఘం గా టీయూడబ్ల్యూజే-ఐజే యు నిలుస్తుందని చెప్పారు. సంగారెడ్డి లో జరిగిన జిల్లా మహాసభను రాష్ట్రస్థాయిలో విజయవంతం చేసినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ కష్టపడితే ఏదో ఒక రోజు కచ్చితంగా గుర్తింపు వస్తుందని తెలిపారు. తన అనుభవాలను ఈ సందర్భంగా ఆయన వివరించారు. జిల్లా కోశాధికారి అన్వర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు ఆసిఫ్, ప్రధాన కార్యదర్శి బసవేశ్వర్, కోశాధికారి శ్రీధర్ జైన్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షుడు సిద్ధిక్ ,ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ చౌహాన్, ఉపాధ్యక్షుడు నజీర్, కోశాధికారి లక్ష్మణ్, రాష్ట్ర నాయకుడు బాసిత్, ఐజేయూ సభ్యుడు సిద్ధన్న పాటిల్, సదాశివపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు హాజీ, జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనాథ్, మతీన్,సత్యనారాయణ రెడ్డి, కిషోర్ మల్లేశం, సంయుక్త కార్యదర్శులు ఉల్లిగడ్డల శివకుమార్, శ్రీనివాస్ రెడ్డి, సుమన్ తో పాటు ఆర్గనైజింగ్ సెక్రటరీలు విల్సన్ ,ఆంజనేయులు ఉల్వల రాజు, సదాశివపేట జర్నలిస్టులు నరేష్ , విశ్వనాథ్‌జయ రాములు, లింగం, జహీరాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీనాజ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు 610 సార్లు విద్యుత్ నిలిపివేత..!

### స్టార్టర్లు, మోటార్లు కాలిపోతున్నాయని రైతుల ఆవేదన - అధికారులు వెంటనే స్పందించాలని విజ్ఞప్తి



వరంగల్ జిల్లా ప్రతినిధి ఆగష్టు03(విజన్ ఆంధ్ర):-వరంగల్ జిల్లా కేంద్రంలోని పర్వతగిరి మండలంలోని సోమారం, గోరు గుట్ట తండా పరిధిలోని చౌటపెల్లి సబ్‌స్టేషన్‌కు సంబంధించిన వ్యవసాయ విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజుకు సుమారు ఆరు నుంచి పది సార్లు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నారని, ప్రతి సారి 10 నుంచి 20 నిమిషాల పాటు కరెంట్ నిలిచిపోతుందని రైతులు చెబుతున్నారు. ఈ తరచూ విద్యుత్ అంతరాయాల కారణంగా వ్యవసాయ పంపుసెట్ల స్టార్టర్లు, మోటార్లు దెబ్బతింటున్నాయని, మరమ్మతులకు వేల రూపాయలు ఖర్చవుతోందని రైతులు వాపోతున్నారు. సాగునీటి సరఫరా కూడా అంతరాయం కలగడంతో పంటలకు నష్టం వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ అవసరాలకు నిరంతర, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా సంబంధిత విద్యుత్ శాఖ అధికారులు వెంటనే సమస్యను పరిశీలించి, తరచూ జరుగుతున్న విద్యుత్ నిలిపివేతలకు శాశ్వత పరిష్కారం చూపాలని రైతులు విజ్ఞప్తి చేశారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అవసరమైన సాంకేతిక చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సోమవారం సర్పంచ్ ఏర్పుల శ్రీనివాస్ యాదవ్, బానోతు దేవేందర్ నాయక్,బానోతు వీరన్న నాయక్, బానోతు సుధాకర్ నాయక్, ఆకుల భాస్కర్ గౌడ్ లావుడియా కిషన్ నాయక్ , బానోతు శ్రీకాంత్ నాయక్ , అజ్మీరా శ్రీను నాయక్, సీత రామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలి: జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



ఆదిలాబాద్, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర):ప్రజా ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించి త్వరితగతిన పరిష్కరించాలని, బాధితులకు న్యాయం చేయడమే పోలీసు శాఖ ప్రధాన బాధ్యత అని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు ముఖ్య కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే (ప్రజా ఫిర్యాదుల) కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆయన నేరుగా అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా విచారించి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా నిర్భయంగా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. ఈ రోజు కార్యక్రమంలో కుటుంబ కలహాలు, కేసుల వివరాలు, ఫోర్జరీ సమస్యలు, భార్యాభర్తల వివాదాలకు సంబంధించి మొత్తం 43 ఫిర్యాదులు అందాయి. బాధితుల సమస్యలను ఓర్పుగా విన్న ఎస్పీ, సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, మాదకద్రవ్యాల విక్రయాలు లేదా చట్టవ్యతిరేక చర్యలు జరుగుతున్నా ప్రజలు 8712659973 నంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారం అందించాలని ఎస్పీ కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీసీ కొండరాజు, ప్రజా ఫిర్యాదుల విభాగం అధికారి జైస్వాల్ కవిత, సిబ్బంది రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు వేగం పెంచాలి

### జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 3(విజన్ఆంధ్ర)జిల్లాలో అటవీ ప్రాంతాల్లో చేపట్టనున్న అభివృద్ధి పనులు, గిరిజనుల సంక్షేమానికి సంబంధించిన ప్రతిపాదనలు, అటవీ హక్కుల గుర్తింపు చట్టం (=శీఖీ=) కింద చేపట్టాల్సిన కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అటవీ శాఖాధికారి (డీఎఫ్‌వో)తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అటవీ ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గిరిజనుల అభ్యున్నతికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నాగిరెడ్డిపేట మండలం బొల్లారం గ్రామపంచాయతీ పరిధిలోని రామ్ తండా నుండి లింగోజిపల్లి గ్రామంలోని పోచమ్మ ఆలయం వరకు మెటల్ రోడ్డు నిర్మాణానికి అవసరమైన అనుమతులు, సంబంధిత అంశాలపై సమావేశంలో చర్చించారు. గాంధారి మండలంలోని వెంకటాపూర్ తండా, గండివేట్ తండా, హేమ్లానాయక్ తండాలలో అటవీ హక్కుల గుర్తింపు చట్టం (=శీఖీ=) కింద అర్హులైన గిరిజనులకు అటవీ ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసే అంశాన్ని సమీక్షించారు. అలాగే లింగంపేట మండలం రాంపల్లి తండాలో అర్హులైన ఎస్టీలకు ఇళ్ల నిర్మాణం, గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణం, ఐకేపీ భవన నిర్మాణం వంటి అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించి, సంబంధిత ప్రతిపాదనలను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనం కలెక్టర్ విక్టర్ . అదనపు స్థానిక సంస్థల కలెక్టర్ ఎన్ వై గిరి. సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల వృత్తాంతర శిక్షణ ఉపాధ్యాయులు శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి




ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3:(విజన్ ఆంధ్ర) గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో పనిచేస్తున్న గణిత, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులకు ఐదు రోజుల కెపాసిటీ బిల్డింగ్ & ఇంటిగ్రేటెడ్ టీచర్ ట్రైనింగ్ (వృత్తాంతర శిక్షణ) కార్యక్రమం సోమవారం జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, ఆసిఫాబాద్‌లో ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జాదవ్ అంబాజీ మరియు అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ (ఏసీఎంఓ) పి. ఉద్ధవ్ మాట్లాడుతూ, ప్రాజెక్ట్ ఆఫీసర్, ఐటిడీఏ ఆదేశాల మేరకు రెండో విడతలో ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో గణిత, ఫిజికల్ సైన్స్, సోషల్ స్టడీస్ బోధిస్తున్న ఉపాధ్యాయులకు ఈ శిక్షణను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో సబ్జెక్ట్ ఆధారిత బోధనా నైపుణ్యాల మెరుగుదల, సామర్థ్యాధారిత బోధన, అభ్యసన ఫలితాల సాధన, వినూత్న బోధనా పద్ధతులు, తరగతి గది నిర్వహణ, మూల్యాంకన విధానాలు, విద్యార్థి-కేంద్రీకృత బోధన, సామర్థ్యాధారిత అభ్యసన తదితర అంశాలపై సబ్జెక్టు నిపుణులు, డీఆర్పీలు ఉపాధ్యాయులకు శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని శిక్షణలో చురుకుగా పాల్గొని బోధనా నైపుణ్యాలను మరింత మెరుగుపరుచుకోవాలని డిప్యూటీ డైరెక్టర్ శ్రీ జాదవ్ అంబాజీ మరియు ఏసీఎంఓ పి. ఉద్ధవ్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమం ఈ నెల 7వ తేదీ వరకు కొనసాగుతుంది.

## రిమ్స్‌లో ఖాళీలను భర్తీ చేసి వైద్య సేవలను మెరుగుపరచాలి

### సీపీఎం నేత బండారు రవికుమార్



ఆదిలాబాద్, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర):రిమ్స్ ఆస్పత్రిలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించి, ఖాళీగా ఉన్న వైద్య పోస్టులను భర్తీ చేయాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బండారు రవికుమార్ డిమాండ్ చేశారు. రిమ్స్‌లోని సమస్యల అధ్యయనంలో భాగంగా సోమవారం సీపీఎం బృందం ఆస్పత్రిని సందర్శించింది. ఈ సందర్భంగా రవికుమార్ రోగులతో నేరుగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... రిమ్స్‌లో 5 ప్రొఫెసర్, 44 అసోసియేట్ ప్రొఫెసర్, 13 అసిస్టెంట్ ప్రొఫెసర్, 25 ట్యూటర్, 21 సీనియర్ రెసిడెంట్, 115 నర్సింగ్ ఆఫీసర్ పోస్టులతో పాటు పలు ఆర్ఎంవో పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. ఈ పోస్టులను వెంటనే భర్తీ చేస్తేనే ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందన్నారు. ఆస్పత్రిలోని 8 లిఫ్టులలో 2 మాత్రమే పనిచేస్తుండటంతో రోగులు, సిబ్బంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పీఎస్ఏ ఆక్సిజన్ ప్లాంట్, 125 కేవీఏ జనరేటర్, రెండు అంబులెన్సులు మూలనపడటం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. క్రిటికల్ కేర్ బ్లాక్‌ను ప్రారంభించినప్పటికీ సిబ్బందిని నియమించకపోవడంతో సేవలు అందుబాటులోకి రాలేదని విమర్శించారు. సూపర్ స్పెషాలిటీ విభాగంలో నెఫ్రాలజీ, న్యూరాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ సేవలను తక్షణమే ప్రారంభించాలని, పెరిగిన ఎంబీబీఎస్ సీట్లకు అనుగుణంగా ఫ్యాకల్టీని నియమించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వెంటనే రిమ్స్‌ను సందర్శించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, శానిటేషన్, సెక్యూరిటీ కార్మికుల వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేష్, నాయకులు అన్నమొల్ల కిరణ్, ఆర్. మంజుల, బొజ్జ ఆశన్న, ఆరిఫా తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి




ఆదిలాబాద్, ఆగస్టు 03(విజన్ ఆంధ్ర):ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారముల డిజిటలైజేషన్ ప్రక్రియను ఏమాత్రం ఆలస్యం చేయకుండా వెంటనే పూర్తి చేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. డిజిటలైజేషన్ ప్రక్రియ మొత్తాన్ని అత్యంత పారదర్శకంగా, ఎలాంటి తప్పులు దొర్లకుండా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఎస్ఐఆర్ డిజిటలైజేషన్ మరియు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ (రేషనలైజేషన్) ప్రక్రియలను ఆయన సమీక్షించారు. ఒకే కుటుంబానికి చెందిన సభ్యులకు వేర్వేరు పోలింగ్ కేంద్రాలలో ఓట్లు ఉంటే, వారందరినీ ఒకే పోలింగ్ కేంద్రం పరిధిలోకి తెచ్చేలా హేతుబద్ధీకరణ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఆర్డీఓ జగదీశ్వర్ రావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకురాలు నలంద ప్రియా, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎపి రైతులకు ప్రభుత్వం శుభవార్త

### ఖరీఫ్ పంటల బీమా గడువు పొడిగింపు

అమరావతి,ఆగస్ట్3(ఆర్ఎన్ఎ): రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రూ.1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు ఏపీ సర్కార్ వివరించింది

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదు దారుల నుండి 10 ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్



నాగర్ కర్నూల్ జిల్లా (విజన్ ఆంధ్ర) ఆగస్టు 03 సోమవారం : ఈ రోజు నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 10 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 07, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 03 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి: జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఆదిలాబాద్, ఆగస్టు 03(విజన్ ఆంధ్ర):ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, 'ప్రజావాణి' పోర్టల్‌లో నమోదయ్యే ప్రతి ఫిర్యాదును నిర్దిష్ట గడువులోగా పరిష్కరించడమే అధికారుల ప్రాథమిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ రాజర్షిషా స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన స్వయంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ రోజు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, పెన్షన్లు, ఉపాధి హామీ పథకం, భూభారతి సమస్యలకు సంబంధించి మొత్తం 109 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును గరిష్టంగా 30 రోజుల్లోపు పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మండల స్థాయిలో ఎంపీడీవోలు, తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి, సమస్యల పరిష్కారానికి తీసుకున్న చర్యలను నిర్ణీత సమయంలో ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఒకే



సమస్యపై ప్రజలు పదేపదే కలెక్టరేట్‌కు రాకుండా శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు రాజేశ్వర్, ఆర్.ఎస్. చిత్రు, డిఆర్ఓ స్రవంతి, ఏవో వర్ణతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భూ భారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న16 మందికి 15 నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03.( విజన్ ఆంధ్ర) కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా లోని15 మండలాల్లో భూభారతి ఆపరేటర్లుగా పనిచేస్తున్న16 మందికి 15 నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించి తమను ఆదుకోవాలని అన్నారు,తెలంగాణ రాష్ట్రంలో భూ సంబంధిత సేవలను ప్రజలకు మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం 2018 సంవత్సరంలో, ×ూ=మీా పోర్టల్ నిర్వహణ కోసం అధికారిక ఉత్తర్వులు జారీ చేసి, ప్రాజెక్టు ఆధారంగా ఖీఅవశ్రీఎ ంవఎష్ట్రఅఱఝశ్రీ క్ష్ఱటట (ఖీూ) ఉద్యోగులను నియమించింది. అప్పటి నుండి ఖీూ ఉద్యోగులు రెవెన్యూ శాఖ పరిపాటీలో నిరంతరాయంగా సేవలందిస్తూ ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్నారు, తెలంగాణ ప్రభుత్వ రెవెన్యూ శాఖలో విధులు నిర్వహస్తూ భూభారతి పోర్టల్ నిర్వహణతో పాటు భూ సంబంధిత సేవలను ప్రజలకు అందిస్తున్నారు. 2018 నుండి 2020 వరకు ×ూ=మీా పోర్టల్ నిర్వహణలో సమర్ధవంతంగా విధులు నిర్వహించిన ఖీూ ఉద్యోగులు, అనంతరం 2020లో ప్రారంభమైన ధరణి పోర్టల్ అమలులో కూడా అత్యంత బాధ్యతాయుతంగా సేవలందించారు,ప్రతి సంవత్సరం వెంటనే రెన్యూవల్ చేయాలని ఆపరేటర్ రాము డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారూ. 2016లో నియమితులైన మేము భూభారతి లో సేవలను ప్రతి ఏడాది రెన్యూవల్ చేస్తూ వచ్చారని, ఈ ఏడాది మాత్రం ఇంకా రెన్యూవల్ చేయలేదన్నారు. రాష్ట్రంలో612 మండలాల్లోని636 మంది ఉన్నారని అన్నారు,ఖీూ ఉద్యోగులు బకాయి వేతనాలు విడుదల చేసి రెన్యూవల్ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు.

## చట్టం చెప్పేవారే చట్టాన్ని ఉల్లంఘిస్తే..!

**బోర్డు లేని మెట్‌పల్లి పోలీస్ స్టేషన్**

**రూల్స్ సామాన్యులకేనా... అధికారులకు వర్తించవా..?**

**నిబంధనలకు విరుద్ధంగా పోలీసు వాహనాలు చర్యలు తీసుకోవాలని ప్రజల డిమాండ్**

మెట్‌పల్లి ఆగస్ట్ 03 (విజన్ ఆంధ్ర): చట్టాన్ని అమలు చేయాల్సిన పోలీసు శాఖే నిబంధనలను బేఖాతరు చేస్తే ప్రజలకు ఎలాంటి సందేశం వెళుతుందనే ప్రశ్నలు మెట్‌పల్లిలో వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన సామాన్యులపై కఠినంగా జరిమానాలు విధించే పోలీసులు, తమ వాహనాల విషయంలో మాత్రం అదే నిబంధనలను పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మెట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన కొన్ని వాహనాలు స్పష్టమైన రిజిస్ట్రేషన్ నంబర్ ప్లేట్లు, గుర్తింపు బోర్డులు లేకుండానే, వారి వాహనాలకు బ్లాక్ కలర్ స్టిక్కర్స్ వేసి రహదారులపై తిరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. చట్ట ప్రకారం ప్రతి వాహనానికి నిర్దేశిత నంబర్ ప్లేట్ తప్పనిసరి అయినప్పటికీ, చట్టాన్ని కాపాడాల్సిన శాఖే ఆ నిబంధనలను ఉల్లంఘిస్తోందని ప్రజలు మండిపడుతున్నారు. "సామాన్యుడు చిన్న తప్పు చేసినా వెంటనే చలానా... మరి అధికారుల తప్పులకు ఎవరు జవాబుదారీ?" అంటూ ప్రజలు




ప్రశ్నిస్తున్నారు. చట్టం ముందు అందరూ సమానమని చెప్పే ప్రభుత్వ యంత్రాంగం, తమ విషయంలో మాత్రం ప్రత్యేక మినహాయింపు కోరుతున్నట్లుగా పరిస్థితి కనిపిస్తోందని విమర్శిస్తున్నారు. ప్రజలకు ఆదర్శంగా నిలవాల్సిన పోలీసు శాఖ ముందుగా చట్టాన్ని గౌరవించాలని, నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న పోలీసు వాహనాలపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ జరిపి, అవసరమైతే శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. చట్టం సామాన్యుడికే కాదు... అధికారికీ ఒకటేనని నిరూపించాల్సిన బాధ్యత ఇప్పుడు పోలీసు శాఖపైనే ఉందని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

## రెవెన్యూ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 03,(విజన్ ఆంధ్ర);జిల్లాలో రెవెన్యూ శాఖకు సంబంధించిన ప్రజల దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూ భారతి, ప్రజావాణి, సీఎం ప్రజావాణి, రెవెన్యూ సదస్సులు, సదాబైనామా తదితర భూ సమస్యలకు సంబంధించిన దీర్ఘకాలిక పెండింగ్ దరఖాస్తులను ప్రత్యేక దృష్టితో త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మండలాల వారీగా పెండింగ్ దరఖాస్తుల వివరాలను తహసీల్దార్లను అడిగి తెలుసుకున్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి అన్ని దరఖాస్తులను పూర్తి చేయాలని, పరిష్కారం కాని వాటిని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. తిరస్కరించే దరఖాస్తులకు స్పష్టమైన కారణాలను నమోదు చేయాలని, ప్రజల వినతుల పరిష్కారంలో నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. భూముల సర్వే, రీ-సర్వే ప్రక్రియను నిబంధనల ప్రకారం



వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఇసుక అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు కట్టుదిట్టమైన నిఘా కొనసాగించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు 'మన ఇసుక వాహనం' యాప్ ద్వారానే ఇసుక విక్రయాలు జరిగేలా అధికారులు నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, డీఆర్వో రాథోడ్ రమేష్, ఆర్డీఓ దేవీదాస్, ఏడీ ల్యాండ్ సర్వే రికార్డ్స్ నరసింహమూర్తి, తహసీల్దార్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి బోనాల పండుగ



ఎల్బీనగర్ ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర): తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల్లో బోనాల పండుగకు ఎంతో గొప్ప చరిత్ర ఉందని, అనాదిగా వస్తున్న ఆచారాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, తెలంగాణ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రాంరెడ్డిలు పేర్కొన్నారు. సోమవారం ఎల్బీనగర్ నియోజకవర్గం కర్మాన్ ఘాట్ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన బోనాల ఉత్సవాల చెక్కుల పంపిణీ కార్యక్రమానికి వారు ఇరువురు ముఖ్యఅతిథిగా హాజరై చెక్కులను పంపిణీన అనంతరం వారు మాట్లాడుతూ... నగరంలో బోనాల ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అన్ని దేవాలయ కమిటీలకు నిధులు మంజూరు చేసిందని, బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని ఆలయ కమిటీలకు మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ సూచించారు. బోనాల పండుగ అంటేనే తెలంగాణ సంస్కృతిని సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్సవాలకు ప్రాధాన్యతనిస్తూ నిధులు విడుదల చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వజీర్ ప్రకాష్ గౌడ్, ఈవో శోభన్ బాబు, డివిజన్ అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, దేవాలయ కమిటీ మాజీ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కార్యాలయాలలో రాయితీ ధరపై పప్పు ధాన్యాలు

**జిల్లాలోని రైతులు ఆరుతడి పంటలను సాగు చేయాలి**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్**



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో)జోగులాంబ గద్వాల జిల్లాలో ఆత్మనిర్భర్ పథకం కింద పప్పు ధాన్యాలైన కందులు, మినుముల విత్తనాలు రాయితీ ధరపై జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. కందులలో పిఆర్ జి-176, డబ్ల్యూఆర్ జి-93, ఎల్‌ఆర్ జి-52, ఏఎస్ఎచ్‌ఏ (ఐసిపిఎల్-87119) రకాల విత్తనాలు, అలాగే మినుములలో విబిఎన్-8, విబిఎన్-10 రకాల విత్తనాలు జిల్లాలోని అన్ని మండల వ్యవసాయ కార్యాలయాలలో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ఈ ఆరుతడి పంటలను సాగు చేసి ఎల్ నినో ప్రభావాన్ని అధిగమించేందుకు ఈ విత్తనాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

## భూవివాదం నేపథ్యంలో ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్య హత్య!ముగ్గురు అరెస్ట్!

**నేరస్తులు బింగి కృష్ణయ్య, ఎల్లమ్మ, నాగమ్మలను అరెస్ట్ చేసి కోర్టుకు హాజరు పరిచిన పోలీసులు!**

**పెంట్లవెల్లి పోలీస్స్టేషన్లో విలేకరుల సమావేశంలో హత్యకు జరిగిన వివరాలను వెల్లడించిన నాగర్కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్**

కొల్లాపూర్ ఆగస్టు 3 : (విజన్ ఆంధ్ర)పెంట్లవెల్లి గ్రామంలో జులై 31వ తేదీ రోజు రాత్రి 8 గంటలకు జరిగిన ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్య హత్యకు సంబంధించిన వివరాలపై స్థానిక పెంట్లవెల్లి పోలీస్ స్టేషన్లో నాగర్ కర్నూల్ జిల్లా డిఎస్పి బుర్రి శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా డిఎస్పీ బుర్రి శ్రీనివాస్ మాట్లాడుతూ,పెంట్లవెల్లి మండల హెడ్ క్వార్టర్ లో తేదీ 31/ 7 / 26 రోజు రాత్రి 8 గంటల సమయంలో ఆర్ఎంపి డాక్టర్ మల్లయ్య హత్య జరిగింది. అయితే ఈ హత్య చేసిన వారు ఎవరని విచారణ జరిపితే, మల్లయ్య క్లినిక్ వద్ద ఉన్న సిసి ఫుటేజ్ లో నమోదైన వీడియో ప్రకారం,



పెంట్లవెల్లి గ్రామానికి చెందిన బింగి కృష్ణయ్య, బింగి ఎల్లమ్మ, బింగి నాగమ్మలుగా మేము గుర్తించడం జరిగింది అని, అయితే ఎందుకు ఈ హత్య చేశారనే కోణంలో వాళ్లను విచారణ చేపట్టగా, ఆర్ఎంపీ డాక్టర్ మల్లయ్యకు, నేరస్తులైన బింగి కృష్ణయ్యకు బింగి ఎల్లమ్మకు బింగి నాగమ్మలకు, మధ్యల గత కొన్ని సంవత్సరాల నుండి భూమి తగాదాలు ఉన్నాయని తేలింది అని, సుమారు 2016 సంవత్సరం నుండి, వీళ్ళ మధ్యలో భూతాగాధాలు నడుస్తున్నాయి అని, ఈ విషయంలో వీళ్ళపై 14 కేసుల వరకు పోలీస్ స్టేషన్లో నమోదు చేయబడ్డాయని, వీళ్ళ సమస్యలను గ్రామ పెద్దమనుషులు చాలాసార్లు పరిష్కరించడానికి చూశారని, పెద్దమనుషుల సమక్షంలో ఇరు వర్గాల వాళ్లు ఎప్పుడు కాంప్రమైస్ కాకుండా పోయారని, అంతటితో ఆగాకుండా కోర్టులో ఇరువర్గాల వాళ్ళు సివిల్ కేసులు వేసుకొని కోర్టు చుట్టూ తిరుగుతున్నారని, అయితే జులై 31 తారీకు రోజు, ఇరు వర్గాల వాళ్లు కోర్టుకు వెళ్లడంతో ఆరోజు కోర్టులో ఏం జరిగిందనే విషయంలో కోర్టులో వాళ్ల మధ్యన జరిగిన వాదోపవాదాలను దృష్టిలో పెట్టుకొని 31 రాత్రి పెంట్లవెల్లి గ్రామానికి చేరుకున్న తర్వాత పక్క పథకం ప్రకారం మేము ఆర్ఎంపీ డాక్టర్ను మల్లయ్య ను ఆయన క్లీనింగ్ వద్ద హత్య చేశామని నేరస్తులు ఒప్పుకోవడం జరిగిందని నాగర్కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ ప్రెస్మీట్లో తెలిపారు. నేరస్తులు బింగి కృష్ణయ్య ను, బింగి ఎల్లమ్మ ను, బింగి నాగమ్మలను ఆదివారం సాయంత్రం అరెస్టు చేసి రిమాండ్ కోసం కోర్టుకు హాజరు పరచడం జరిగిందని డీఎస్పీ తెలిపారు. అలాగే ఈ హత్యకు ప్రోత్సహించినటువంటి డిష్ శేఖర్ అనే వ్యక్తి అవుట్స్టాండింగ్ లో ఉన్నాడని అతని ఆచూకీ లభ్యం కాగానే అతనిపై కేసు నమోదు చేస్తామని డిఎస్పి బుర్రి శ్రీనివాసు తెలిపారు.

## న్యాయవాది మల్లయ్య హత్య ఘటనలో పోలీసుల నిర్లక్ష్యంపై చర్యలు తీసుకోవాలి!

**తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డి డిమాండ్!!**



కొల్లాపూర్ ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర) మూడు రోజుల క్రితం నాగర్ కర్నూల్ జిల్లా పెంట్లవెల్లి గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడు ,న్యాయవాది మల్లయ్య హత్యకు పోలీసుల నిర్లక్ష్యం ,,అలసత్వమే కారణమని తెలంగాణ బార్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబర్ హనుమంత్ రెడ్డి ఆరోపించారు. సోమవారం కొల్లాపూర్ బారు అసోసియేషన్ అధ్యక్షుడు భుజాల భాస్కర్ రెడ్డి తో పాటు అనుచర న్యాయవాదులతో కలిసి మల్లయ్య భౌతిక దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంట్లవెల్లి లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.,,ఆర్.ఎం.పి వైద్యుడు,, న్యాయవాది మల్లయ్యను దారుణంగా, అతి కిరాతకంగా హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునే సంఘటన ఆని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తెలిసిన విషయం ఏమిటంటే గత ఐదారు సంవత్సరాల నుండి భూమికి సంబంధించిన వైవిధ్యాలు వివాదాలు ఇద్దరి మధ్యన ఉన్నాయని, మల్లయ్య కు కోర్టులో జడ్జిమెంట్ అనుకూలంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ భూవివాదంపై మల్లయ్య గత పది సంవత్సరాల నుండి కూడా పోలీస్ స్టేషన్లను అప్రూచ్ కావడం జరుగుతుందని,నాకు ప్రాణహాని ఉందని స్థానిక పోలీస్ స్టేషన్ తో పాటు, అలాగే జిల్లా ఎస్పీకి సైతం ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ పోలీసు వాళ్ళ అలసత్యం, నిర్లక్ష్యం, జాప్యం వల్లనే వాళ్లు బరితెగించడం మూలంగానే మూడు రోజుల క్రితం ఆయనను దారుణంగా హత్య చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఒక ఫాస్ట్ ట్రాక్ కోర్టును ఏర్పాటు చేసి ఆరు నెలల లోపే ఈ కేసును పరిష్కరించాలన్నారు. ఈ కేస్ విచారణకు డిఎస్పి స్థాయి అధికారిని నియమించి ,విచారణ చేపట్టి దుండగులను కఠినంగా శిక్షించాలన్నారు. ఇలాంటి కేసులు మరొకసారి పునరావతం కాకుండా , ఒక మంచి సందేశం సమాజంలోకి వెళ్లాలన్నారు . ఈ హత్యకు పూర్తి బాధ్యత పోలీసుల అలసత్వమే కారణమని ఆయన ఆరోపించారు. పెంట్లవెల్లి పోలీసులపై తెలంగాణ డిజిపి స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం కొల్లాపూర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు భుజాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ.,శుక్రవారం రోజు రాత్రి న్యాయవాది మల్లయ్యను దారుణంగా హత్య చేయడం దారుణమని, ఈ హత్యను న్యాయవాదులమంతా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ హత్య రాష్ట్ర వ్యాప్తంగా సంచలనంగా మారిందని, ఈ హత్యకు పాల్పడిన దుండగులకు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో ఉన్న న్యాయవాదులు ఎవ్వరు కూడా వాళ్లకు కోర్టులో బెయిల్ పిటిషన్ ఇవ్వకుండా చూడాలని కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల తరపున ఆయన కోరడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మేము ప్రత్యేకంగా బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఒక తీర్మానంచేసి అట్టి కాపీని ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉన్న అందరి న్యాయవాదులకు పంపించి మృతుడు మల్లయ్యకు సరైన న్యాయం చేకూరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ బార్ అసోసియేషన్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

పెబ్బేరు ఆగస్టు3(విజన్ ఆంధ్ర)వనపర్తి జిల్లా అథ్లెటిక్స్ ఎంపిక పోటీల్లో జిల్లాస్థాయిలోప్రతిభ కనబర్చి, రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు మాస్టర్ మైండ్ స్కూల్ విద్యార్థులు ఎంపికయ్యారు. అండర్-6: లో అర్షిత్ 60 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం,అండర్-8: లో యశిత 200 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం అండర్-8:లో అక్షయ 60 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం అండర్-12: లో బాల శశ్వని 60 మీటర్ల పరుగు మరియు స్టాండింగ్ బ్రాడ్ జంప్ విభాగాల్లో ద్వితీయ స్థానం సాధించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి అర్హత సాధించారు. ఇట్టి విద్యార్థులు ఈనెల 7, 8 వ తేదీల్లో జె .ఎన్. స్టేడియం, హనుమకొండలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి గారు మరియు ఉపాధ్యాయులందరూ హృదయపూర్వకంగా అభినందించారు. పాఠశాల డైరెక్టర్ ఈర్లదిన్నె రంగారెడ్డి గారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలోనూ



అత్యుత్తమ ప్రతిభ కనబర్చి మన వనపర్తి జిల్లాకు మరియు పెబ్బేరు పట్టణానికి మంచి గుర్తింపును తీసుకురావాలని కొనియాడారు. విద్యార్థులందరూ వ్యక్తిగతమైనటువంటి క్రమశిక్షణతో, కఠోరమైనటువంటి సాధన చేసి, జాతీయస్థాయిలోను మరియు రాష్ట్రస్థాయిలో రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు

## జిల్లా ఎస్పీ సునీత రెడ్డి ని మర్యాదపూర్వకంగ కలిసిన కొత్తకోట నూతన ఎస్సై ఎం. విక్రమ్

### ప్రజల భద్రతే లక్ష్యంగా విధులు నిర్వహించాలి జిల్లా సునిత రెడ్డి,

కొత్తకోట ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): కొత్తకోట: కొత్తకోట పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం. విక్రమ్ సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ సునిత రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ, ప్రజల సమస్యల పరిష్కారంలో అప్రమత్తంగా వ్యవహరించాలని, ప్రతి ఫిర్యాదును బాధ్యతతో స్వీకరించి చట్ట ప్రకారం త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంపొందించేలా ప్రజల విశ్వాసాన్ని పొందే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎం. విక్రమ్ గతంలో మహబూబ్‌నగర్ జిల్లా మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ, తాజాగా బదిలీపై కొత్తకోట పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఇంతకుముందు కొత్తకోట ఎస్సైగా పనిచేసిన శివానందం బదిలీపై వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయానికి వెళ్లారు. ఈ సందర్భంగా నూతన ఎస్సై ఎం. విక్రమ్ మాట్లాడుతూ, ప్రజలకు స్నేహపూర్వక పోలీసింగ్ అందించేందుకు కృషి చేస్తానని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ పోలీసుశాఖకు సహకరించి నేరరహిత సమాజ నిర్మాణానికి భాగస్వాములు కావాలని కోరారు.

# డంపింగ్ యార్డు నిర్మించారు...

### జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో వాహనాల బహిరంగ వేలం విజయవంతం

**జిల్లా అటవీ అధికారి బాలామణి**



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, విజన్ ఆంధ్ర : జిల్లా అటవీ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 30న నిర్వహించిన వాహనాల బహిరంగ వేలం విజయవంతంగా పూర్తయిందని జిల్లా అటవీ అధికారి బాలామణి ఒక ప్రకటనలో తెలిపారు. వేలం ప్రక్రియలో మొత్తం 32 వాహనాలను విక్రయానికి ఉంచగా, వాటిలో 31 వాహనాలకు విజయవంతంగా వేలం జరిగిందని తెలిపారు. ఈ వాహనాల విక్రయం ద్వారా ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ అటవీ డివిజన్లకు కలిపి 4 లక్షల 46 వేల 260 రూపాయల ఆదాయం సమకూరిందని తెలిపారు. వేలంలో పాల్గొనేందుకు టెండర్ మొత్తం 96 దరఖాస్తు ఫారాల ను విక్రయించగా ఒక్కో దరఖాస్తు ఫారం ధర 590 రూపాయలు కాగా, వాటి ద్వారా 56 వేల 640 ఆదాయం సమకూరిందని తెలిపారు. ఈ వేలం ప్రక్రియను ప్రభుత్వ నిబంధనలు, మార్గదర్శకాలకు అనుగుణంగా పూర్తి పారదర్శకతతో నిర్వహించడం జరిగిందని, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం జరిగిందని తెలిపారు.

## సరండి గ్రామంలో లక్షల రూపాయల ప్రజాధనం వృధా.. పారిశుద్ధ్య నిర్వహణకు తీవ్ర ఆటంకం

వాంకిడి ఆగస్టు 3(విజన్ ఆంధ్ర) కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీలో గ్రామ పారిశుద్ధ్య నిర్వహణను మెరుగుపరచాలనే లక్ష్యంతో లక్షల రూపాయల ప్రజాధనంతో నిర్మించిన డంపింగ్ యార్డు ప్రస్తుతం ఉపయోగం లేక నిరుపయోగంగా దర్శనమిస్తోంది. గ్రామంలో రోజురోజుకూ పెరుగుతున్న ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు ఏర్పాటు చేసిన ఈ యార్డు, సరైన ప్రణాళిక లేకపోవడం వల్ల మూలన పడిపోయిందని గ్రామస్థులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డంపింగ్ యార్డు నిర్మాణం పూర్తయి చాలా కాలం గడిచినా, ఇప్పటి వరకు అక్కడ ఒక్క ట్రాక్టర్ చెత్త కూడా వేయలేదని,వేసిన తూతుమంత్రంగా అని స్థానికులు చెబుతున్నారు. కారణం ఒక్కటే. యార్డుకు వెళ్లేందుకు సరైన రహదారి లేకపోవడం. అంతేకాకుండా డంపింగ్ యార్డుకు వెళ్లే మార్గంలో కెనాల్ కాలువ అడ్డుగా ఉండటంతో చెత్త సేకరణ వాహనాలు అక్కడికి చేరుకునే పరిస్థితి పూర్తిగా లేకుండా పోయింది. కాలువపై వంతెన గానీ, కల్వర్టు గానీ లేకపోవడంతో డంపింగ్ యార్డు కేవలం నిర్మాణానికే పరిమితమైపోయింది. గ్రామంలో ప్రతిరోజూ ఇళ్ల నుంచి, దుకాణాల నుంచి, ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున చెత్త వెలువడుతోంది. ఈ చెత్తను శాస్త్రీయంగా వేరు చేసి డంపింగ్ యార్డుకు తరలించాల్సి ఉండగా, అందుకు అవకాశం లేకపోవడంతో గ్రామంలోని పలు ప్రాంతాల్లో తాత్కాలికంగా చెత్తను పేరుకుపోయేలా వేయాల్సి వస్తోందని గ్రామస్థులు చెబుతున్నారు. కొన్నిచోట్ల రహదారి పక్కన, మరికొన్ని చోట్ల ఖాళీ స్థలాల్లో చెత్త వేయడం వల్ల దుర్వాసన వెదజల్లడమే కాకుండా గ్రామ సౌందర్యం కూడా దెబ్బతింటోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో పరిస్థితి మరింత దారుణంగా మారుతోంది. పేరుకుపోయిన చెత్త వర్షపు నీటిలో కలిసిపోవడంతో మురుగు కాలువలు మూసుకుపోతున్నాయని, మురుగు నీరు రోడ్లపైకి వస్తోందని గ్రామస్థులు



చెబుతున్నారు. దీనివల్ల దోమలు, ఈగలు, విషపురుగులు విపరీతంగా పెరిగి ప్రజలు డెంగీ, మలేరియా, వైరల్ జ్వరాలు, ఇతర అంటువ్యాధుల బారిన పడే ప్రమాదం ఉందని ఆరోగ్యంపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సమాచారం. చెత్తను సేకరించిన తరువాత దాన్ని ఎక్కడ వేయాలనే సమస్య వారిని వెంటాడుతోందని స్థానికులు చెబుతున్నారు. డంపింగ్ యార్డు ఉన్నప్పటికీ ఉపయోగించుకోలేని పరిస్థితి ఉండటంతో తాత్కాలిక ప్రదేశాలను ఆశ్రయించాల్సి వస్తోందని పేర్కొంటున్నారు. ఇది పారిశుద్ధ్య నిర్వహణపై ప్రతికూల ప్రభావం చూపుతోందని అంటున్నారు. గ్రామస్థుల అభిప్రాయం ప్రకారం.. డంపింగ్ యార్డు నిర్మాణానికి ముందు సంబంధిత అధికారులు స్థలాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని అంటున్నారు. యార్డుకు వెళ్లే మార్గం ఉందా? మధ్యలో కాలువ ఉందా? వాహనాలు తిరిగేందుకు అవకాశం ఉందా? వంటి ప్రాథమిక అంశాలను పరిశీలించకుండా నిర్మాణం చేపట్టడం వల్లే నేడు లక్షల రూపాయల ప్రజాధనం వృథా అయిందని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం గ్రామాలను పరిశుభ్రంగా

ఉంచేందుకు స్వచ్ఛ భారత్ మిషన్, పల్లె ప్రగతి వంటి కార్యక్రమాల ద్వారా భారీగా నిధులు కేటాయిస్తోంది. ప్రతి గ్రామంలో ఘన వ్యర్థాల నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. అయితే సరండి గ్రామంలో మాత్రం నిర్మించిన మౌలిక వసతి ప్రజలకు ఉపయోగపడకపోవడం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు. అభివృద్ధి పనులు కేవలం నిర్మాణాలతో ముగియకుండా, వాటి వినియోగానికి అవసరమైన అన్ని



సౌకర్యాలు కల్పించినప్పుడే ప్రజాధనం సద్వినియోగం అవుతుందని వారు పేర్కొంటున్నారు. డంపింగ్ యార్డు ప్రస్తుతం పిచ్చి మొక్కలతో కప్పుకుపోయి, ఎవరూ ఉపయోగించని నిర్మాణంగా మారిందని గ్రామస్థులు చెబుతున్నారు. సమయానికి వినియోగంలోకి తీసుకురాకపోతే భవిష్యత్తులో నిర్మాణం కూడా దెబ్బతినే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే డంపింగ్ యార్డును సందర్శించి పరిస్థితిని పరిశీలించాలని, కెనాల్ కాలువపై వంతెన లేదా కల్వర్టు నిర్మించి, శాశ్వత రహదారి ఏర్పాటు చేయాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. అవసరమైతే ప్రత్యేక నిధులు మంజూరు చేసి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కోరుతున్నారు. అలా చేసినప్పుడే గ్రామంలో చెత్త నిర్వహణ వ్యవస్థ సక్రమంగా అమలై, పరిశుభ్రమైన వాతావరణం నెలకొంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాభివృద్ధి అంటే కేవలం భవనాలు నిర్మించడం మాత్రమే కాదు, అవి ప్రజలకు ఉపయోగపడేలా చేయడం కూడా అంతే ముఖ్యమని గ్రామ పెద్దలు అంటున్నారు. సరండి గ్రామ డంపింగ్ యార్డు ఉదంతం భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి పనులకు ఒక గుణపాఠంగా నిలవాలని వారు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు, మండల అధికారులు, గ్రామపంచాయతీ పాలకవర్గం, సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకుని డంపింగ్ యార్డును పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని గ్రామ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేదంటే లక్షల రూపాయలతో నిర్మించిన ఈ డంపింగ్ యార్డు ప్రజాధనం వృథాకు నిదర్శనంగా మిగిలిపోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**- ప్రజల సమస్యల పరిష్కారానికి అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలి - కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**



కామారెడ్డి బ్యూరో ఆగస్ట్ 3(విజన్ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ప్రజావాణిలో స్వీకరించే ప్రతి వినతిని నిర్దేశిత గడువులోగా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి మొత్తం 80 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. భూ సమస్యలు, రెవెన్యూ అంశాలు, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, ఉపాధి, ఇతర శాఖలకు సంబంధించిన వినతులను ప్రజలు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ప్రజావాణి అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా అధికారులు, రెవెన్యూ డివిజనల్ అధికారులు (ఆర్డీవోలు), తహసీల్దార్లతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అందిన ప్రతి దరఖాస్తు పురోగతిని పరిశీలించి, శాఖల వారీగా బాధ్యతాయుతంగా చర్యలు చేపట్టి, ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రాధాన్యత క్రమంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. అలాగే, చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి ద్వారా ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్.వై. గిరి, జడ్పీ సీఈవో చందర్, డిప్యూటీ కలెక్టర్ రవితేజ, జిల్లా అధికారులు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత ఫౌండేషన్ కోర్స్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు

గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ బీసీ స్టడీ సర్కిల్ లో డిగ్రీ పూర్తి చేసిన నిరుద్యోగ యువతకు ప్రభుత్వ ఉద్యోగాల సాధన లక్ష్యంగా 125 రోజుల ఉచిత ఫౌండేషన్ కోర్స్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు బీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ రాములు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఈబీసీ వర్గాలకు చెందిన డిగ్రీ ఉత్తీర్ణులైన అభ్యర్థులు అర్హులన్నారు. జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు www.tgbcstudycircle.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో ఈనెల 14వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఎంపికైన అభ్యర్థుల జాబితాను ఆగస్టు 18న విడుదల చేయనున్నట్లు, ఆగస్టు 20 నుంచి 24 వరకు ధ్రువపత్రాల పరిశీలన నిర్వహించి, ఆగస్టు 25 నుంచి కోచింగ్ ప్రారంభం కానుందని వివరించారు. అభ్యర్థులు గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుంచి ఏదైనా డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, గ్రామీణ ప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.1.50 లక్షల లోపు, పట్టణ ప్రాంత అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం రూ.2.00 లక్షల లోపు ఉండాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం 40 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఈ ఫౌండేషన్ కోర్స్‌లో గ్రూప్-I, గ్రూప్-II, గ్రూప్-III, గ్రూప్-IV, బ్యాంకింగ్, స్టాఫ్ సెలెక్షన్ కమిషన్, రైల్వే రిక్రూట్‌మెంట్ బోర్డ్, పోలీస్ రిక్రూట్‌మెంట్ తదితర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ నియామక పరీక్షలకు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. కోచింగ్ కాలంలో అభ్యర్థులకు ప్రతి నెల రూ.1,000 చొప్పున బుక్ ఫండ్, రవాణా భత్యంగా స్టైపెండ్ అందజేయనున్నట్లు తెలిపారు. మొత్తం సీట్లలో 75 శాతం బీసీ అభ్యర్థులకు, 25 శాతం ఇతర వర్గాల అభ్యర్థులకు కేటాయించనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ ఉద్యోగాల సాధనకు ఇది మంచి అవకాశమని, అర్హులైన నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని నిర్ణీత గడువులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాల కోసం 08546-293022, 9908560268 ఫోన్ నంబర్ల లో సంప్రదించాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో "విజన్ ఆంధ్ర" విలేఖరి సత్యానందం మృతి

**బోనకల్ వద్ద రెండు బైకులు ఢీకొనడంతో స్పాట్‌లోనే చనిపోయిన విలేఖరి.. గ్రామంలో విషాదఛాయలు..**









ఖమ్మం, బోనకల్, ఆగస్ట్ 03,విజన్ ఆంధ్ర: విలేఖరి మరణం లోకానికి తీరని లోటు. "విజన్ ఆంధ్ర" పత్రిక విలేఖరి మందా సత్యానందం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందారు. ఖమ్మం జిల్లా బోనకల్ మండలం గోవిందపురం ఎల్ గ్రామానికి చెందిన సత్యానందం సోమవారం సాయంత్రం బైక్ పై వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. బోనకల్ బ్రిడ్జి – రావినూతల వైపు ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు బలంగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో సత్యానందం తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించేలోపే స్పాట్‌లోనే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. సత్యానందం మృతి వార్త తెలియడంతో గోవిందపురం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, విలేఖరి మిత్రులు కన్నీరుమున్నీరు అవుతున్నారు.

"విజన్ ఆంధ్ర" యాజమాన్యం నరేందర్ ,మహేష్ సత్యానందం మృతికి తీవ్ర సంతాపం తెలియజేశారు. ఆయన జర్నలిజంలో నిబద్ధతతో పనిచేసేవారని, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి అని కొనియాడారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. సత్యానందం ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నాం. కుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సానుభూతి.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి జిల్లా కలెక్టర్ కె హరిత..



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3,( విజన్ ఆంధ్ర) ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ లోకల్ బాడీ యువరాజ్ మార్మాట్ అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ఎం డేవిడ్ జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు తో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. జిల్లాలోని లింగాపూర్ మండలం పిట్టగూడ గ్రామానికి చెందిన వాళ్ళం వర్షాకాలం తాగునీరు అందడం లేదు తాగు నీరు అందించడం కోసం దరఖాస్తు పెంచికల్ పేట్ మండల కేంద్రాశీలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 108 ఏర్పాటు చేయటం కోసం అర్జి సమర్పించారు రెబ్బెన మండలంలోని దేవలగూడ గ్రామంలో యూటర్న్ మూసివేయడం వాళ్ళ ప్రజలు ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ యొక్క యూటర్న్ తక్షణమే ప్రారంభించాలని దరఖాస్తు సమర్పించారు దహేగాం మండలం కమ్మర్‌పల్లి గ్రామానికి చెందినా సజ్జాత్ అలీ ఖాన్ ముత్తతది భూమి 5 గురు కుమారులు ఒ కుమార్తెలు 8 మంది భాగం ఉన్నదున కమ్మర్‌పల్లి గ్రామా శివారులో సర్వే నెం. 21లో గల 12.2320 ఎకరాల భూమి విరాసత్ హక్కుల పట్టా మార్పిడిని నిలిపివేయాలని దరఖాస్తు కెరమెరి మండలం సాంగ్వి గ్రామచెందినా మొహర్లె రమేష్ సాంగ్వి గ్రామములో 2024 లో మంజూరైన జజ రోడ్డు పనులు పూర్తి చేసినందుకుగాను రావలసిన పేమెంట్ (బకాయిలు) ఇప్పించాలని వినతి వాంకిడి మండలం గోయాగం గ్రామంలోని తెలంగాణా మహారాష్ట్ర అంతర్ రాష్ట్ర సరిహద్దులో నాగదేవత భీమన్న గుడి జాతీయ రహదారిలో ఉన్న బోర్ వెల్ తలగించారు మళ్ళీ బోర్ వెల్ వేయుటకు దరఖాస్తు రెబ్బెన మండలం గంగాపూర్ గ్రామానికి చెందిన పుల్లుభాయి ఒ ఎకురాల భూములో పారెస్ట్ అధికారులు మొక్కలు పెడుతామని బెదిరిస్తునారు కావున జాయింట్ సర్వే చేసి కొత్త పట్టా ఇప్పించగలరు అని దరఖాస్తు రెబ్బెన మండలం గోలేటి గ్రామానికి చెందినా జరుపుల జుమ్లి భాయి నా భర్త మరణించాడునా భర్త పేరు మీద ఉన్న అటవీ భూమి హక్కు పత్రము మార్పుట గురించి దరఖాస్తు సిర్పూర్ మండలం మహాగావ్ గ్రామానికి చెందిన రాము రైతు భరోసా నిధులు జమచేయడం కోసం దరఖాస్తు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి అర్జీలకు అత్యంత ప్రాధాన్యం

**అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఆదేశం**

**కలెక్టరేట్‌లో 50, ఆర్‌డీవో కార్యాలయంలో 2 దరఖాస్తుల స్వీకరణ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర) : జిల్లా ప్రజావాణితో పాటు సీఎం, జిల్లా మంత్రి ప్రజావాణిల నుంచి వచ్చిన అర్జీల పరిష్కారానికి అధికారులు అత్యంత ప్రాధాన్యమివ్వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్‌తో కలిసి ప్రజల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఎఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించి, ఆ సమాచారాన్ని దరఖాస్తుదారులకు అందించడంతో పాటు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఒకవేళ ఫిర్యాదు తమ శాఖ పరిధిలోనిది కాకపోతే వెంటనే సంబంధిత శాఖకు లేఖ పంపాలని సూచించారు. నిబంధనల ప్రకారం పరిష్కరించలేని వినతుల వివరాలను దరఖాస్తుదారునికి స్పష్టంగా తెలియజేయాలని, దస్త్రాలను తమ వద్ద పెండింగ్‌లో ఉంచుకోవద్దని స్పష్టం చేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 50 దరఖాస్తులు రాగా, ఆర్‌డీవో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణికి 2 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో యాదయ్య, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఎన్. తిరుపతయ్య, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మేము మీ పోలీస్..!

**20 లక్షల విలువైన 102 మొబైల్స్ బాధితులకు అందజేత.**

**సంవత్సర కాలంలో 1846 మొబైల్స్ రికవరీ.**

**ప్రజల భద్రత, రక్షణలో రాత్రింబవళ్లు పోలీసు పని చేస్తుంది.**

**అత్యాశకు, దురాశకు పోతే సైబర్ మోసం తప్పదు.**

**సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ**



సూర్యాపేట ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర): ప్రజల భద్రత, రక్షణలో రాత్రింబవళ్లు పోలీసు పని చేస్తుందని సూర్యాపేట జిల్లా ఎస్పి కె నరసింహ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సెల్ ఫోన్ రికవరీ మేళా ఏర్పాటు చేసి జిల్లాలో ప్రజలు వివిధ రూపాల్లో పోగొట్టుకున్న సుమారు 20 లక్షల రూపాయల విలువ గల 102 ఫోన్ల ను గుర్తించి రికవరీ చేసి ఎస్పీ చేతుల మీదుగా 14వ సారి సంబంధిత మొబైల్ ఫోన్ల యజమానులకు భాదితులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అజాగ్రత్తగా నిర్లక్ష్యంగా ఉంటే నష్టాలు తప్పవు, అప్రమత్తంగా ఉండాలి సురక్షితంగా ఉండాలి అన్నారు, అత్యాశకు పోయి, ఆదమరిచి ఉన్నా సైబర్ మోసగాళ్లు ఆర్థిక నష్టం కలిగిస్తారు అన్నారు. సాంకేతికత అభివృద్ధి చెందినది, రవాణాలో వేగం పెరిగింది వీటితో అదే స్థాయిలో సైబర్ మోసాలు రోడ్డు ప్రమాదాలు కూడా పెరుగుతున్నాయి వీటిని తగ్గించాలంటే అవగాహన అప్రమత్త మార్గం అన్నారు.ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే సిఈఐఆర్ పోర్టల్ https://www.ceir.gov.in నందు నమోదు చేసుకోవాలి, మొబైల్ ను బ్లాక్ చేసి, మీ సేవా ద్వారా ధరఖాస్తు సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసు శాఖ కృత నిచ్చయంతో పని చేసి ఈరోజు పెద్దమొత్తంలో ఫోన్స్ రికవరీ చేసి ఇక్కడ భాదితులకు అందించడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ,ఐటి కోర్ ఆర్ఎస్ఐ రాజశేఖర్, ఐటి కోర్ సిబ్బంది, పోలీస్ సైబర్ వారియర్స్, మొబైల్ పోగొట్టుకున్న బాధితులు ఉన్నారు.

## గర్భిణీలకు పౌష్టికాహారం, చిన్నారులకు బాలామృతం పంపిణీ చేసిన కౌన్సిలర్ రాధా చిన్ని కృష్ణ

అయిజ ఆగస్టు 3( విజన్ ఆంధ్ర): జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మున్సిపాలిటీ 10వ వార్డు కౌన్సిలర్ రాధా చిన్న కృష్ణ, అంగన్వాడీ టీచర్లు గర్భిణీలు, చిన్నారుల సంక్షేమమే లక్ష్యంగా సోమవారం దుర్గా నగర్ కాలనీలో గర్భిణీలకు (కోడిగుడ్లు) పౌష్టికాహారం, చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ రాధా చిన్న కృష్ణ అంగన్వాడీ టీచర్ కు పలు సూచనలు చేశారు. గర్భిణీలు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు, పౌష్టికాహారం, ఆరోగ్య పరీక్షలు తదితర విషయాల గురించి ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలన్నారు. అలాగే ప్రసవాలు (డెలివరీలు) ప్రభుత్వ ఆసుపత్రిలో చేయించుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులకు చదువుతోపాటు పౌష్టికాహారం అందిస్తూ వారి ఎదుగుదల పై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ,ఆరోగ్య కార్యకర్త భాగ్యమ్మ,కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# మల్లాపూర్ అక్రమ వెంచర్‌కు ఎవరి అండ..?

# నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్లాట్ల విక్రయాలు..!




సంగారెడ్డి బ్యూరో , ఆగస్టు : 3(విజన్ ఆంధ్ర ) : సంగారెడ్డి జిల్లా కేంద్రానికి సమీపంలోని మల్లాపూర్ గ్రామ పరిధిలో వెలసిన ఓ అక్రమ వెంచర్ చుట్టూ తీవ్ర వివాదాలు నెలకొన్నాయి. డీటీసీపీ , వంటి తప్పనిసరి అనుమతులు లేకుండానే ప్లాట్లను విక్రయిస్తూ అమాయక ప్రజలను మభ్యపెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇదంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వెంచర్‌కు సంబంధించిన ప్రచారంలో అన్ని సౌకర్యాలు, భవిష్యత్‌లో భారీ అభివృద్ధి, పెట్టుబడులకు బంగారు అవకాశం అంటూ ఆకర్షణీయమైన ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, వాస్తవానికి చట్టబద్ధమైన అనుమతులు లేకపోవడం కొనుగోలుదారులను ఆందోళనకు గురిచేస్తోంది. లక్షల రూపాయలు వెచ్చించి ప్లాట్లు కొనుగోలు చేసిన తర్వాత సమస్యలు ఎదురైతే బాధ్యత ఎవరిది? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. స్థానికుల సమాచారం ప్రకారం, గత కొంతకాలంగా ఈ వెంచర్‌లో యథేచ్ఛగా ప్లాట్ల విక్రయాలు కొనసాగుతున్నా సంబంధిత శాఖల అధికారులు ఇప్పటివరకు ఎలాంటి కఠిన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. అధికారులు మౌనం పాటించడం వెనుక ఏదైనా ఒత్తిడి ఉందా? లేక అక్రమాలకు అండదండలు లభిస్తున్నాయా? అనే చర్చ సాగుతోంది. రెవెన్యూ, పంచాయతీరాజ్, రిజిస్ట్రేషన్ శాఖలు సంయుక్తంగా విచారణ జరిపి వాస్తవాలను వెలికితీయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ లేఅవుట్ల పేరుతో ప్రజల కష్టార్జిత సొమ్ము దోచుకునే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారుల దృష్టికి విషయం వెళ్లడంతో జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) మల్లారెడ్డి స్పందించారు. మల్లాపూర్ వెంచర్‌పై వచ్చిన ఫిర్యాదులు, ఆరోపణలపై సమగ్ర విచారణ నిర్వహించి, నిబంధనల ఉల్లంఘన జరిగినట్లు తేలితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. వెంచర్‌కు అవసరమైన అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, గ్రామ పంచాయతీ అనుమతులు తదితర అంశాలను పరిశీలించి నివేదిక సిద్ధం చేయనున్నట్లు అధికారులు వెల్లడించారు. ప్రజలు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే ప్లాట్లు కొనుగోలు చేయాలని సూచించారు. అధికారుల విచారణలో వాస్తవాలు వెలుగులోకి వస్తే అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని డీపీవో మల్లారెడ్డి స్పష్టం చేశారు. స్థానికులు కూడా ఈ వ్యవహారంలో పూర్తి స్థాయి దర్యాప్తు నిర్వహించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

**- ప్రజాదివాస్‌లో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్**



భూపాలపల్లి జిల్లా:3 ఆగస్టు (విజన్ ఆంధ్ర ) : భూపాలపల్లి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజాదివాస్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి మొత్తం 15 ఫిర్యాదులు స్వీకరించారు. ప్రతి ఫిర్యాదును ఎస్పీ శ్రద్ధగా విని, సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలతో నేరుగా మాట్లాడి, సమస్యల పరిష్కారానికి అవసరమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు ఎలాంటి పైరవీలు లేదా మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా నిర్భయంగా పోలీస్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. చట్టబద్ధమైన విధానంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా పోలీస్ శాఖ కట్టుబడి ఉందని, ప్రజలకు మరింత చేరువగా ఉండి శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజాదివాస్ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన సేవలు అందించేందుకు భూపాలపల్లి జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## ప్రశాంతంగా హైదరాబాద్ పూజిత ఎన్ క్లేవ్ కాలనీ ఎన్నికలు అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా, అనశీతుల, రేపాల







హైదరాబాద్ (నిజాంపేట్) ఆగస్ట్. 3: హైదరాబాద్ మహా నగరంలోని అతిపెద్ద కాలనీలో ఒకటైన బాచు పల్లి మున్సిపాలిటీ నిజాంపేట్. రాజీవ్ గాంధీ నగర్ లోని పూజిత ఎన్ క్లేవ్ కాలనీకి పోటా పోటీగా ప్రశాంతంగా ఆదివారం ఎన్నికలు జరిగాయి. ఫలితాలు వెలువడిన అనంతరం కాలనీలోని అపార్ట్ మెంట్ లో విజయోత్సవ వేడుకలు జరిగాయి. ఐదుగురు సభ్యులతో కూడిన కమిటీ నిర్వహించిన ఎన్నికల్లో అధ్యక్షునిగా అనశీతుల విద్యాసాగర్, ఉపాధ్యక్షులుగా పుట్టూరి శ్రీనివాసరెడ్డి , బొడ్డు నాగరాజు ప్రధాన కార్యదర్శిగా రేపాల శ్రీనివాసరావు చౌదరి సంయుక్త కార్యదర్శులుగా కాటే పల్లి హరిబాబు, వేగుళ్ల మణి అశ్విని జ్యోతి కోశాధికారిగా ఎల్ కె నాయుడు సంయుక్త కోశాధికారిగా కంభం నాగార్జున పి ఆర్ ఓ గా ఎం నరసింహారెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కాలనీ వాసి సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ మరింత మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో శ్రద్ధ వహించాలని కోరారు

## ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్ లో జనని చిల్డ్రన్స్ సొసైటీ ఆధ్వర్యంలో యాక్షన్ కిడ్స్ చిత్ర ప్రదర్శన





కాగజ్‌నగర్, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ పట్టణంలోని ఫాతిమా కాన్వెంట్ హైస్కూల్‌లో, జనని చిల్డ్రన్ ఫిలిం సొసైటీ అధ్యక్షుడు ఉప్పరి నరేష్ ఆధ్వర్యంలో విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, పట్టుదల వంటి విలువలను పెంపొందించే లక్ష్యంతో ప్రముఖ బాలల చిత్రం యాక్షన్ కిడ్స్ ను సోమవారం ప్రత్యేకంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర ప్రదర్శనను ప్రారంభించారు. విద్యార్థులు ఉత్సాహభరిత వాతావరణంలో చిత్రాన్ని వీక్షించగా, పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ, పాఠ్యపుస్తకాల ద్వారా మాత్రమే కాకుండా మంచి సందేశాన్ని అందించే చిత్రాల ద్వారా కూడా విద్యార్థుల్లో జీవన విలువలు పెంపొందుతాయని అన్నారు. చిన్నారుల్లో సృజనాత్మక ఆలోచనలు, కష్టపడే తత్వం, లక్ష్యసాధనపై నమ్మకం పెంపొందించేందుకు ఇటువంటి చిత్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యాక్షన్ కిడ్స్“ చిత్రం ఒక సాధారణ బాలుడు తన కలను నిజం చేసుకునేందుకు చేసిన పోరాటాన్ని, ఎదురైన సవాళ్లను ధైర్యంగా ఎదుర్కొన్న తీరును హృదయానికి హత్తుకునేలా ఆవిష్కరిస్తుందని తెలిపారు. ఈ చిత్రం ప్రతి విద్యార్థికి స్ఫూర్తినిచ్చే సందేశాన్ని అందిస్తుందని చెప్పారు. కలలు కనడం మాత్రమే కాదు, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించడం, క్రమశిక్షణతో ముందుకు సాగడం, అపజయాలను ధైర్యంగా ఎదుర్కోవడం ఎంతో ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని పట్టుదలతో కృషి చేయాలని, ప్రతి ఒక్కరిలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడానికి ఆత్మవిశ్వాసమే ప్రధాన బలమని వివరించారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసమే తమ పాఠశాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్యతో పాటు నైతిక విలువలు, సామాజిక బాధ్యత, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలు పెంపొందించే కార్యక్రమాలకు ఎల్లప్పుడూ ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. విద్యార్థులు కూడా చిత్రాన్ని ఎంతో ఆసక్తిగా వీక్షించారు. చిత్రంలోని భావోద్వేగ సన్నివేశాలు, ప్రేరణాత్మక అంశాలు తమను ఎంతో ఆకట్టుకున్నాయని, కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చనే సందేశం తమకు ఎంతో నచ్చిందని పలువురు విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, ఇలాంటి బాలల చిత్రాలు విద్యార్థుల్లో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడంతో పాటు మంచి వ్యక్తిత్వ నిర్మాణానికి దోహదపడతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వందలాది మంది విద్యార్థులు చిత్రాన్ని వీక్షించి చప్పట్లతో అభినందించారు.

## మంచిర్యాల లో వాహిని షాపింగ్ మాల్ ప్రారంభించిన సినీ నటి క్రితిశెట్టి



మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 03,(విజన్ ఆంధ్ర ): మంచిర్యాల పట్టణంలో సినీనటి (ఉప్పెన ఫేమ్) క్రితి శెట్టి సందడి చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన వాహిని షాపింగ్ మాల్ ను ఓం ప్రకాష్ జి జాజుచేతుల మీదుగా సోమవారం ఘనంగా ప్రారంభించారు. సినీ నటి క్రితిశెట్టి షాపింగ్ మాల్ యాజమాన్యం తో కలిసి రిబ్బన్ కట్ చేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం మొదట, రెండవ, మూడవ అంతస్తులోని లేడీస్, కిడ్స్ వేర్, మేన్స్ వేర్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా సినీ నటి క్రితి శెట్టి మీడియతో మాట్లాడారు. మంచిర్యాల లో ప్రజలు మంచి ఆదరణ చూపించారు. నాపై చూపిన అభిమానమే వాహిని షాపింగ్ మాల్ పై చూపించాలని, ఇక్కడ అందరికి అందుబాటులో దొరికే నాణ్యమైన నమ్మకమైన వస్త్రాలు, కుటుంబంలో అందరికి ఒకే చోట లభించేవిధంగా అందుబాటులో ఉన్నాయన్నారు. సరసమైన ధరలకే సరికొత్త వెరైటీలతో నూతనంగా షాపింగ్ మాల్ ప్రారంభించడం ఈ ప్రాంత ప్రజలకు మంచి అవకాశం అని అన్నారు. షాపింగ్ మాల్ ముందు ఏర్పాటు చేసిన వేదిక వద్ద నుండి అభిమానులకు హయ్ చెప్పారు. బాగున్నారా అంటూ పాలకరించారు. ఈ కార్యక్రమం లో షాపింగ్ మాల్ యజమాని వేముల వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, అనిల్, ప్రశాంత్, శ్రీనివాస్, విష్ణు, వేణుగోపాల్ జాజు, నవనీత్ బంగ్, శ్రీ రామ్ జాజు, దేవరాజు, నాగరాజు, నటరాజ్, నందరాజ్, కొమురవెల్లి రవితేజ, గాజుల అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత - కలెక్టర్ హేమంత్



ములుగు ఆగస్ట్ 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ప్రజల నుంచి అందే ప్రతి దరఖాస్తుకు అధిక ప్రాధాన్యత ఇచ్చి, సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి కలెక్టర్ హాజరై అర్జీదారుల నుంచి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జీ, సంపత్ రావు కూడా పాల్గొన్నారు. ఈ వారపు ప్రజావాణిలో మొత్తం 67 దరఖాస్తులు అందాయి. వాటిలో 26 పెన్షన్ దరఖాస్తులు, 18 ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తులు, 11 భూ సమస్యల దరఖాస్తులు, మిగిలిన 12 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించినవిగా ఉన్నాయి ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారులకు పంపినట్లు కలెక్టర్ తెలిపారు. “అర్జీదారుల సమస్యలను సమగ్రంగా పరిశీలించి, నాణ్యమైన పరిష్కారం చూపాలి. ప్రజల పట్ల జవాబుదారీతనంతో వ్యవహరించాలి“ అని ఆయన స్పష్టం చేశారు. అంతేకాకుండా గతవారం ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తుల స్థితిగతులను కూడా సమీక్షించారు. పెండింగ్ లో ఉన్న వాటిని వెంటనే పరిష్కరించి, అర్జీదారులకు ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని ఆదేశించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**ప్రజావాణి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ నమోదు..**

**ప్రజావాణి దరఖాస్తులు 117**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్..**



సూర్యాపేట ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర): ప్రజల సమస్యల పరిష్కారమే వేదికగా సాగుతున్న ప్రజావాణి కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా డివిజన్ స్థాయి ప్రజావాణి దరఖాస్తులను తప్పనిసరిగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. పాత ప్రజావాణి పోర్టల్‌లో ఇంకా పరిష్కారం కాకుండా ఉన్న దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. కొత్తగా అందుతున్న దరఖాస్తులను ఎప్పటికప్పుడు పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రజావాణిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను తక్షణమే పరిష్కరించేలా సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు. ప్రజలు పెట్టుకున్న అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా, నిర్ణీత గడువులోగా వాటిని పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెవెన్యూ డివిజన్ అధికారి స్థాయిలో ప్రారంభమైన ప్రజావాణి కార్యక్రమంపై కూడా కలెక్టర్ సమీక్షించారు. డివిజన్ స్థాయి ప్రజావాణికి అన్ని శాఖల డివిజనల్ అధికారులు తప్పనిసరిగా హాజరయ్యేలా జిల్లా అధికారులు పర్యవేక్షించాలని ఆదేశించారు. స్థానిక సమస్యలు స్థానికంగానే పరిష్కారమైతే ప్రజలకు ఇబ్బందులు తప్పుతాయని ఆయన పేర్కొన్నారు. సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం లో భూ సమస్యలకి సంబందించి 59 దరఖాస్తులు, డిడబ్ల్యుఓ 10, డిపిఓ 7, డి ఏం అండ్ హెచ్ ఓ 6, మిగిలిన 35 దరఖాస్తులు వివిధ శాఖలకి చెందినవని, మొత్తం 117 దరఖాస్తులు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు శాఖల వారీగా పంపించటం జరిగిందని కలెక్టర్ ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ బి. హరి సింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా పరిషత్ సీఈఓ శిరీష, డిఆర్డిఎ పిడి సన్యాసయ్య, సిపిఓకిషన్, డిఇఓఅశోక్, డిపిఓయాదగిరి జిల్లా అధికారులు, హాజరయ్యారు.

## కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట గిరిజన విద్యార్థుల ఆందోళన



ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 3, (విజన్ ఆంధ్ర): కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని(గు+ )గిరిజన ఆశ్రమ బాలుర గురుకుల పాఠశాలలో జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ బాబు తమ పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని, చిన్న చిన్న కారణాలకే విచక్షణారహితంగా కొడుతున్నాడని ఆరోపిస్తూ విద్యార్థులు జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణ లో బైఠాయిం చారు.. తమకు జరుగుతున్న అన్యాయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు విద్యార్థులంతా కలిసి నేరుగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణకు చేరుకున్నారు. కలెక్టరేట్ ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.. వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ బాబు తమను మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నారని విద్యార్థులు వాపోయారు. విద్యార్థుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తూ, హింసిస్తున్న జూనియర్ వైస్ ప్రిన్సిపల్ ప్రవీణ్ బాబును తక్షణమే ఆ పాఠశాల నుండి శాశ్వతంగా తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## మత్తు పదార్థాలపై యువతకు అవగాహన పెంచాలి

**అదనపు కలెక్టర్ మహేందర్ జీ**

ములుగు ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): కలెక్టరేట్ లో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ యువత, విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఉంచాలని, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గంజాయి సాగు, రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం కోసం 1908 టోల్ ఫ్రీ, 8712671111 నంబర్లను వినియోగించాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంపత్‌రావు, ఆర్.డి.ఓ కృష్ణవేణి, నార్కోటిక్ డి.ఎస్.పి రమేష్ పాల్గొన్నారు.

## మున్నూరు కాపు కమ్యూనిటీ హా స్థలం నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం



కాగజ్‌నగర్, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర): కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాల్లో మున్నూరు కాపు కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి ప్రభుత్వ స్థలం కేటాయించి, అవసరమైన నిధులు మంజూరు చేయించాలని జాతీయ మహిళా కాంగ్రెస్ కార్యదర్శి అదితను మున్నూరు కాపు సంఘం (పటేల్స్) ప్రతినిధులు కోరారు. సోమవారం కాగజ్‌నగర్‌లోని అదిత నివాసంలో మున్నూరు కాపు సంఘం (పటేల్స్) జిల్లా అధ్యక్షుడు గజ్జల లక్ష్మణ్ పటేల్ ఆమెకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ, జిల్లాలోని మున్నూరు కాపు కుటుంబాల సామాజిక, సాంస్కృతిక, విద్యా, యువజన మరియు సంక్షేమ కార్యక్రమాల నిర్వహణకు శాశ్వత వేదికలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని వివరించారు. ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గ కేంద్రాల్లో ఒక్కో చోట 20 గుంటల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, ఆధునిక సౌకర్యాలతో కమ్యూనిటీ హాళ్లను నిర్మించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కమ్యూనిటీ హాళ్లు వివాహాలు, సమావేశాలు, యువజన శిక్షణా కార్యక్రమాలు, విద్యార్థులకు అవగాహన సదస్సులు, మహిళల సాధికారత కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణకు ఎంతో ఉపయోగపడతాయని వినతిపత్రంలో పేర్కొన్నారు. సంఘానికి శాశ్వత భవనం ఏర్పడితే సమాజ అభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. మున్నూరు కాపు సమాజ అభ్యున్నతికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి కమ్యూనిటీ హాళ్ల నిర్మాణానికి తగిన సహకారం అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన అదిత, సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని, సంబంధిత అధికారులతో పాటు రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయం చేసి సానుకూల పరిష్కారం కోసం ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్ గజ్జల లావణ్య, మున్నూరు కాపు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొలిశెట్టి మహేష్, జిల్లా కార్యదర్శి అంగాల తిరుపతి, సిర్పూర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బొలిశెట్టి అరుణ, చింతల మానేపల్లి అలవాల పెంటన్న, పులిశెట్టి వెంకటేష్, పార్వతి సురేష్, పెద్దింటి హనుమంతు, కారింగుల చంద్రయ్య, సాయిదామ్ అశోక్‌తో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు కలెక్టర్ బోర్కడే హేమంత్ వాసుదేవరావు



ములుగు ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లో ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని తాగేడు మైదానంలో స్టేజి, సీటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టం, తాగునీటి సౌకర్యాలు పకడ్బందీగా ఉండాలని సూచించారు. జాతీయ పతాకావిష్కరణకు సంబంధించిన ప్రోటోకాల్ ను తప్పనిసరిగా పాటించాలని, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల స్టాల్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. వేడుకలకు ప్రజలు, అధికారులు, సిబ్బంది అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు సి. హెచ్. మహేందర్ జి, సంపత్ రావు, ఆర్.డి.ఓ కృష్ణవేణి తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# అమెరికాలో బుచ్చిబాబు మొగుళ్ల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన బీఆర్ఎస్ శ్రేణులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు03( విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ జిల్లాలోని అయోధ్య గ్రామంలో జన్మించిన మొగుళ్ల బుచ్చిబాబు అమెరికాకు వెళ్లి స్థిరనివాసం ఏర్పరచుకొని అక్కడే ఉంటున్నారు. బుచ్చిబాబు పుట్టినరోజును బిఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించడం జరిగింది. బుచ్చిబాబు మాట్లాడుతూ నాకు పుట్టినరోజును బిఆర్ఎస్ నాయకులు నిర్వహించడం నాకెంతో సంతోషంగా ఉంటుందని ఆయన అన్నారు. భారతదేశంలో ఉన్న బుచ్చిబాబు స్నేహితులు కూడా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలపడం ఎంతో సంతోషంగా ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు వి. శ్రీనివాస్ గౌడ్, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే అల్ల వెంకటేశ్వర్ రెడ్డి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే ఎస్. రాజేందర్ రెడ్డి, USA BRS అధికార ప్రతినిధి తన్నీరు మహేష్ తదితరులు హాజరయ్యారు. BRS USA నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని బుచ్చిబాబు మొగుళ్ల కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పట్ల ఆయన నిబద్ధతను, తెలంగాణ అభివృద్ధికి ఆయన అందిస్తున్న సేవలను నేతలు అభినందించారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలి
## జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా,ఆగస్ట్ 03,(విజన్ ఆంధ్ర): ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను ఆయన స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆయా శాఖల అధికారులు ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను కలెక్టర్ కు సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ఉద్యోగులందరూ తప్పనిసరిగా ప్రతి రోజూ ముఖ గుర్తింపు హాజరు నమోదు చేయాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులంతా తప్పనిసరిగా ప్రభుత్వ విద్యాసంస్థలను ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ ఉండాలని చెప్పారు. తనిఖీ వివరాల నివేదికలు సంబంధిత యాప్ లో నమోదు చేయాలని తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, డిఆర్ఓ రాథోడ్ రమేష్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామ హృదయం కలశ పూజ

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 03( విజన్ ఆంధ్ర): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని శనిగాపురం రామాలయం దేవాలయంలో, వికాస తరంగిణి వారి ఆధ్వర్యంలో, శ్రీరామ హృదయం కలశం పూజ, శోభాయాత్ర , గోవింద నామాలు, ప్రసాద వితరణ చేయడం జరిగింది. కలుష్యములో 101 బియ్యపు గింజలు పూజ మంత్రోచ్ఛరణతో వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రామాలయం ప్రధాన అర్చకులు బొల్లోజు శ్రీనివాస చారి రామాలయం కోశాధికారి చిట్టిమల శ్రీను రామాలయం ప్రధాన కార్యదర్శి పద్మ ఉపేంద్రమ్మ ఉపాధ్యక్షురాలు అరుణ రామ్ శెట్టి రూపిని వికాస్ తరంగిణి సభ్యులు ఇమ్మడి రవికుమార్ , కొండై వెంకటేశ్వర్లు , గూడె శ్రీనివాస్ , సోమా పురుషోత్తం, రూపి రెడ్డి శ్రీలత, దారా ఇందు భారతి, సుమారు 50 మంది భక్తులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది
## - జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్

నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (విజన్ ఆంధ్ర) ఆగస్టు 03: పోలీస్ కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రెడ్డి ఇటీవలే ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లాపోలీస్కార్యాలయంలో ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపి తన చేతుల మీదుగా సుధాకర్ రెడ్డి కి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్(ఏఎస్ఐ) హోదాకు సంబంధించిన స్టార్స్అలంకరించిశుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ. పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడి కష్టాన్ని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, నిరుపేదలు వంటి బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రామ్ లాల్ , సిబ్బంది పాల్గొన్నారు.



# కేర్ హాస్పిటల్స్‌లో ఆధునిక ఎంఐసీయూ ప్రారంభం




హైదరాబాద్, ఆగస్ట్ 03 (విజన్ ఆంధ్ర) : కేర్ హాస్పిటల్స్ మలక్‌పేట్‌లో అత్యాధునిక మెడికల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్(ఎంఐసీయూ)ను ఎమ్మెల్యే అహ్మద్ బిన్ అబ్దుల్లా బలాలా చేతుల మీదుగా ప్రారంభించినట్లు ఆస్టర్ డీఎం క్వాలిటీ కేర్ లిమిటెడ్ సీఈఓ(ఇండియా-2) డా.పవన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ ఎంఐసీయూ ద్వారా 24 గంటల అత్యవసర క్రిటికల్ కేర్ సేవలను ఆధునిక సాంకేతికతతో అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సీఈఓ నిలేష్ గుప్తా, సీఓఓ ప్రవీణ్ కుమార్ ఎద్దు, కార్పొరేటర్ షేక్ మొహియుద్దీన్ అబ్రార్, డా.శ్రీధర్, డా.వజ్రపు రాజేంద్ర పాల్గొన్నారు.

# బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలి



సూర్యాపేట, ఆగస్టు 03(విజన్ ఆంధ్ర): ఖాతాదారుల మన్ననలను పొందేలా బ్యాంకు సేవలు ఉండాలని ఏఎస్ ట్రేడర్స్ సివిల్ కాంట్రాక్టర్, పట్టణ కాంగ్రెస్ పార్టీ బాజీ అధ్యక్షుడు మహమ్మద్ అంజద్ అలీ అన్నారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శంకర్ విలాస్ సెంటర్‌లో టీఎంబీ (తమిళనాడు మర్కంటైల్ బ్యాంక్) నూతన శాఖను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఖాతాదారులకు అత్యాధునిక బ్యాంకింగ్ సేవలను ఒకే చోట అందించడమే బ్యాంకు లక్ష్యమని తెలిపారు. పొదుపు, కరెంట్ ఖాతాలతో పాటు గృహ, వాహన, వ్యాపార రుణాలు, డిజిటల్ బ్యాంకింగ్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, మొబైల్ బ్యాంకింగ్ వంటి సేవలను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజలు బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని, వేగవంతమైన, పారదర్శకమైన, నాణ్యమైన సేవలను అందించేందుకు బ్యాంకు కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ జమానర్ ఇబ్బారాజ్, అసిస్టెంట్ మేనేజర్ బాలరాజు, ఏజీఎం రవీంద్రన్, ఖాతాదారులు కుక్కడపు శ్రీనివాస్, మిర్యాల సుధాకర్, దంతాల శ్రీనివాస్ నాయుడు, రాజేష్, వేముల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు ఎ. సత్యనారాయణ రెడ్డిని పరామర్శించిన మైనంపల్లి
## అవసరమైన వైద్య సహాయం అందేలా కృషి చేస్తానని భరోసా



సిద్దిపేట, జిల్లా ప్రతినిధిఆగస్టు 3: (విజన్ ఆంధ్ర): కుడికాలు మోకాలి చిప్ప అరిగి పోవడంతో తీవ్ర నొప్పులతో బాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు ఎ.సత్యనారాయణ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లిహనుమంతరావుఆదివారంపరామర్శించారు. సిద్దిపేటలో హౌసింగ్ బోర్డు పరిధిలోని జర్నలిస్టుల కాలనీలో ఉన్న సత్యనారాయణ రెడ్డి నివాసానికి వెళ్లిన ఆయన, ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగాసత్యనారాయణ రెడ్డి ఆరోగ్య సమస్యల గురించి కుటుంబ సభ్యులనుఅడిగితెలుసుకున్నారు. వైద్యులు సూచించిన చికిత్స, అవసరమైన వైద్య సేవలపై ఆరా తీశారు. అనారోగ్యంతో మనోధైర్యం కోల్పోవద్దని చెప్పారు. త్వరగా కోలుకునేలా తగిన వైద్య సహాయంఅందించేందుకు తన వంతు సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. అవసరమైతే మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా కూడా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.సమాజానికి సేవ చేస్తున్న జర్నలిస్టుల ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తూ నిరంతరం శ్రమించే పాత్రికేయులు అనారోగ్యానికిగురైనప్పుడు వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యత అని అన్నారు.సత్యనారాయణ రెడ్డి త్వరగా పూర్తి స్థాయిలో కోలుకుని మళ్లీ తన వృత్తి బాధ్యతల్లో చురుకుగా పాల్గొనాలనికాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దరిపల్లి చంద్రం, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జి పూజల హరికృష్ణ, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, రాష్ట్రనాయకుడుమహిపాల్ రెడ్డి, నంగునూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దేవులపల్లి యాదగిరి, చిన్నకోడూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మీసం మహేందర్, కాంగ్రెస్ నాయకులు తాడూరి శ్రీనివాస్ గౌడ్, బొమ్మల యాదగిరి, రాచమల్ల బంగారి రెడ్డి, అత్తుఇమామ్,కలిముద్దీన్, సీనియర్జర్నలిస్టులు నాయిని సంజీవ రెడ్డి, మహేశ్, చిటుకుల మైసా రెడ్డి తదితరులు పాల్గొన్నారు. మైనంపల్లిహనుమంతరావు రాక సందర్భంగా స్థానిక కాంగ్రెస్నాయకులు, జర్నలిస్టులు ఆయనకు స్వాగతం పలికారు. సత్యనారాయణ రెడ్డి త్వరగా కోలుకోవాలని అందరూ ఆకాంక్షిస్తూ ఆయనకు తమ సంఘీభావాన్ని తెలియజేశారు.

# జీవీకే హెల్త్‌తో ఫెర్నాండెజ్ ఫౌండేషన్ భాగస్వామ్యం




ముషీరాబాద్, ఆగస్ట్ 02 (విజన్ ఆంధ్ర) : మహిళలు, నవజాత శిశువుల ఆరోగ్య సేవలను విస్తరించేందుకు ఫెర్నాండెజ్ ఫౌండేషన్(ఎఫ్ఎఫ్) జీవీకే హెల్త్‌తో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకుని ప్రత్యేక ఔట్‌పేషెంట్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు ఫెర్నాండెజ్ ఫౌండేషన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సమీర్ వీరా తెలిపారు. అదేవిధంగా జీవీకే హెల్త్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమన్ రాజు జె తోకలసి ఆయన మాట్లాడుతూ ఈ క్లినిక్‌లో గర్భధారణ, గైనకాలజీ, సంతాన సాఫల్య మూల్యాంకనం, కౌమార, రుతుక్రమ ఆరోగ్య సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ప్రారంభోత్సవం సందర్భంగా ఆగస్టు 1 నుంచి 15 వరకు ప్రత్యేక మహిళా ఆరోగ్య ప్యాకేజీని అందిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో గైనకాలజీ కన్సల్టేషన్‌తో పాటు టీఎస్‌హెచ్, పెల్విక్ అల్ట్రాసౌండ్, సీబీసీ, పాప్ స్మియర్, హెచ్.బీ ఏ1సీ పరీక్షలు ఉంటాయని తెలిపారు.

# చెరువు కట్టపై మాంసాహార వ్యర్థాల తొలగింపు




సూర్యాపేట, ఆగస్టు 03 (విజన్ ఆంధ్ర): విజన్ ఆంధ్రలో ప్రచురితమైన కథనానికి మున్సిపల్ అధికారులు స్పందించారు. సూర్యాపేట పట్టణంలోని పుల్లారెడ్డి చెరువు కట్టపై పేరుకుపోయిన మాంసాహార వ్యర్థాలు, చెత్తకుప్పలను మున్సిపల్ సిబ్బంది సోమవారం తొలగించారు. చెరువు కట్టపై మాంసాహార వ్యర్థాలు పేరుకుపోవడంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద నెలకొని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే అంశాన్ని విజన్ ఆంధ్ర ప్రధానంగా ప్రచురించింది. ఈ కథనం వెలువడిన అనంతరం అధికారులు స్పందించి పారిశుద్ధ్య సిబ్బందితో ప్రత్యేకంగా శుభ్రత కార్యక్రమం చేపట్టించారు. ఈ సందర్భంగా స్థానికులు మాట్లాడుతూ, చెత్తను తొలగించడం సంతోషకరమైన విషయమే అయిన ప్పటికీ, ఇకపై మళ్లీ ఇలాంటి పరిస్థితులు తలెత్తకుండా శాశ్వత చర్యలు తీసుకోవాలని కోరారు. చెరువు కట్టపై మాంసాహార వ్యర్థాలు పారబోసే వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, అవసరమైతే సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిరంతర నిఘా చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. పట్టణంలోని ప్రధాన నీటి వనరుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రజలు కూడా చెత్తను విచక్షణారహితంగా పారబోయకుండా సహకరించాలని స్థానికులు సూచించారు.

# ప్రజావాణి అర్జీలను సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలి
## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): ప్రజావాణి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ఐడీఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మధుమోహన్, నర్సింగరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్ లతో కలిసి కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ వారం మొత్తం ప్రజల నుంచి 70 ఫిర్యాదులు వచ్చాయన్నారు. గత కొద్ది వారాలుగా వచ్చిన ప్రజావాణి అర్జీల పరిష్కారంలో వెబ్సైట్‌లో ఇప్పటికీ ఉన్నప్పటికీ పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సి ఉందన్నారు. జిల్లాతో పాటు సీఎం ప్రజావాణికి వచ్చిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. మండల స్థాయిలో వచ్చిన ఫిర్యాదులను అక్కడే పరిష్కరించాలని, ముఖ్యంగా భూ సంబంధ సమస్యలపై వచ్చిన అర్జీలను సంబంధిత మండలాల రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తే ప్రజలు ఇక్కడి వరకు రావాల్సిన అవసరం ఉండదన్నారు. గతంలో ప్రజావాణిలో ఇచ్చిన తమ ఫిర్యాదులు పరిష్కారం కాకపోవడంతో చాలామంది ప్రజలు అవే సమస్యలపై మళ్ళీ ప్రజావాణికి వస్తున్నారని, ఇలాంటి పరిస్థితులు ఉండరాదు అంటే సంబంధిత అధికారులు చిత్తశుద్ధితో అర్జీలను పరిష్కరించాలన్నారు. ఆయా శాఖల అధికారులు ప్రతి బుధవారం తమ సిబ్బందితో సమావేశాలు నిర్వహించుకొని తమ శాఖల పరిధిలో వచ్చిన అర్జీల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం సస్పెన్షన్ చేసిన నర్సింగ్ ఆఫీసర్స్ ను విధుల్లోకి తీసుకోవాలి..



సూర్యాపేట ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర): కామారెడ్డి జిల్లా బాన్సువాడ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి నర్సింగ్ ఆఫీసర్ రజిని, జమునను రాష్ట్ర ప్రభుత్వం శస్త్ర చికిత్స చేసే విభాగంలో ఇన్ఫెక్షన్ వచ్చిందని నెపంతో డ్యూటీలో ఉన్న నర్సింగ్ ఆఫీసర్ ను విధుల నుంచి తొలగించడం హేయమైన చర్య అని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కొండల్, జిల్లా సెక్రెటరీ నాగరాజు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో సూర్యాపేట నర్సింగ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇన్ఫెక్షన్ రావడానికి కారణం ఒక నర్సింగ్ ఆఫీసర్ కాదు అనేక కారణాలు ఉంటాయని అలాంటప్పుడు ఒక్క నర్సింగ్ ఆఫీసర్ ని బాధ్యులను చేసి సస్పెండ్ చేయడం ప్రభుత్వం వారికి తీవ్ర అన్యాయం చేసిందని అన్నారు. ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా నర్సింగ్ ఆఫీసర్స్ పనిచేస్తున్నారని అలాంటి వారిపై సస్పెన్షన్ వేటు వేస్తే వాళ్ల కుటుంబ పోషణ ఏ విధంగా ఉంటుందో ఒకసారి ప్రభుత్వం పునర్ ఆలోచించి వెంటనే విధుల్లోకి తీసుకొని వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలని కోరారు. ఆరోగ్య తెలంగాణ కోసం నర్సింగ్ ఆఫీసర్స్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నరేష్, జగన్, రాజేష్, నాగలక్ష్మి, ఆరోగ్య మేరీ, నీరజ, జమున తోటి నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# దోసపహాడ్ నుంచే సూర్యాపేటకు ప్రత్యామ్నాయ నీటి సరఫరా..

సూర్యాపేట ఆగస్టు 03:(విజన్ ఆంధ్ర): సూర్యాపేట పట్టణంలో నెలకొన్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా దోసపహాడ్ నుంచి ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా పునరుద్ధరణపై మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత చర్యలు చేపట్టారు. పట్టణంలో ప్రస్తుతం నెలకొన్న తాగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా దోసపహాడ్ నుంచి గతంలో అమలులో ఉన్న నీటి పంపింగ్ విధానాన్ని పునరుద్ధరించే అవకాశాలను మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత,మున్సిపల్ కమిషనర్ సి.ఎచ్.హన్మంత రెడ్డి,పబ్లిక్ హెల్త్ సూపరింటెండింగ్ ఇంజినీర్ కె.వెంకటేశ్వర్లు సోమవారం అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దోసపహాడ్ పంపింగ్ వ్యవస్థతో పాటు శిథిలావస్థకు చేరిన పాత నీటి ట్యాంకుల స్థానంలో కొత్త ట్యాంకుల నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా దోసపహాడ్ నీటి సరఫరా వ్యవస్థతో పాటు పట్టణంలోని వివిధ నీటి నిల్వ కేంద్రాలను సందర్శించి అధికారులతో సమీక్ష నిర్వహించారు. నిర్మల హాస్పిటల్ రోడ్డులో ఉన్న వాటర్ ట్యాంకులను పరిశీలించిన అధికారులు,1970లో నిర్మించిన రెండు లక్షల లీటర్ల సామర్థ్యం గల జీఎల్ఎస్ఆర్ ట్యాంకు, 1987లో నిర్మించిన రెండు అంతస్తుల 1.5 లక్షల లీటర్ల సామర్థ్యం గల రెండు ట్యాంకులు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నట్లు గుర్తించారు. ఈ ట్యాంకుల స్థానంలో ఆధునిక సాంకేతికతతో కొత్త నీటి నిల్వ ట్యాంకుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అదేవిధంగా చౌదరి ప్లాంట్, పైనికపురి ప్లాంట్, దోసపహాడ్ ప్లాంట్లలో మోటార్లు, పంపింగ్ లైన్లు, జనరేటర్లు, వాల్వులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి అవసరమైన పనులను గుర్తించి, వాటి కోసం సమగ్ర డీపీఆర్ డిటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ ప్రస్తుతం సూర్యాపేట పట్టణానికి మిషన్ భగీరథ ద్వారా తాగునీరు సరఫరా చేస్తున్నప్పటికీ, ఎగువ ప్రాంతాల నుంచి తగినంత నీరు అందకపోవడంతో సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. మరోవైపు ఈ ఏడాది తగినంత వర్షపాతం లేకపోవడంతో భూగర్భ జలాలు తగ్గి బోర్లు ఎండిపోవడంతో కూడా సమస్యను మరింత తీవ్రతరం చేసిందన్నారు. ఈ పరిస్థితుల్లో దోసపహాడ్ నుంచి ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా పునరుద్ధరణతో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలను బలోపేతం చేసి పట్టణ ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ డీఈ కిరణ్, పబ్లిక్ హెల్త్ డీఈ రమాదేవి, అనిల్, మున్సిపల్ డీఈ ప్రణయ్‌రెడ్డి, ఏఈ శీర్షులు, వార్డు కౌన్సిలర్ లు కుమ్మరి కుంట్ల వేణు,నాగుల వాసు,గుజుగంటి హేమ సతీష్,సయ్యద్ సమ్మి, ఎస్ఎస్ఆర్ ప్రసాద్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# బుడగ జంగాల గోపాల్ గుడిసె దగ్ధం.. మూడు లక్షల నగదు బూడిద..!



గద్వాల ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర బ్యూరో): గద్వాల పట్టణం పిల్లిగుండ్ల కాలనీలో నివాసముంటున్న బుడగ జంగాల గోపాల్ గుడిసెలో ఎవరూ లేని సమయంలో అగ్నిప్రమాదం జరిగింది. ఇంటి అవసరాల కోసం తెచ్చిన రూ.3 లక్షల నగదు, బంగారం, వెండి, ఇంటి ప్లాట్ పత్రాలు, కుమారుడి చదువు సర్టిఫికెట్లు ఇంటిలోని సామాగ్రి పూర్తిగా దగ్ధమయ్యాయి.ప్రభుత్వం, దాతలు తన కుటుంబాన్ని ఆదుకోవాలని బాధితుడు గోపాల్ వేడుకుంటున్నారు.

# నిమ్స్ వైద్య బృందానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అభినందనలు

నిమ్స్‌లో రెండున్నరేళ్లలో వెయ్యి రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తి చేయడంపై ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ ఘనత సాధించినందుకు నిమ్స్ డైరెక్టర్ రాపోల్ దేవరాజ్‌తో పాటు వైద్య బృందం, నర్సింగ్ సిబ్బంది, ఆపరేషన్ థియేటర్ బృందానికి అభినందనలు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యాధునిక వైద్య సేవలను సామాన్య ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే ప్రజా ప్రభుత్వ సంకల్పం నెరవేరిందన్నారు. నిమ్స్ లో ఇప్పటివరకు నిర్వహించిన రోబోటిక్ సర్జరీల్లో 90 శాతానికి పైగా ఆరోగ్యశ్రీ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఉచితంగా నిర్వహించడం ప్రత్యేకంగా అభినందించాల్సిన విషయమని అన్నారు. ఇటీవలే రెండు వేల కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలను పూర్తి చేసిన నిమ్స్, ఇప్పుడు వెయ్యి రోబోటిక్ సర్జరీల మైలురాయిని చేరుకోవడం ద్వారా కొత్త రికార్డు నెలకొల్పిందన్నారు. వైద్య రంగంలో నిమ్స్ మరిన్ని మైలురాళ్లు సాధించాలని సీఎం ఆకాంక్షించారు.

# "కృష్ణమ్మ ఉగ్రతకు లొంగిన దక్షిణ కాశీ - మునిగిన సంగమేశ్వరం"

**ఆల్మట్టి-జూరాల నుండి వస్తున్న వరదతో శ్రీశైలం ఉరకలు**

**- సంగమేశ్వర గోపురం మాత్రమే పైకి..**

**ప్రతి ఏటా జలసమాధి అయ్యే అరుదైన చాళుక్యుల శివాలయం...**





ఉమ్మడి పాలమూరు జిల్లా బ్యూరో,ఆగస్ట్ 03,విజన్ ఆంధ్ర: ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి డ్యాం నుండి భారీగా వరద విడుదలైంది. దీంతో జూరాల పూర్తిగా నిండిపోయి గేట్లు ఎత్తారు. జూరాల నుండి దూసుకొస్తున్న వరద నేరుగా కృష్ణా నదిలోకి చేరడంతో నది పర్వాలు తొక్కుతోంది.

ఈ వరద ఉధృతికి నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ కు 5 కి.మీ దూరంలో కృష్ణ-తుంగభద్ర సంగమం వద్ద ఉన్న సంగమేశ్వర ఆలయం జలమగ్నమైంది. ప్రస్తుతం ఆలయ శిఖరము, ధ్వజస్తంభం మాత్రమే నీటిపైన కనిపిస్తున్నాయి. వరద మరింత పెరిగితే పూర్తిగా మునిగిపోతుందని అధికారులు చెబుతున్నారు.

శ్రీశైలానికి కొనసాగుతున్న భారీ వరద

జూరాల నుండి వస్తున్న వరద నేరుగా శ్రీశైలం జలాశయంకు చేరుతోంది. ప్రస్తుతం శ్రీశైలంలోకి ఇన్ ఫ్లో భారీగా పెరుగుతూ ఉండటంతో అధికారులు గేట్లు ఎత్తే అవకాశం ఉంది. కృష్ణమ్మ ఉధృతి కొనసాగితే సంగమేశ్వర ఆలయం పూర్తిగా నీటిలోకి వెళ్లిపోతుంది. ఈ పరిస్థితి నవంబర్ వరకు కొనసాగే అవకాశం ఉంది.

చరిత్రలో సంగమేశ్వరం – "దక్షిణ కాశీ"

11వ శతాబ్దంలో పశ్చిమ చాళుక్యులు నిర్మించిన ఈ ఆలయం అలంపూర్ నవబ్రహ్మ ఆలయాల తరహాలో ఉంటుంది. కృష్ణ-తుంగభద్ర రెండు నదులు కలిసే పవిత్ర సంగమ ప్రదేశంలో ఉండటం వల్ల దీనికి సంగమేశ్వర అని పేరు వచ్చింది. పురాణాల ప్రకారం ఇక్కడ స్నానమాచరించి స్వామిని దర్శిస్తే సకల పాపాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకం. అందుకే దీన్ని "దక్షిణ కాశీ" అని కూడా పిలుస్తారు. ప్రతి ఏటా మహాశివరాత్రికి ఇక్కడ బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. లక్షలాది భక్తులు సంగమంలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు.

ప్రతి ఏటా పునరావృతమయ్యే ప్రక్రియ

వరదలు ప్రారంభమైన వెంటనే ఆలయ అర్చకులు మూలవిరాట్ ను సురక్షితంగా అలంపూర్ లోని తాత్కాలిక ఆలయానికి తరలిస్తారు. అక్కడే వరదలు తగ్గే వరకు అంటే సుమారు జూలై నుండి అక్టోబర్ వరకు నిత్య పూజలు, అభిషేకాలు జరుగుతాయి.

నీరు తగ్గిన తర్వాత ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, ప్రత్యేక పూజల అనంతరం స్వామిని తిరిగి మూలస్థానంలో ప్రతిష్టిస్తారు. కృష్ణా నదిలో ఇలా ప్రతి సంవత్సరం మునిగి తిరిగి బయటకు వచ్చే శివాలయం దేశంలోనే అతి కొద్ది. అందుకే స్థానికులు దీన్ని "ప్రకృతికి లొంగే శివుడు" అని పిలుస్తారు.

దర్శనం & చేరుకునే మార్గం

ప్రస్తుతం మూల ఆలయంలో దర్శనం లేదు. అలంపూర్ లోని తాత్కాలిక ఆలయంలోనే దర్శనం.

కొల్లాపూర్ నుండి 5 ఖమీ, హైదరాబాద్ నుండి 180 కిలోమీటర్లు,



కల్వకుర్తి నుండి 120 కిలోమీటర్లు ఉంటుంది. నవంబర్ నుండి జూన్ వరకు. ఈ సమయంలో నేరుగా ఆలయంలోకి వెళ్లి దర్శనం చేసుకోవచ్చు. వరద సమయంలో బోట్ ద్వారా మాత్రమే వెళ్లాలి.

ఎందుకు ఇంత ప్రత్యేకం?

సంగమేశ్వర ఆలయానికి ఉన్న ప్రత్యేకత ఏంటంటే ఇది నది మధ్యలో ఉండటం. ఎగువ నుండి వచ్చే ప్రతి వరదకు మొదట లొంగేది ఇదే. మునిగినా, తిరిగి భక్తుల కోసం బయటకు వచ్చే ఈ ఆలయం ప్రకృతికి, భక్తికి మధ్య ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తోంది.

ఆల్మట్టి-జూరాల నుండి వస్తున్న వరద ఉధృతికి కృష్ణమ్మ ఉగ్రరూపం దాల్చడంతో చాళుక్యుల కాలం నాటి సంగమేశ్వర ఆలయం మరోసారి జలసమాధి అయ్యింది. శ్రీశైలానికి వరద కొనసాగుతున్నంత కాలం "దక్షిణ కాశీ" దర్శనం భక్తులకు దూరమే.



## బాధితులకు వేగంగా న్యాయం అందిస్తాం

**జిల్లా ఎస్పీ సునిత రెడ్డి**

**-జిల్లా పోలీసు 'ప్రజావాణికి'**

**-మొత్తం 22 అర్జీల స్వీకరణ**



వనపర్తి జిల్లా ప్రతినిధి, ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర) : ప్రజల సమస్యలను చట్టబద్ధంగా, వేగవంతంగా పరిష్కరించడమే పోలీసు శాఖ ప్రధాన ప్రాధాన్యమని వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితుల నుంచి ఆమె నేరుగా అర్జీలను స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ప్రజావాణి ద్వారా అందిన ప్రతి ఫిర్యాదును సున్నితంగా పరిశీలించి, సంబంధిత పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ వేగవంతమైన పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమం ప్రజలకు తమ సమస్యలను నిర్భయంగా తెలియజేసే నమ్మకమైన వేదికగా మారిందని, ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న పోలీసు వ్యవస్థపై విశ్వాసంతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భూ తగాదాలకే ఎక్కువ ఫిర్యాదులు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో మొత్తం 22 ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇందులో అత్యధికంగా భూ వివాదాలకు సంబంధించిన అర్జీలే వచ్చాయి. భూ తగాదాలు: 15 పరస్పర గొడవలు: 05 భార్యాభర్తల వివాదాలు: 02 బాధితుల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి, చట్టప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశించారు.

## సమస్యల నిలయంగా రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్

**హాస్టళ్లు సిద్ధం... కానీ విద్యార్థులకు అందుబాటులో లేవు**

**అధ్యాపకుల కొరతతో బోధన అస్తవ్యస్తం.. డిప్యూటేషన్‌లతో ఖాళీ అవుతున్న కళాశాల**

**క్రమశిక్షణ లోపం, హాస్టల్ నిర్వహణపై ప్రశ్నలు..**

**ఉన్నతస్థాయి విచారణకు విద్యార్థుల డిమాండ్**






కొత్తగూడెం బ్యూరో, ఆగస్టు 04(విజన్ ఆంధ్ర): ఒకప్పుడు సాంకేతిక విద్యలో అగ్రగామిగా గుర్తింపు పొందిన రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రస్తుతం సమస్యల వలయంలో చిక్కుకుపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి విద్యార్థులు ఇక్కడ చేరి విద్యనభ్యసించే ఈ ప్రభుత్వ విద్యాసంస్థలో ప్రస్తుతం అధ్యాపకుల కొరత, ప్రారంభం కాని హాస్టళ్లు, డిప్యూటేషన్‌లతో ఖాళీ అవుతున్న బోధనా సిబ్బంది, పరిపాలనా వైఫల్యాలు, క్రమశిక్షణ లోపాలు, హాస్టల్ నిర్వహణలో నిర్లక్ష్యం వంటి అంశాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు చెబుతున్న వివరాల ప్రకారం కళాశాలలో నెలకొన్న పరిస్థితులు రోజురోజుకూ దిగజారుతున్నప్పటికీ సంబంధిత అధికారులు స్పందించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఫలితంగా విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతోందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కోట్ల రూపాయల భవనాలు... కానీ ఉపయోగం శూన్యం**

ప్రభుత్వ నిధులతో నిర్మించిన మహిళా హాస్టల్ భవనం పూర్తై సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రారంభం కాలేదని విద్యార్థులు చెబుతున్నారు. బాలుర హాస్టల్ కూడా నిర్మాణం పూర్తై రెండేళ్లు దాటినా తలుపులు తెరవకపోవడంతో ప్రభుత్వ ఆస్తులు నిరుపయోగంగా మారాయని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులు ప్రైవేటు గదుల్లో అధిక అద్దెలు చెల్లిస్తూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చదువును కొనసాగించడమే భారంగా మారిందని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధ్యాపకులు లేక బోధన ఎలా..?**

మైనింగ్, మెకానికల్, ఫిజిక్స్ వంటి ప్రధాన విభాగాల్లో అధ్యాపకుల కొరత తీవ్రంగా ఉందని సమాచారం. కొందరు అధ్యాపకులు దీర్ఘకాలిక సెలవుల్లో ఉండగా, మరికొందరు ఇతర కళాశాలలకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో తరగతులు సక్రమంగా నిర్వహించలేని పరిస్థితి నెలకొన్నట్లు విద్యార్థులు చెబుతున్నారు. అవసరమైన విద్యార్థి-అధ్యాపకుల నిష్పత్తి లేకపోవడంతో సిలబస్ పూర్తికావడం ఆలస్యం అవుతోందని, పరీక్షల సమయంలో తీవ్ర ఒత్తిడిని ఎదుర్కోవాల్సి వస్తోందని వారు పేర్కొంటున్నారు.

**డిప్యూటేషన్‌లతో కళాశాల ఖాళీ..!**

కేవలం అధ్యాపకులే కాదు... కార్యాలయ సిబ్బంది, వర్క్‌షాప్ సిబ్బంది, అటెండర్లు కూడా ఇతర కళాశాలలకు డిప్యూటేషన్‌పై వెళ్లడంతో రుద్రంపూర్ పాలిటెక్నిక్‌లో పరిపాలన కుంటుపడిందని ఆరోపణలు ఉన్నాయి. దీంతో విద్యార్థులకు అందాల్సిన సేవలు ఆలస్యమవుతున్నాయని చెబుతున్నారు.

**ఈ ఐ ఈ విభాగంలో ఏమి జరుగుతోంది..?**

ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగంలో అంతర్గత విభేదాలు, పరిపాలనా సమస్యలు ఉన్నాయనే ప్రచారం జరుగుతోందని విద్యార్థులు పేర్కొంటున్నారు. ఈ అంశంపై స్వతంత్ర విచారణ జరిపి వాస్తవాలు బయటపెట్టాలని వారు కోరుతున్నారు.

**క్యాంపస్‌లో క్రమశిక్షణ కరువా..?**

కళాశాలలో విద్యార్థుల మధ్య తరచూ ఘర్షణలు జరుగుతున్నాయని, ముఖ్యంగా సివిల్, మెకానికల్ విభాగాల విద్యార్థుల మధ్య వివాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపిస్తున్నారు. కళాశాల వెనుక భాగంలో ముష్టియుద్ధాలు జరిగినా వాటిని అరికట్టే పర్యవేక్షణ లేదని చెబుతున్నారు. సీసీ కెమెరాల నిఘా, భద్రతా సిబ్బంది, యాంటీ ర్యాగింగ్ కమిటీ, క్రమశిక్షణ కమిటీలను మరింత బలోపేతం చేయాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.

**హాస్టల్‌లో పర్యవేక్షణ ఎక్కడ..?**

హాస్టల్ గదుల అద్దాలు పగలగొట్టడం, తాళాలు ధ్వంసం చేయడం వంటి ఘటనలు జరిగినప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోలేదని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వార్డెన్ అందుబాటులో లేకపోవడం వల్ల పర్యవేక్షణ బలహీనపడిందని, విద్యార్థుల భద్రతపై ఆందోళన నెలకొన్నదని చెబుతున్నారు.

**గతంలో ఆందోళనలు... ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి**

ఈ సమస్యలపై గతంలో విద్యార్థులు ప్రధాన గేటు వద్ద రాస్తారోకోలు, ధర్నాలు నిర్వహించారని, పోలీసులు కూడా కళాశాలకు రావాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని స్థానికులు గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కారం కాలేదని వారు అంటున్నారు.

**విద్యార్థుల ప్రధాన డిమాండ్లు**

– మహిళా, బాలుర హాస్టళ్లను వెంటనే ప్రారంభించాలి.



– ఖాళీ అధ్యాపక పోస్టులను తక్షణమే భర్తీ చేయాలి.
– డిప్యూటేషన్‌లను రద్దు చేసి సిబ్బందిని తిరిగి విధుల్లోకి తీసుకురావాలి.
– హాస్టల్ నిర్వహణను పటిష్ఠం చేయాలి.
– క్యాంపస్‌లో క్రమశిక్షణ, భద్రతను బలోపేతం చేయాలి.
– ఈ ఐ ఈ సహా అన్ని ఆరోపణలపై ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలి.

అధికారులు స్పందిస్తారా..?

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ సమస్యలను ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం, కమిషనరేట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అధికారులు ఎంత త్వరగా పరిష్కరిస్తారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఒకప్పుడు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థగా పేరొందిన రుద్రంపూర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ మళ్లీ పూర్వ వైభవాన్ని సంతరించుకోవాలంటే తక్షణ చర్యలు అవసరమని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు కోరుతున్నారు.

## మల్చింగ్ తో నీటి ఆదా, రైతుకు లాభం

### ఉద్యాన అధికారి జె. శ్రీకాంత్

ములుగు ఆగస్టు 3 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): ఎల్ నినోను తట్టుకునేందుకు ప్లాస్టిక్ మల్చింగ్ పద్ధతి రైతులకు మేలు చేస్తుందని డివిజనల్ ఉద్యానవన శాఖ అధికారి జె. శ్రీకాంత్ తెలిపారు. మల్లంపల్లి మండలం భూపాల్ నగర్ లో మల్చింగ్ తో చేస్తున్న కూరగాయల పంటలను పరిశీలించారు. ఈ పద్ధతితో నీటి వినియోగం 50% వరకు



తగ్గుతుందని, కలుపు ఖర్చు తగ్గి అధిక దిగుబడి వస్తుందని చెప్పారు. మిర్చి, టమాటా, వంకాయ, అరటి, పూలతోటలకు ఇది అనుకూలమని అన్నారు. ఎకరాకు 16 వేల ఖర్చులో ప్రభుత్వం 8 వేలు సబ్సిడీ ఇస్తుందని, 1 నుంచి 5 ఎకరాల వరకు వర్తిస్తుందని వివరించారు. రైతులు ఈ పథకాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఆపరేషన్ ముస్కాన్ విజయవంతం

### 138 మంది చిన్నారులను రక్షణ

ములుగు ఆగస్టు 2 (విజన్ ఆంధ్ర ప్రతినిధి): జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్ ముగిసింది. ఈ ఆపరేషన్ లో మొత్తం 138 మంది చిన్నారులను గుర్తించి రక్షించారు. వీరిలో 86 మంది బాలురు, 52 మంది బాలికలు ఉన్నారు. రక్షించిన వారిలో 24 మంది బాల కార్మికులు, 112 మంది బడికి వెళ్లని పిల్లలు, 1 పారిపోయిన బాలుడు, 1 అనాథ బాలుడు ఉన్నారు. బడికి వెళ్లని కొందరు పిల్లలను తిరిగి బడిలో చేర్పించారు. ఆశ్రయం లేని బాలికలను బాలసదన్ లో, బాలురను ఆశ్రమ పాఠశాలల్లో చేర్చారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బాల కార్మికత్వం, బాల్య వివాహాలపై కఠినంగా వ్యవహరిస్తామని అధికారులు హెచ్చరించారు. ప్రతి పిల్లవాడు పనికి కాకుండా బడిలో ఉండాలని సూచించారు. బాల కార్మికులను పనిలో పెట్టుకున్న 8 మంది



యజమానులపై కేసులు నమోదు చేశారు. భవిష్యత్తులో కూడా తనిఖీలు కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు, కార్మిక, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

EDITED,PRINTED, PUBLISHED AND OWNED BY J.NARENDER PRINTED AT SREE DATTA SAI GRAPHICS,# H.NO.1-1-651/8. GANDHINAGAR.HYDERABAD-500020.TELANGANA STATE,PUBLISHED AT J.N.PUBLICATIONS,H.NO.2-1-340/A/4,G.H.M.C NO 12, NEAR FEVER HOSPITAL, BESIDE SBI ATM CENTRE, O.U.ROAD, NALLAKUNTTA MAIN ROAD, HYDERABAD-500044, TELANGANA STATE. **RNI.NO.70731/1999** EDITOR : J.NARENDER, CELL:9440897445, Mail visionandhra1999@gmail.com.